# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# Telugu Jyothi

*A Literary Magazine*
*from The Telugu Fine Arts Society, Inc.*


భావ ఉగాది శుభాకాంక్షలతో



శ్రీ రామనవమి ఆశీస్సులతో


Non-Profit
Organiziation
Bulk Rate
U.S. POSTAGE
PAID
Permit # 55
Somerset, NJ

**Address Correction Requested**



**APRIL 1994**



SJB TUBES LIMITED

**ATTENTION ALL T-NRIS !**

*A special invitation for Telegu NRIs to own preferred stock in the No.2 company in A.P.*

Before you consider investing in this company, read these **TEN COMMANDMENTS!!!**

1. SJB has built a manufacturing mill in our "***Bhagyanagaram***" (Hyderabad), soon to produce precision ERW steel pipes for global industrial and agriculture use.
2. Technical collaboration with a world leading company **Mannesmann Demag of Germany.**
3. State-of-the-art technology. **A First in India**, to break all existing companies' records (Tata and Birla's) in quality, dimensions, and effciency.
4. Matches International Standards like API and DIN.
5. The demand-supply gap is 7.56 !!!
6. SJB has the best of talents for production and mangement
7. 100% capital appreciation in ***only 3 years and still liquid!***
8. Your investment is **fully Repatriable.**
9. SJB Tubes Limited *Gurantees* your investment fully.
10. This investment helps to provide a *happy retirement* build up at home.

This offer requires a minimum of Rs.25,000 investment capital.

CATCH IT BEFORE IT GOES PUBLIC IN JUNE OF '94!


*You can contact me to discuss details and the company profile:*

**MANAGING DIRECTOR OF SJB TUBES LIMITED**

**DR. SRI SAILAM VARDHA**

**1-(800)-818-SJBS**

**FAX (908) 866-4405**

THE HUNTVIEW PLACE P.O. BOX 8451 RED BANK, NJ 07701, USA

# ఉగాది

— శ్రీ గోరిజవోలు పాండురంగారావు, గుంటూరు

తెలుగువారికి ఉగాది ముఖ్యమైన మొదటి పండుగ. మధుమాస సముద్భవించు మొదటిదినం. దీనినే ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త భాస్కరాచార్యుడు శుక్ల పక్ష పాడ్యమినాడు భూమధ్య రేఖపై లంకా నగరంలో సూర్యుడుదయిస్తాడని, అరోజే యుగ, దిన మానము, సంవత్సరారంభము అవుతుందని నిర్ణయించారు.

హేమాద్రి మొదలైన వారు "బ్రహ్మ ఈ జగత్తును చైత్ర మాసంలో శుక్లపక్ష మొదటి దినాన సూర్యోదయ వేళను సృష్టించారని, గ్రహ, నక్షత్ర వర్ష అధిపతులను ప్రవర్తింపజేశారని" భువినున్న జనులకు వివరించారు.

అందువలననే తరతరాలనుండి మధుమాసానికి సంకేతంగా, ప్రకృతి శోభకు గుర్తుగా, మనమంతా అభ్యంగన స్నానమొనరించి, ఇండ్ల వాకిళ్ళకు మామిడితోరణాలు కట్టి, రంగవల్లులు దిద్దించి, సంవత్సరాధి దేవతను పూజించి, ఉగాదిపచ్చడి నారగిస్తాము. ఈ పచ్చడినే కొందరు ఉగాదిగొజ్జు పిలుస్తారు. ఇది ఆదినాన చాలాముఖ్యం దీనిలో అత్తాకాలాన లభియించే వేపపూత, మామిడి ముక్కలు, క్రొత్తబెల్లం, క్రొత్తచింతపండు, పచ్చిమిరప కాయ ముక్కలు, ఉప్పు, గసగసాలు మొదలైన వాటిని కలిపి పచ్చడి చేస్తారు. దీనిని నేతిలో తిరగబోత కూడా చేయడం పరిపాటి ఈ పచ్చడి ఆరగింపు వెనుక ఒక మహత్తర గన్నివేశాన్ని, విషయాన్ని మన పూర్వీకులు పొదిగి ఉంచారు. దీనిలో వేస్తే వస్తుజాలం, ప్రకృతి సంపదకు చిహ్నంగా, ఈ రసాయనంలో షడ్రుచులున్నందు వల్ల, సంవత్సర పర్యంతం రాబోయే, తీపి, చేదు అనుభవాలకు, ఒడుదుడుకులను మనకు మొదటిరోజే చవి చూపించడం. ఆయుర్వేద శాస్త్రప్రకారంగా ఆలోచిస్తే మన అన్నకోశంలో సూక్ష్మజీవులసంహరించి ఆరోగ్యం ప్రసాదిస్తుంది. ఈరసాయనాన్ని సేవించినతర్వాత బంధుమిత్రాది ఇష్టజనంతో మృష్టాన్న భోజనం చేస్తాము.

భోజనానంతరం మూడు ఝాముల తర్వాత గ్రామాలలోను, పట్టణాలలోను, మన ఇంటిలోనో, దేవాలయంలోనో, లేక చావిళ్ళలోనో, పంచాగ శ్రవణం చేస్తాము. వత్సరాదిగా జరుగబోయే, పరిణామాలు, ప్రకృతి ఉత్పాతాలు, వర్షాగమనం, వర్షాధిక్యం, వర్షంలేమి, మరియు ఇతర విషయాలు దైవజ్ఞులు చెప్పే ఫలితాలను వినడం కద్దు.

ఈ మొదటి పండుగ ఉగాది మన సంస్కృతిని, ప్రకృతిశోభను, సంపూర్ణంగా మనకు గుర్తు చేస్తుంది. ఈ వసంతాగమనం సర్వాంగసుందరం, నవ్యశోభితం. నవరాగాలను పలికించే కోయిలమ్మ కూ హూ కుహూలను నోరూరించే మామిళ్ళ ఆగమనాన్ని మిళితమై మన కట్టెదుట దృశ్యంగా కనబడుతుంది. అందువల్లనే మన ఉగాది శోభాయుగాది. ఈ వసంతం మనకు నిత్య సంతసం. ●

"ఇవాళ కాలేజీ నుండి ఆలస్యంగా వచ్చావు ఎందుకనే" అడిగింది తల్లి సరోజ.

"దార్లో ఓ రోమియో వెంటపడ్డాడు మమ్మీ" అన్నది విజయలక్ష్మి.

"అందుకే ఆలస్యమయిందా?"

"మరేం చేయను మమ్మీ అతను చాలా నెమ్మదిగా నడిచాడు"

—శ్రీకొండ, ఎర్రబోడు.








# తెలుగు జ్యోతి

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

*************************
సంపుటి:11 ఏప్రిల్ 1994 సంచిక:4
*************************

తెలుగు కళా సమితి



**Board of Trustees**
**1993 & 1994**

*President*
Mr. Satyam Srikonda
26 Taylor Ave.
Hawthorne, NJ 07506
P: (201) 427-4047
F: (201) 423-4459

*Vice President*
Dr. Sri Sailam Vardha
P: (908) 780-5642
F: (908) 780-6401

*Secretary*
Dr. Srinivasa K. Rao
1579 Rhinelander Ave. #4P
Bronx, NY 10461
P & F (718) 792-6210

*Treasurer*

**Committees**

*Annual Events*
Mr. Manohar N. Rao
(908) 382-8481

*Membership Services*
Mr. Vaikunta M. Gulivindala
(718) 956-5973

*Special Programs*
Dr. Krishnamurthy Guda
(908) 921-2455

*Community Affairs*
Mrs. Nirmala Kocherlakota
(908) 302-1063

*Youth Activities*
Mr. Ramakanth P. Rao
(201) 691-6959

*Editor, Telugu Jyothi*
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
P: (908) 463-0876
F: (908) 463-1221


అట్టమీదిబొమ్మ:

శ్రీరామపట్టాభిషేకం

చిత్రకారుడు:
నాని, విజయవాడ

## మామాట

ముందుగా మా తెలుగుజ్యోతి పాఠకులకు భావ నామసంవత్సరంలో అంతా శుభం కలగాలని కోరుతున్నాము.

గత మూడునెలలలో ఉత్తర అమెరికాలో ప్రళయం వచ్చిందో అనేలాగా భూకంపాలు, అగ్నిజ్వాలలు, బాష్పవాయువు ప్రేలుళ్ళు, మంచు తుఫానులు వచ్చాయి. ప్రపంచవాతావరణంలో మార్పులు వస్తున్నట్టు కనిపిస్తోంది. ఎడిసన్‌లోని ప్రేలుడులో మన సభ్యురాలు, గత ఉగాదిలో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించిన శ్రీమతి సుధ దేవులపల్లి కట్టుబట్టలతో యింటిల్లిపాదీ బయటకువచ్చిన మరుక్షణంలో వారున్న అపార్ట్‌మెంట్ బిల్డింగు, కారు నామరూపాలులేకుండా పోవడం, తన ఆరంగేట్రంఫోటోలతో సహా సమస్తం కోల్పోవడం విన్నతరువాత, ఇలాంటి ప్రమాదాలు ఎవరికైనా సంభవించవచ్చుననే గగుర్పాటు వచ్చింది. వీరికి, ఆ ప్రమాదంలో సమస్తం కోల్పోయిన వారికి మనందరం ఇతోధికంగా సహాయం చేయడం మన ధర్మం. విరాళాలు మన తె.క.స. కు పంపించండి.

అదే విధంగా రెసీడాలోని శ్రీ కే.సి. శేషగిరి రావుగారు, నార్త్‌రిడ్జ్‌లోని శ్రీ ఉపాధ్యాయుల సత్యనారాయణ గారు అక్కడి భూకంపంలో ఎపీసెంటర్‌కు అరమైలు దూరంలోనే వారి యిళ్ళు. వారిద్దిరూ కూడా మన యావజ్జీవ సభ్యులు, మన సంఘ శ్రేయోభిలాషులు. ఇప్పటికి సుమారు 3000 చిన్న భూకంపాలు ఎదుర్కొన్నారు. మొన్న నేను అక్కడికి వెళ్లినప్పుడు శ్రీ రావుగారు చెప్పిన ఉదంతం, అక్కడి పగుళ్ళు అన్నీ చూశాను. రావు గారింటికి ఒక అడుగు దూరంలో పెద్ద అగాధం, బాష్పవాయువు ప్రేలుడు సంభవించింది. రెండుగంటలసేపు మంచంనుండి లేవలేకపోయారు. ఇంట్లోని చాలు వస్తువులు తునాతునకలయ్యాయి. డ్రైవ్‌వే ప్రక్కకు జరుగగా ఒకవైపున రెండు అంగుళాల చీలిక, మరోవైపున మట్టిలోకి దూసుకపోయింది. ఇంట్లో పలుచోట్ల చీలికలేర్పడ్డాయి. వారున్న వీధిలో పలుచోట్ల చీలికేర్పడ్డాయి. అదృష్టవశాత్తు శారీరిక ప్రమాదం సంభవించలేదు. అయినాకూడా 30 – 40,000 డాలర్లవరకు నష్టపోయారు. సత్యనారాయణగారింటికి ఇంకా ఎక్కువ నష్టం వాటిల్లింది. వీరందరకూ కూడా ధన, మాట సహాయం చేయడం మన విధి. వీలున్నప్పుడు, అక్కడికి వెళ్లినప్పుడు పరామర్శించి మన అండదండలు వారికెప్పుడూ ఉంటాయని తెలియజేయండి. చాలామంది అక్కడ ఉందామా వద్దా అని సంశయిస్తున్నారు. కానీ, 25 సంవత్సరాలు ఒకచోట ఉన్నప్పుడు మకాం మార్చాలంటే కొంచెం కష్టం. మనవారికి ఆపదలో సహాయం చేయడం మన కర్తవ్యం కూడా.

ఇట్లు,....

మీ నేస్తం...కి.ర.

## విషయ సూచిక


1. మామాట ........................ 4
2. ఉగాది....వ్యాసం...పాండురంగారావు ........................ 3
3. From the President ........................ 5
4. మేలుకో..గేయం..ఎన్.ఎస్.ఎన్.మూర్తి ........................ 5
5. ఉగాది కార్యక్రమము ........................ 7
6. మినీకథల పోటీలు ........................ 9
7. 20 qns. of the month....KVR ........................ 11
8. మేడిన్ హెవెన్....కథ....తెన్నేటి సుధ ........................ 12,13
9. ఉగాది శుభాకాంక్షలు..శేషం సుప్రసన్నాచార్యులు ........................ 13
10. మహాబలిపురం...గేయం....శ్రీనివాస్ ........................ 13
11. నేను ఓడిపోయాను..కథ..పి. భవానీశర్మ ........................ 14,15
12. శపథం...కథ...కె.వి.ఎస్. వర్మ ........................ 15–17
13. భావ...గేయం..వేమూరి వేంకటరామనాథము ........................ 16
14. స్వాగతిగీతి..గేయం...ధనికొండ వెంకటేశ్వరి ........................ 16
15. అహంభవుడు..గేయం..డి. రామకృష్ణయ్య ........................ 17
16. గీత స్వగతం....గేయం....శొంఠి శారదాపూర్ణ ........................ 17
17. సాధన...గేయం..టి.ఎస్. లక్ష్మీ మోహన్ ........................ 17
18. నాటకం...నాటిక..మరువాడ రాజేశ్వరరావు ........................ 19–22
19. Matrimonials ........................ 23
20. మానవతామూర్తులు...గేయం..ధనికొండ వెంకటేశ్వరి ........................ 23
21. వసంతగీతి..గేయం...దూసి ధర్మారావు ........................ 23
22. Sarada...Story... Rachakonda, Translated .... 25– 28
23. ఇంటాయన ముచ్చట్లు...స్కెచ్...బేతనపల్లి బోస్ ........ 30,31
24. ఈ నవచైత్రమాసంలో..గేయం..నాగలక్ష్మీ కొంకపాక ........ 31
25. సమగ్రస్వామ్యము...గేయాలు..ప్రసాద్ తూములూరి ..... 33,35
26. శ్రీరామచంద్రుడు...వ్యాసం..టి.వి.ఎస్.క్షీరసాగర్ ........ 36,37
27. Application Form ........................ 38
28. Answers to 20 Questions ........................ 39



**EDITORIAL COMMITEE:** Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V. R. Chary, Mr. Venkaiah Dama, Dr. Ben Gupta, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K. V. Rao, Mr. Srinivasa Rao, Dr. P. Venugopala Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.


==============================

**FROM THE PRESIDENT....** **April 1994**

**Dear Members/Guests:**

Our first cultural and music function for 1994, Sangeetha Murthy Traya Dinotsavam, on April 2 was a huge success. Once again, the Kidambi family - Raghunath, Prabha and Usha and other program committee members worked very hard in planning, preparation and completing the program on time. Our thanks to the following volunteers for the preparation of the food: Raji Ananthan, Vijayalakshmi Balu, Lakshmi Bandaru, Bharati Bhavaraju, Asha Janardhan, Vidya Juluru, Lakshmi Kalidindi, Lyla Krishna, Nirmala Kocherlakota, Kalpakam Kothamasu, Swarna Mani, Madhavi Polepalle, Annapurna Ramanarayanan, Ashwini Rao, Vasantha Rao, Vasundhara Rao, Uma Roy, Tulasi Sadasivaiah, Padma Sreedhar, Shanthi Srikonda, Sasikala Bose, Mythili Srinivasan and Sathya Viswanadham. Finally, two talented MCs, Usha Kidambi and Pavani Kalluri and the volunteers who helped all through the day our heartfelt thanks and appreciation.

The preparations for the Ugadi function at New Brunswick High School on April 16 are finalized. The dinner is catered by one of the Indian Restaurants in East Brunswick. The dining room opens promptly at 4.30 PM. We request all of you to be on time and enjoy the delicious dinner and the cultural program that follows at 6.30 PM sharp. Advance reservations are coming in every day. If you are attending with your family, please call in your reservation and send us the payment. This will help us plan better with the caterer. We need volunteers to help us on the day of the function and would appreciate if you can call any of our trustees.

The trustees are planning a number of programs for the summer and fall. Details of these will be announced in the coming issues of Telugu Jyothi. We welcome any ideas and suggestions from any member.

Most of you are aware of the disaster that took place in Edison last month. a disaster relief fund has been set up by TEAS and through the Ugadi flyer donations were requested. Any contributions you can make for the affected families will very much be appreciated. Please make separate checks made to "TEAS-Edison Disaster Relief Fund". You can either mail your contributions to TEAS, C/O Satyam Srikonda, 26 Taylor Ave., Hawthorne, NJ 07506 or bring them on April 16.

**SatyamSrikonda,President-TEAS**

## *Sponsor a Page in Telugu Jyothi*

*$100/year in the honor of a person or to promote a business or profession. the page will have a brief acknowledgement at the bottom of the page. Please consult any one of the trustees for further information.*

## మేలుకో

ఘనతచెందిన నీ గతము మరచిన
భారతీయా మేలుకో! యువభారతీయా మేలుకో!
నీ మౌఢ్యమైన నిద్రమాని మేలుకో!
మేలుకొని నీ తల్లి ఋణము తీర్చుకో

గాంధి పుట్టిన దేశమిదిరా
నెహ్రూదిద్దిన సంఘమిదిరా
భగవానుడే బుద్ధుడై బోధించిన భూమియిదిరా.

కులము మతము నీకు కూడు పెట్టలేవురా
అవి నీ మానవతనే మంటకలిపెను కదరా
మాలడైతేనేమిరా? మాదిగైతేనేమిరా?
మనసుకలవాడే మనిషిరా
మంచి మనసున్నవాడే మనీషిరా

లంచగొండ్లు దగాకోరులు తల్లిభారతిని దోచుకొన్నారురా
దేశద్రోహులు దౌర్జన్యవాదులు
పలుగాంధీలను పొట్టన పెట్టుకొన్నారురా
దేశవిభజన వారు నమ్మిన మతమురా
పాలుత్రాగి రొమ్ము గుద్దే
ఈ ఘాతకులను తరిమికొట్టరా

రాత్రనక పగలు అనక జరిగే దొమ్మీలు దోపిడీలు
మచ్చుతెచ్చే మానభంగాలు
దేశప్రజలను కలవరపెట్టెరా
వారికి కంటినిండ నిదుర కరువాయెరా
కులమత భాషాభేదములు వీడి
ఇరుగువాడితో పొరుగువాడితో చేయికలిపి
సంఘవిద్రోహశక్తులను సర్వనాశనంబు చేయరా

నడుంకట్టి హలంపట్టి దేశసంపదను పెంచరా
కండలు కరిగించి కష్టపడరా
కార్మికలోకపు క్రాంతికి పాటుపడరా
భాగ్యభారత నిర్మాణానికి నాంది పలుకరా

భారతీయా మేలుకో! యువభారతీయా మేలుకో!

బుల్లెటును మరువరా బాలెటును నమ్మరా
ప్రజాస్వామ్యమే మన పరమావధిరా
దాన్ని సంరక్షించుట నీ ప్రథమకర్తవ్యమురా
ఓటుకోసం మాటతప్పే మోసగాళ్ళను మట్టికరిపించరా
రంగులు మార్చే రాజకీయాలను రసాతలానికి తోయరా
దేశంకోసం త్యాగంచేసే నాయకులు కావాలిరా
ఆ నాయకులు ఆవిర్భవించే సంఘాన్ని సృష్టించరా
భారతమ్మ భవిష్యత్తు బంగారు కావాలిరా
దానికంతకు కారణంబు నువ్వు అవ్వాలిరా

భారతీయా మేలుకో! యువభారతీయా మేలుకో!

—ఎన్.ఎస్.ఎన్. మూర్తి
*Lexington, KY*



## తెలుగు జ్యోతి చదువరులకు భావ సంవత్సరాది శుభాకాంక్షలతో

# డెలవేరు వాలీ తెలుగు అసోసియేషన్

# ద్వితీయ ఉత్తర అమెరికా తెలుగు సాంస్కృతిక ప్రదర్శనల పోటీలు

**ఎక్కడ?: జూనియర్ హైస్కూల్, లాన్స్‌డేల్  ఎప్పుడు?: శనివారం, 30 ఏప్రియల్ 94**

**కళాత్మకమైన, కనులపండువైన కళాప్రదర్శనల పోటీలకు విశేషముగా విచ్చేసి విజయవంతము చేయవలసినదిగా విజ్ఞప్తి మరియు ఆహ్వానము - విన్నారు కదా!**

**కార్యక్రమము:**

| | |
|---|---|
| 12:00–12:30 | రిజిస్ట్రేషన్ |
| 12:30–12:40 | ప్రార్థన, పోటీల అంకురార్పణ, ముఖ్య అతిథి |
| 12:45– 5:30 | నాటకములు, జానపద నృత్యముల ప్రదర్శన |
| 5:30– 6:30 | సామూహిక భోజనము, సంతోషమైన విందు |
| 6:30– 9:00 | మరిన్ని నాటకములు, జానపద నృత్యములు |

**ప్రవేశ రుసుము:**

**$20 – కుటుంబము**
**$10 – ఒకరికి**
**$5 – విద్యార్థులకు – (సూచన)**

## నా ట క ము లు, జా న ప ద నృ త్య ము ల వి వ ర ము లు

| నాటకము | రచన | దర్శకత్వము | బృందము |
|---|---|---|---|
| మనస్తత్వాలు | భమిడిపాటి | పి. యస్. యన్. మూర్తి | ఆంధ్రా కల్చరల్ అ., ఆట్టావా, కెనడా |
| అరువు సొమ్ము బరువు చేటు | * | జగదీష్ | ట్రైస్టేట్ తె. అ. (చికాగో) |
| అహా! నా పెళ్ళంట! | నగేష్ | నగేష్ | ఎడవల్లి నగేష్ బృందం (న్యూయార్కు) |
| కన్యాశుల్కం | గురజాడ/పెమ్మరాజు | మొదలి శర్మ | బృహత్తర వాషింగ్టన్ తె. అ. |
| యువతరం, నీ దారి ఏమిటి? | చిర్రా | చిర్రా సురేంద్రనాథరెడ్డి | న్యూజెర్సీ యువ బృందం |
| పుటుక్కు జరజర డుబుక్కుమే | దివాకరబాబు | ఆనంద్ | డెలవేరు వాలీ తె. అ. |

తె. అ. – తెలుగు అసోసియేషను   * బహుశా వీరు ఆకస్మిక సంభాషణలను (extemporaneous dialogues) వాడుదురేమో!

## జా • న • ప • ద • నృ • త్య • ము • లు

| గ్రూపు | కోరియోగ్రఫీ | సోలో |
|---|---|---|
| వర్జీనియా బాలవికాస్ | రాపర్ల సాయికాంత | • |
| కనెక్టికట్ తె.అ. | చెట్లపల్లి కాంత | స్వాతి-క. |
| న్యూయార్కు T.L.C.A. | చిమ్మిరిభారతి | స్వాతి-ఇ. |
| పిట్స్‌బర్గ్ కళాకారులు | దిట్టకవి అనూజ | వినీత |
| న్యూజెర్సీ నృత్యాంజలి | దేవులపల్లి సుధ | దీపిక |
| డెలవేరు వాలీ తె.అ. | పాలెపు భారతి | హిత |
| వెస్టు వర్జీనియా | ఇయ్యుణ్ణి ఉమ | చందన |
| జెఫర్సన్ ఇం.అ. | సతీజ, హిందూజ | భారతి |
| బృహత్తర వాషింగ్టన్ తె. అ. | ...... | • |
| డెలవేరు వాలీ తె.అ. | లక్ష్మి, దేవి | |

అన్ని అంశములూ సందర్భోచితమైన సెట్టింగులతోనూ, రంగుల స్పాట్‌లైట్లతోనూ ప్రదర్శింపబడును. సమయానుకూలముగా సెట్లు మార్చువేళలందు ఉత్తమ కళాకారులచే పాటలు, పద్యములు, మిమిక్రీ వంటి వినోదములు జరుపబడును.

•ఉచితముగా బేబీ సిట్టింగు ఏర్పాటు !
• FREE BABY SITTING!!
•పిల్లలకు ప్రత్యేక వినోద కార్యక్రమములు !!!

For Details, Questions, Comments, Call/Contact:

| | |
|---|---|
| Kotapati Sambasiva Rao, President | - 215-822-9629 |
| Kuchibhotla Anand, Cult. Chair | - 215-622-6060 |
| Public Phone (during the function) | - 215-362-9989 |

**Directions: From New Jersey, New York & Connecticut**
Take New Jersey Turnpike South to Penna Turnpike (Exit 6 on NJTP) to Exit 26 (for Washington) . Take 309 N, drive 5.7 miles to the 1st stop light, turn left onto 63West . Drive approximately 3 miles, pass a shopping center (Ames, Roy Rogers...), turn left at 2nd stop light onto Church Road. After about 100 yards, turn RIGHT into Penn Street, to get into School Parking Lot.

**Directions: From Delaware, Washington, Virginia & West Virginia** (If you are from Maryland, you are on your own!!!)
I-95 North to 476North (towards Plymouth Meeting) to Rte 9N (NorthEast Ext .-Allentown) to Landsdale exit (#31, 1st exit on Rte 9)
After exit, turn left at traffic light. Go straight and continue on Sumneytown Pike for about 3 miles.
After the Underpass, turn left onto Church Road, at traffic light (Mobil, Atlantic ). Pass the train track, traffic light, and turn left into Penn Street, to get into the School parking lot.

# తెలుగు కళా సమితి

సగర్వంగా సమర్పించు

భావ ఉగాది సంరంభం

శనివారం, ఏప్రిల్ 16, 1994

మధ్యాహ్నం 4.30 గంటలకు

న్యూబ్రన్స్విక్ హైస్కూల్, న్యూజెర్సీ

-కార్యక్రమం-

---

4:30 ఉగాది విందు

6:30 ఆహ్వానం -శ్రీకొండ సత్యం

తె.క.స. వ్యవహార కార్యక్రమం

7:00 సాంస్కృతిక కార్యక్రమం

సంధాత -శ్రీమతి పొన్నలూరి పార్వతి

1. వందేమాతరం-చిరంజీవులు గాదిరాజు శిల్ప, స్వర్ణ కలిదిండి అపర్ణ, కలశపూడి భారతి
2. భరతనాట్యం: - చి. పమిడిముక్కల గీత
3. కర్ణాటక గాత్ర సంగీతం: శ్రీ పెమ్మరాజు సూర్యారావు వాయులీనం:వెంకటేష్,మృదంగం: సతీష్
4. నృత్యం:చిరంజీవులు కరి స్వాతి, సాగరం దీపిక
5. తె.క.స. గుర్తింపులు
6. జానపదనృత్యం:చిరంజీవులు మానికొండ కారుణ్య చెరువు శైలజ
7. మగవారులేని నాటిక - నాటిక
   నటీమణులు-శ్రీమతులు కొచ్చెర్లకోట జనని కొచ్చెర్లకోట నిర్మల, వంగూరి లక్ష్మి మద్దూరి బాల, కుమారి కిడాంబి ఉష
   రచన: శ్రీ వంగూరి చిట్టెన్‌రాజు
8. జాతీయగీతం
   అమెరికా:చి.చెరువు శైలజ, రాజేష్, రమేష్ కొల్లూరి సంగీత, రంజిత
   భారతం:చి. రావు శ్రీచరణ్, మద్దుకూరి అజయ్ కలశపూడి లక్ష్మణ
9. వందన సమర్పణ:శ్రీ కలశపూడి శ్రీనివాసరావు

---

ఆహ్వానసమితి:శ్రీయుతులు గులివిందల వైకుంఠమూర్తి, గూడా కృష్ణ-మూర్తి, తాటికొల శేషు, కే.వి. రావు

కార్యక్రమ రూపకల్పన: శ్రీ మనోహర రావు, శ్రీమతి మానికొండ మంగళగౌరి, శ్రీ వర్ధ శ్రీశైలం

విందు నిర్వహణ: శ్రీమతులు శ్రీకొండ శాంతి, ప్రేమ శైలం , గూడా రమ, అశ్విని రావు

రంగస్థల, శబ్దనిర్వహణ: శ్రీయుతులు చలికొండ రామకృష్ణ, కిడాంబి రఘునాథ్

# Telugu Fine Arts Society

proudly presents

Bhava Ugadi Celebrations

Saturday, April 16, 1994

at 4.30 P.M.

New Brunswick High School, NJ

## -Program-

---

4:30 **Ugadi Dinner**

6:30 **Welcome:** Satyam Srikonda

TFAS Business Meeting

7:00 **Cultural Program**

MC -Parvati Ponnaluri

1. **Vandemataram**- Swarna & Silpa Gadiraju Aparna Kalidindi, Bharati Kalasapudi
2. **Bharatanatyam** -Geetha Pamidimukkala
3. **Carnatic Vocal:**Pemmaraju Surya Rao **Violin:**Venkatesh,**Mridangam:** Satish
4. **Dance:**Swathi Kari, Deepika Sagaram
5. **TFAS Recognitions**
6. **Folk Dance:**Karunya Manikonda Sailaja Cheruvu
7. **Magavaru Leni Natika - Play**
   **Cast** -Janani Kocherlakota, Nirmala Kocherlakota, Lakshmi Vanguri, Bala Madduri, Usha Kidambi
   **Written by:**Chittenraju Vanguri
8. **National Anthem:**
   **USA:**Sailaja, Rajesh & Ramesh Cheruvu Sangeeta & Ranjita Kolluri
   **India:**Sricharan Rao, Ajay Maddukuri Lakshmana Kalasapudi
9. **Vote of Thanks:** Srinivasa Rao Kalasapudi

---

**Reception:**Vaikunta Murthy Gulivindala, Krishnamurthy Guda, Seshu Tatikola, K.V. Rao

**Program Coordination:**Manohar Rao, Mangala Gowri Manikonda, Srisailam Vardha

**Dinner Coordination:** Shanthi Srikonda, Prema Sailam, Rama Guda, Ashwini Rao

**Auditorium & Sound** :Ramakrishna Chalikonda, Kidambi Raghunath

# DAMA VENKAIAH ASSOCIATES



TAXES, INSURANCE & PENSION SERVICES
(T.I.P.S)

EXPERTISE ON ESTATE TAXES

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654, (908) 463-1220
Fax: (718) 359-7384

Seminars on Estate Taxes, Insurance & Pension
Call for convenient locations

# A half century of low cost

**20-year dividend histories**
**Whole life, Male age 35, Issues 1921-1970**

| Year: | Ranked first: | NML rank: |
|---|---|---|
| 1941 | Metropolitan | 2 |
| **1942** | **Northwestern Mutual** | 1 |
| **1943** | **Northwestern Mutual** | 1 |
| **1944** | **Northwestern Mutual** | 1 |
| **1945** | **Northwestern Mutual** | 1 |
| 1946 | Mutual Life Assurance, Canada | 2 |
| **1947** | **Northwestern Mutual** | 1 |
| 1948 | Teachers Insurance & Annuity | 2 |
| 1949 | Mutual Life Assurance, Canada | 2 |
| 1950 | Mutual Life Assurance, Canada | 2 |
| 1951 | Mutual Life Assurance, Canada | 2 |
| 1952 | Mutual Life Assurance, Canada | 2 |
| 1953 | Mutual Life Assurance, Canada | 3 |
| 1954 | Great West, Canada (non-par) | 3 |
| 1955 | Manufacturers (non-par) | 4 |
| 1956 | Metropolitan | 2 |
| 1957 | Metropolitan | 2 |
| **1958** | **Northwestern Mutual** | 1 |
| 1959 | Metropolitan | 3 |
| 1960 | Metropolitan | 2 |
| 1961 | Metropolitan | 2 |
| **1962** | **Northwestern Mutual** | 1 |
| **1963** | **Northwestern Mutual** | 1 |
| 1964 | New York Life | 2 |
| 1965 | Mutual of New York | 7 |
| 1966 | Mutual of New York | 7 |
| 1967 | John Hancock | 3 |
| 1968 | John Hancock | 2 |
| 1969 | John Hancock | 2 |
| **1970** | **Northwestern Mutual** | 1 |
| **1971** | **Northwestern Mutual** | 1 |
| **1972** | **Northwestern Mutual** | 1 |
| **1973** | **Northwestern Mutual** | 1 |
| **1974** | **Northwestern Mutual** | 1 |
| **1975** | **Northwestern Mutual** | 1 |
| **1976** | **Northwestern Mutual** | 1 |
| **1977** | **Northwestern Mutual** | 1 |
| **1978** | **Northwestern Mutual** | 1 |
| **1979** | **Northwestern Mutual** | 1 |
| **1980** | **Northwestern Mutual** | 1 |
| **1981** | **Northwestern Mutual** | 1 |
| **1982** | **Northwestern Mutual** | 1 |
| **1983** | **Northwestern Mutual** | 1 |
| **1984** | **Northwestern Mutual** | 1 |
| **1985** | **Northwestern Mutual** | 1 |
| **1986** | **Northwestern Mutual** | 1 |
| **1987** | **Northwestern Mutual** | 1 |
| **1988** | **Northwestern Mutual** | 1 |
| 1989 | State Farm | 2 |
| **1990** | **Northwestern Mutual** | 1 |

**Source: Best's Review, Best's Flitcraft Compend**

With Best's first study using historical 20-year interest-adjusted cost indexes in 1973, Northwestern began an unprecedented 16 consecutive first-place rankings.

But what happened before Best's 20-year actual histories using interest-adjusted cost indexes?

Northwestern Mutual's Actuarial Department, compiled an independent study of policies issued as far back as 1921 — 50 years of 20-year dividend histories. Included were companies ranked among the current top 25 in assets, among them several companies issuing nonparticipating policies. Their research shows 28 first-place rankings by Northwestern in the last 50 years.

Companies ranking first with the lowest 20-year interest-adjusted surrender cost index since 1941 are:

| Company | 1st-place rankings |
|---|---|
| Northwestern Mutual | 28 |
| Metropolitan | 6 |
| Mutual Life Assurance, Canada | 6 |
| John Hancock | 3 |
| Mutual of New York | 2 |
| Great West Life, Canada | 1 |
| New York Life | 1 |
| Teacher's Insurance & Annuity | 1 |
| Manufacturers | 1 |
| State Farm | 1 |

**Northwestern Mutual Life®**

The Quiet Company.® Where actions speak louder than words.

ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక

# తెలుగు కళాసమితి (న్యూజెర్సీ)
# రాజాలక్ష్మి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో
# చిన్నకథల కార్టూన్ల పోటీ

క్రిందటేడాది మాదిరిగానే పై మూడు సంస్థల ఆధ్వర్యంలో ఈ ఏడాది కూడా కథలూ, కార్టూన్ల పోటీ జరుపనున్నట్టు తెలియజేయడానికి సంతోషిస్తున్నాము. పోటీలో నిరుడు పాటించిన పద్ధతి రచయితల, పాఠకుల, కార్టునిస్టుల మన్నన పొందినందువల్ల ఈ ఏడాది కూడా అదే పద్ధతిని అనుసరించాలని నిర్ణయించాము. పోటీలో మొదటిదశగా, కథకు 500 రూపాయల చొప్పున ఉత్తమమైనవిగా నిర్ధారణ అయిన 18 కథలను ఎంపిక చేసి, ఆ సంగతి పత్రికాముఖంగా ప్రకటించి, ఆ కథలను ధారావాహికంగా ప్రచురిస్తాము. ఆ తర్వాత పోటీలో రెండవ దశగా ప్రచురితమైన 18 కథల నుంచీ పాఠకుల నిర్ణయానుసారంగా అత్యుత్తమ కథనూ, ఉత్తమకథనూ ఎంపికచేసి, వాటికి వరుసగా రూ. 2,500లనూ, రూ. 1,500లనూ ప్రత్యేక నగదు బహుమతిగా అందజేస్తాం. కార్టూన్‌కు రూ. 116ల చొప్పున 20 ఉత్తమ కార్టూన్లను ఎంపికచేస్తాం. రచయితలకూ, కార్టూనిస్టులకూ, పాఠకులకూ ప్రోత్సాహకరంగా వుండేందుకు ఈ పద్ధతి ననుసరిస్తున్నామని ప్రత్యేకంగా చెప్పనవసరంలేదు.

గమనిక:
ఆఖరి గడువు
మార్చి 20

ఇంకేమైనా సందేహాలుంటే సంపాదకుడికి వ్రాసి తెలుసుకోవచ్చు.

—ఎడిటర్

నిబంధనలు:

* కథలు తేలికైన భాషలో తెలుగువారి జీవితం నేపథ్యంగా వుండాలి.
* వ్రాతలో నాలుగు అరఠావులకు మించరాదు.
* రచయితలు అనువాదం, అనుసరణ కాదని హామీ ఇవ్వాలి. పూర్తి చిరునామా వుండాలి.
* అంగీకరించనివాటిని తిప్పి పంపడం సాధ్యంకాదు కనుక స్టాంపులు అంటించిన కవర్లు జతచేయనక్కర్లేదు. పోటీకీ, సాధారణ ప్రచురణకూ ఎంపికకాని కథల గురించి పదే పదే ఉత్తరాలు వ్రాసి ఇబ్బంది పెట్టరాదు.
* ఫలితాల నిర్ణయం సంపాదకవర్గానిది.
* బహుమతి పొందిన కథలూ, సాధారణ ప్రచురణకు ఎంపికైన కథలూ 'ఆంధ్రజ్యోతి' సచిత్ర వారపత్రికలో ప్రచురితమై, తర్వాత 'తెలుగు కళా సమితి'వారి 'తెలుగుజ్యోతి'లో ప్రచురణ అవుతాయి.
* కథలూ, కార్టూన్లూ పంపవలసిన చిరునామా: 'తెలుగు కళాసమితి' (న్యూజెర్సీ) వారి కథల పోటీ 'ఆంధ్రజ్యోతి' సచిత్రవారపత్రిక, పోస్టుబాక్స్ నెం. 712, విజయవాడ– 520 010

## 'చిన్న కథల పోటీ'లో చిన్న మార్పు!

మా ప్రకటనలో, కథకు 500 రూపాయిల బహుమతి చొప్పున 18 కథలను ఎంపిక చేస్తామనీ, మళ్ళీ వాటిలో మంచి అత్యుత్తమ, ఉత్తమమైన కథలుగా పాఠకులు ఎంపిక చేసిన వాటికి వరుసగా రూ. 2,500ల, రూ. 1,500ల నగదు బహుమతులను అందజేస్తామని తెలియజేశాము.

అయితే, కొన్ని కారణాల రీత్యా పాఠకుల ఎంపికపై ప్రత్యేక నగదు బహుమతులివ్వడానికి బదులుగా న్యాయ నిర్ణేతల సూచన ప్రకారం ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థాయి కథలుగా ఎంపికైన వాటికి వరుసగా, రూ. 3,000ల, రూ. 2,000ల, రూ. 1,000ల నగదు బహుమతులివ్వాలని నిర్ణయించాము. ఆ మేరకు బహుమతులు పొందిన రచయితలతో సమావేశాన్ని ఏర్పాటుచేసి, వారికి సగౌరవంగా బహుమతులందజేయడం జరుగుతుంది.

బహుమతి పొందిన యీ మూడు కథలూగాక, మిగిలిన 15 కథలనూ మేము ఇంతకు ముందు చెప్పినట్టుగా కథకు రూ. 5,00ల బహుమతితో ఎంపిక చేస్తాము. అలాగే, కార్టూన్‌కు రూ. 1,16 ల చొప్పున 20 కార్టూన్లను ఎంపిక చేస్తాము.

ప్రకటనలో పేర్కొన్న మిగిలిన నిబంధనలలో ఏ మార్పూ వుండదు.

రచయితలు ఈ మార్పును గమనించి మాతో సహకరిస్తారని ఆశిస్తున్నాము.

— ఎడిటర్

పైపోటీల నిర్వహణకు విరాళాలు కావాలి. ఇస్తారుగా. తె.క.స.

# When you journey home, discover the India you've never seen.

India beckons you home with the promise of reunions and remembered places. It is a chance to visit the scenes of stories passed down through the generations. And trace the steps of your forefathers through the ancient monuments and temples of your heritage.

India takes you on an adventure through history and tradition, culture and custom. A journey that reaches from the heights of the Himalayas to the beaches of Goa. From modern Bombay to the sands of Rajasthan. A journey from past to present that enriches your future.




**india**
**Experience the adventure**

☐ **Yes! Please send me information on the India I've never seen before.**

Name

Address

City State Zip

Mail to: Government of India Tourist Office
30 Rockefeller Plaza, 15 North Mezzanine
Dept. MH, New York, NY 10112

Or call: New York 212-586-4901
Los Angeles 213-380-8855

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

K.V.Rao. M.D.

In this forum, every month Telugu Jyothi publishes 20 interesting questions and provides answers elsewhere in this issue. The topic of this month, is 'Butterflies and Moths'. As you know they are the most colorful and beautiful flying creatures. They both belong to Lepidoptera, meaning 'scaly wings', (which sticks to our fingers when we hold them) and the scales give them the color and pattern of the wings, which otherwise, is transparent. Now, on the subject ....

1. What are the differences between moths and butterflies ?
2. Which color is non-existant in moths and butterflies ?
3. Can a butterfly survive a torn wing ?
4. What is chrysalis ?
5. What are the ways butterflies and moths defend themselves ?
6. Which butterfly/moth is the biggest and which one smallest ?
7. What is the life-span of moths/butterflies ?
8. Which is the worst enemy of moth/butterfly and the caterpillar ?
9. Name some places where you can not find moths/butterflies.
10. In which countries and climates, do moths/butterflies exist most ?
11. What do moths/butterflies eat most ? what do caterpillars eat most ?
12. What do butterflies do in winter ?
13. Do all butterflies migrate ?
14. How can butterflies survive long flights ?
15. How do moths find their way in the dark ?
16. How fast and how far can a butterfly fly ?
17. Ecologically, when did butterfly evolve (before or after man) ?
18. How many kinds of moths/butterflies (species) are there ? Guess!
19. Do butterfly have brains ?
20. What is so special about Ross's metalmark butterfly ? (ANSWERS: P._ )


# For Financial Planning
## Contact Sekhar Vemparala

Our mission is to help clients achieve
their financial objectives
-prudently and thoughtfully-
through a long term relationship
with a trusted and
knowledgeable adviser.

Financial plans - Investment Portfolio Analysis
Tax Planning - Estate Planning - Pension Plans
Mutual Funds - Insurance - Life, Health, Disability

Contact Sekhar Vemparala for a complimentary
discussion of your needs

(800) 437-8526
(201) 447-3330

IDS
An American Express company
AMERICAN EXPRESS ®

955 Lincoln Ave
Glen Rock NJ 07452

# మేడ్ ఇన్ హెవెన్

- తెన్నేటి సుధ

వినూత్న మనస్సు దూది పింజెలా తేలిపోతోంది. కొద్ది గంటల క్రితమే తనకు భర్తగా తన జీవితంలోకి అడుగు పెట్టిన ప్రశాంత్‌ని మళ్ళీ మళ్ళీ చూడాలని ఉంది అతనితో జీవితం పంచుకోబోతోంది. కష్టాలు, సుఖాలు అన్నీ కలబోసుకుని తాను అతనికి అర్పించుకునే పవిత్రమైన, పవిత్రమైన భార్యాభర్తల అనుబంధాన్ని తలుచుకుంటున్న కొద్దీ వినూత్న హృదయంలో అందమైన అనుభూతులు రెక్కలు విప్పుకుని ఆనందంగా గగన విహారం చేస్తున్నాయి.

ఇంత కొద్ది సమయంలో ఆమె మనస్సును అంతగా ఆక్రమించగలిగిన ప్రశాంత్‌లో అద్వితీయమైన ఆకర్షణ ఉంది. చక్కటి మూర్తి మత్వం, వినయ సంపన్నత, పాలరాతి విగ్రహంలా మెరిసే చక్కటి తెలుపు, ఇంజినీరింగ్ చదువు, బ్రహ్మాండమైన ఉద్యోగం - ఒక ఆడపిల్ల కలలు గనే అన్ని లక్షణాలూ ఉన్న ప్రశాంత్‌లో పెళ్ళిలో చూసిన వాళ్ళంతా తెగముచ్చట పడ్డారు వినూత్న, ప్రశాంత్‌ల జంటను చూసి, ఒక్కమాటలో చెప్పాలంటే వినూత్న మెరుపు తీగలా, కుందనపుబొమ్మలా ఉంటుంది.

తలవంచుకుని కలల్లో తేలిపోతున్న వినూత్న, దగ్గరగా వినవచ్చిన అడుగుల సవ్వడికి ఉలిక్కిపడి తలెత్తి చూసింది. చిరునవ్వుతో తనకు అతి సమీపంగా నుంచున్న తన భర్త - తడబడ్తూ లేచి నుంచుంది. ప్రశాంత్ కళ్ళు వినూత్న సోయగాలు చూస్తూ మై మరచే దశలో ఉన్నాయి.

వినూత్న మనస్సు శరీరం ఉద్విగ్నంగా ఉన్న ఆమె భుజం మీద చేయివేసి ఆమె తలను తన దగ్గరగా తీసుకున్నాడు ప్రశాంత. వినూత్నకు మరో లోకంలోకి. ఓ స్వర్గంలోకి వెళ్ళినట్లుంది. రెండు నిమిషాలు పారవశ్యంగా కళ్ళు మూసుకుంది.

"వినూత్నా! నీలాంటి అందాల రాశి నా సొత్తు కావడం నా అదృష్టం మన దాంపత్యం జీవితాంతం ఇట్లా అదృష్టనావలో పయనించాలి.......... నాతో సహకరిస్తావు కదూ!......." వినూత్న కళ్ళల్లోకి చూస్తూ అన్న ఆ మాటలకు ఆమె సిగ్గుల మొగ్గే అయింది. చిరునవ్వుతో పెదవులు విచ్చుకున్నాయి.

ఆమెను అతను మరింత దగ్గరకు గుండెలకు అదుముకున్నాడు. అతని శరీరంపై భాగాన కప్పుకున్న సిల్కు కండువా జరిపోయి అనాచ్ఛాదితంగా ఉన్న హృదయాన్ని చూసింది వినూత్న. ఆ తరవాత తనని పొదిలి పట్టుకున్న కుడిచేయి సరే, ఎడమ చేయి ఏదీ? మోచేతి దగ్గర్నుంచి పీలగా ఉంది. ఆమె మొహం వెల వెలబోయింది.

ఒక్కసారి దిగ్భ్రాంతిగా అతన్నుంచి తొలిగిపోయింది వినూత్న. అంతకు ముందు ఆనందం నిండుకున్న ముఖం కందిపోయింది. కళల్లో నీళ్ళు సుళ్ళు తిరిగినై.

ఆమె ప్రవర్తనకు స్థాణువై పోయాడు



ప్రశాంత్, ఆందోళనగా అడిగాడు, "ఏమైంది వినూత్నా?"

"ఛీ! నన్ను ముట్టుకోకండి. ఆ చెయ్యి చూస్తూ భరించలేను. వద్దు........ నాకీ జీవితం వద్దు........" మొహం చేతుల్తో కప్పుకుని ఏడుస్తున్న వినూత్నను ఎట్లా సముదాయించాలో, అసలీ ప్రళయం ఎట్లా వచ్చిందో అర్థంగాక తెల్లబోయి "వినూత్న! ఏమిటెది? నాకు అర్థమయ్యేట్లు చెప్పు.......నేనంటే నీకు ఇష్టం లేదా?" ప్రశ్నించాడు మళ్ళీ..........

"ఇష్టంలేదు...... ఇష్టంలేదు - ఇష్టంలేదు. నేను నీతో కాపురం చెయ్యను" పిచ్చి పట్టినట్లు అరిచి హఠాత్తుగా లేచి గదితలుపులు తెరుచుకుని బయటికి వెళ్ళిపోయింది వినూత్న.

ఆనందం, అనుభూతులు కలబోసుకుని జీవితంలో మధురస్మృతి కావలసిన ఆరోజు హఠాత్తుగా జరిగిన ఈ సంఘటన పాలగిన్నెలో చిందిన విషంలా విలయం సృష్టించి విశ్రాంతి తీసుకుంది.

"ఎందుకు నువ్వీ నిర్ణయం తీసుకున్నావు వినూత్నా! నీకు తొందర పాటు తగదు... మరొక్క సారి ఆలోచించు" - వినూత్న తండ్రి ప్రసాదరావు కూతురి భవిష్యత్తు అర్థం గాక నచ్చచెప్పే ప్రయత్నం చేస్తున్నాడు.

"వద్దు నాన్న! నేను కన్నకలలకీ, ఈ జీవితానికీ సంబంధం లేదు. కానీ కారణాలు అడగొద్దు. నేనతనితో కాపురం చెయ్యను........ "ఈ మాట అప్పటికి ఎన్నిసార్లు చెప్పిందో........... ఎంతచెప్పినా, ఎంత సముదాయించినా ఎవరు నచ్చచెప్పినా అందులో మార్పులేదు.

ప్రశాంత్ వినూత్నను కలుసుకుని ఒంటరిగా మాట్లాడాలని చాలా ప్రయత్నించాడు, కానీ వినూత్న ఆ అవకాశం ఇవ్వలేదు. ప్రశాంత్‌కి చెయ్యి అవిటి అని పెళ్ళిచూపుల నాడే తెలుసు. అయితే ఫుల్‌హ్యాండ్స్ షర్ట్ వేసుకుంటాడు కాబట్టి అప్పుడు తెలియలేదు - చెయ్యి చూపించబోతే వినూత్న తండ్రి వారించాడు అవసరం లేదని, ఆ విషయం వినూత్నకూ తెలుసు - తెలిసినా ఒప్పుకుంది. కానీ తీరా ఎదురైన దృశ్యాన్ని తట్టుకోలేక పోయిందా! - ఏమైనా కలిసి కాపురం చేయాల్సిన జంట మొదట్లోనే దూరమై పోయింది.

ఎంత ప్రయత్నించినా వినూత్నను

మర్చిపోలేక పోతున్నాడు ప్రశాంత్ 'ఎందుకిల్లా జరిగింది! నిమిషాల మీద విషాదం అలుముకున్న తన జీవితానికి ఇప్పుడు పరిష్కారమేమిటి? కాపురం చెయ్యకపోయినా వినూత్న అతనిమనసంతా ఆవరించింది.

ప్రశాంత్ తల్లి వనజమ్మ కంటి తడి ఆరడంలేదు. లక్షల్లో ఒక్కడికి మాత్రమే ఉండే గొప్ప వ్యక్తిత్వం ప్రశాంత్‌ది. ఆ ఒక్కలోపం లేకపోతే పరిపూర్ణుడనే అనుకోవచ్చు - నెమ్మది, నీతి, నిజాయితే, మంచితనం, డబ్బు, ఉద్యోగం। 'ఇంతమంచి భర్తను వదిలేసి నందుకు వినూత్న పశ్చాత్తాప పడాల్సిందే అనుకుంటుంది.

పెళ్ళి చూపులప్పుడు చూడక పోవచ్చు కానీ తాళికట్టేటపుడూ దృష్టిలోకి రాలేదా? ఆ చేయి కూడా పూర్తిగా పనిచేయని చెయ్యికాదు. చేస్తుంది. తాళికట్ట గలిగాడు కదా! మామూలప్పుడు అందరి దృష్టి పడకుండా చేతిమీద ఆచ్ఛాదన ఉంచుతాడు వనజ నిట్టూర్చింది.

"అమ్మా" ప్రశాంత్ పిల్చాడు.

"ఏమిట్రా" అంది ఆర్ద్రంగా వనజ.

"నేను అమెరికాలో చదువు కోవాలనుకుంటున్నాను"

ఉలిక్కి పడింది తల్లి, కానీ ఆలోచిస్తే అదే నయమనిపించింది. తర్జన భర్జనలు జరిగిన



తరవాత ప్రశాంత్ అమెరికా వెళ్ళే ఏర్పాట్లల్లో మునిగిపోయాడు.

కాలంలో క్షణాలు లీనమవుతున్నై, అంతులేకుండా. ఆగని కాలం పరుగులు పెడుతోంది. న్యూయార్క్‌లో ఉద్యోగంలో స్థిరపడిపోయిన ప్రశాంత్ రెండు నెలలు సెలవులో వచ్చాడు. తల్లిని చూడాలని - గత సంవత్సరమే తండ్రి గతించాడు.

వినూత్న ఏంచేస్తోందో, ఎక్కడుందో - ఈ ఏడేళ్ల కాలంలో అసలేమీ తెలియదు. తెలుసుకోవాలని ప్రయత్నించలేదు కూడా. అల్లాగని వినూత్నను మరవలేదు, ప్రశాంత్ గతం గురించి ఆలోచిస్తూ ఉదాసీనంగా కూర్చున్నాడు. కార్లో వెనకవైపు ఆ ఊళ్ళోనే ఉన్న మేనత్తను చూసి ఇంటికి వస్తున్నాడు.

హఠాత్తుగా ఎదురుగా ఉన్న ఒక యువతి మీద దృష్టిపడింది, ఉలిక్కిపడ్డాడు.

ఎవరది? వినూత్నా!

కళ్ళునులుముకుని మరీ చూశాడు.

అవును సందేహం లేదు, తనే!

కానీ అదేమిటి?..........

తన ఆలోచనల్లో ఆమెను దాటి చాలా ముందుకు వెళ్లింది కారు. డ్రైవర్ని కారు రివర్స్‌తీసుకుమన్నాడు. నడిచి వెళ్తున్న ఆమె పక్కన కారు ఆగింది.

తలెత్తి చూసింది వినూత్న, కార్లోంచి తననే చూస్తున్న ప్రశాంత్, కళ్ళు విప్పార్చి నిశ్చేష్టురాలై చూస్తుండి పోయింది. ఒక్క నిమిషం తరవాత తలవంచుకుని నడవడం మొదలెట్టింది.

"వినూత్న ఆగు" కారు తలుపుతీసుకుని గబగబా ఆమెతో నడిచాడు. ఆమె చెయ్యిపట్టుకుని!

"వినూత్నా! నన్ను మర్చిపోయినావా? ప్రశాంత్‌ని..."అన్నాడు భుజంమీద చెయ్యివేసి.

"మర్చిపోవడమా? ఒకదేవుణ్ణి మర్చిపోవడం సాధ్యమవుతుందా?........."ముఖంచేత్తో కప్పుకుంది వినూత్న. మళ్లీ అంది, " నాలాంటి దానికి తగిన శిక్ష ఎక్కడో కాదు, ఇక్కడే పడింది........... ఆ శిక్ష ఆనందంగా అనుభవిస్తున్నాను. నన్ను వెళ్ళనివ్వండి" అంది భుజంమీద అతని చెయ్యి తీసివేస్తూ.

"లేదు వినూత్న! ఎప్పటికైనా నువ్వు నా భార్యవే.... "అన్నాడు ప్రశాంత్ ఆర్ద్రంగా.

'నేనా! ఆ అర్హత లేదు. మీ పక్కన నిలబడే అర్హత అసలు లేదు - ' వినూత్న కన్నీళ్ళు సెలయేరులా ప్రవహిస్తున్నాయి.

చేయూతగా ఉన్న కర్రను తీసుకుని ఆమెను కార్లో కూర్చోబెట్టాడు. ఆమె పక్కన తనూ కూర్చున్నాడు కారు కదిలింది. 'ఈ ప్రమాదం, ఎప్పుడు, ఎల్లా జరిగింది వినూత్న." ప్రశ్నించాడు ప్రశాంత్.

"సంవత్సరం కిందట జరిగిన ఒక బస్‌యాక్సిడెంట్‌లో ఈ కాలు మోకాలుదాకా విరిగిపోయింది...వెక్కిళ్ళ మధ్య అంది వినూత్న.

"కృత్రిమమైన జైపూర్ కాలు పెట్టించుకుంటే ఏ లోటూ తెలియదు. నువ్వు ఏడవకూడదు. ఇది భగవత్సంకల్పం "ఆమె తలమీద చెయ్యివేసి నిమురుతూ అన్నాడు ప్రశాంత్.

అతని మహోన్నత వ్యక్తిత్వం ముందు తానో అల్ప జీవిలా కుంచించుకు పోతూ, ఆరాధనల మధ్య అదో కలలా

అతని వైపు చూస్తుండి పోయింది వినూత్న. ●

## ఉగాది శుభాకాంక్షలు

మనసుల్లో దాగియున్న
మంచుతెరలు తొలగాలని
హృదయంలో అభిమానపు
ఊటలు స్రవియించాలని
ఒకరిపైన ఒకరికున్న
కల్మషాలు కరగాలని
ఆకసాన శాంతి రేఖ
అద్భుతమై వెలగాలని
శాంతిరాజ్య స్థాపనలో
సవ్యదిశలు సాగాలని
ఇంటా బయటా మదిలో
స్నేహం చిగురించాలని
ఆకాంక్షిస్తూ – అభిలషిస్తూ
అమెరికాలోని తెలుగువారికి నా
ఉగాది శుభాకాంక్షలు.

– శేషం సుప్రసన్నాచార్యులు
*Husnabad, AP*

## మహాబలిపురం

కళామతల్లికి పల్లవులర్పించిన మణిహారం
శిల్ప సంపద అలరారు నేటి మహాబలిపురం
పచ్చల పతకం లాంటిదే తీరదేవళ గోపురం
శిథిలం చేస్తోందికదాదాన్ని పక్కనున్న సాగరం

– శ్రీనివాస్
*Hyderabad, AP*

# నేను ఓడిపోయాను

పి. భవానీ శర్మ, Hyderabad, AP

అప్పుడే కాలేజీ నించి ఇంటికి వచ్చిన సీత పుస్తకాలు టేబులు పైన పెట్టి కాళ్ళు కడుక్కోవడానికెళ్ళింది. అంతలో సీత చెల్లెలు మణి ఎదురు వచ్చి సీతను చూసి అరే! అప్పుడే వచ్చావా, నువ్వు తొందరగా వస్తావో రావో అని అమ్మ కంగారు పడుతోంది అంది. ఎందుకేమిటి అని ప్రశ్నించింది. మరేమో సీతక్కా, నీకు పెళ్ళి చూపులుట. అబ్బాయి డాక్టరుట. నాన్నగారు మధ్యాహ్నం వచ్చి చెప్పారు. సాయంత్రం ఆరు గంటలకి వస్తారుట. అని చెప్పి తుర్రుమంది. సీత మొఖములో సిగ్గుకు బదులు రౌద్రం చోటు చేసుకుంది. పరుగున వంటింట్లోకి వెళ్ళి అమ్మని అడిగింది.

అవునే సీతా, అబ్బాయి చాలా బుద్ధిమంతుడు. మంచి ఉద్యోగం కూడా, పైగా ఒక్కడే కొడుకు. అది సరేగాని నువ్వు త్వరగా తయారవ్వు అని తల్లి జవాబు. అమ్మా, ఇదిగో నీకు ఎన్నిసార్లు చెప్పాను వర్ణాంతర వివాహం చేసుకుంటానని. ఇప్పుడే చెపుతున్నాను. ఇలా పెళ్ళి చూపుల తతంగం నాకు నచ్చదు. అడ్డమైన వాళ్ళందరిని తీసుకొచ్చి వాళ్ళందరు ముందు గంగిరెద్దులాగా తల వంచుకొని కూర్చోమంటే కూర్చోను. నేనేమన్నా సంతలో పశువునా పెళ్ళి చూపులుట, పెళ్ళి చూపులు. చూసేందుకు వాళ్ళకి వుండనక్కర్లే. ఈ కాలపు పిల్లలు ఇల్లాంటివి ఒప్పుకోరని తెలియదు. ఇప్పుడే వెళ్ళి నాన్నను వాళ్ళను రావద్దని చెప్పుతాను. నాకు వీటిమీద నమ్మకాలు లేవు. నా యిష్టం వచ్చిన వానిని చేసుకుంటాను. పెద్ద అక్కయ్యకు చేసారుగ, వున్న ఇల్లు అమ్మి 10 వేలు కట్నం ఇచ్చారు. ఆయనగారు యిల్లు, పిల్లలు పట్టించుకోకుండా ఆడది తన అవసరానికి పనికి వచ్చే ఆట వస్తువులా వుపయోగించుకుంటున్నాడు. బాధ్యత గలవాడయితే అక్కయ్య ఆరోగ్యము బాగుండక పోయినా తను ఆపరేషన్ చేయించుకోలేదు. దానిని చేయించుకోనివ్వడు. యిది అయిదవ కానుపు కదా. తనకి చేయించుకోవడానికి భయమట. అక్కయ్య చేయించుకుంటే వీళ్ళు చిరంజీవులుగా నీవు వరం తెచ్చావా, మనం ఏమైనా లేని వాళ్ళమా, నాకు నెలకి 15 వందల జీతం వస్తుంది. 10 ఎకరాల పొలం వుంది అన్నాడు. ఈ తఫా అక్కయ్యను తీసుకు వచ్చి బావగారికి తెలియకుండా చేయిద్దామనుకుంటే, వెనకాలే దానితో పాటు తన కూడా వస్తాడుకూడా. చూస్తూ ఊరుకుంటే అక్క ఆరోగ్యం చెడి పోతుంది. పాపకు ఏడాది వెళ్ళకుండానే మళ్ళా బాబు పుడతాడు. నేనయితేనా యిద్దరు పుట్టగానే చేయించుకుంటాను. నువ్వు కూడా చూస్తూ ఊరుకుంటావు. నేను చిన్న దానిని బావగారితో చెప్పడానికి. అన్నయ్య అసలు ఏ సంగతి పట్టించుకోడు, అని కోపంతో తన రూములోకి వెళ్ళిపోయింది.

వాకిట్లో టెలిగ్రాము అన్న పిలుపుతో వాకిట్లోకి వెళ్ళింది సీత. ఎక్కడ నుండి వచ్చింది అంది అమ్మ. అమ్మని చూసి నాకు నోట మాట రాలేదు. అమ్మ, మనకి అక్కయ్య లేదమ్మా అని వచ్చే దుఃఖాన్ని ఆపుకోవడానికి చాలా ప్రయత్నం చేసాను. అమ్మ బొమ్మలాగ అట్లాగే నిలుచుండి పోయింది. యింతలో నాన్నగారు వచ్చారు. నాన్నగారు కుప్పలాగ కూలిపోయారు. అమ్మ, నాన్నగారు అక్కయ్య వూరికి వెళ్ళారు. 10 రోజులు ఆ తతంగం ముగిశాక తిరిగి ఇంటికి వచ్చారు. ఆఖరు పిల్ల మాధవి పిన్నీ! పిన్నీ! అని వచ్చి రాని మాటలతో పిలుస్తూ వుంటే నాకు దుఃఖం ఆగలేదు. వాళ్ళని ఎవరు చూస్తారని అదే ఆలోచనగా వుంది. కాలేజీలో పాఠాలు చెప్పుతున్నా వినేదాన్ని కాదు. ఆ సంవత్సరము తప్పాను. నాకు చదవాలని అనిపించడం లేదు. ఆ రోజు శనివారం. రోజు మాదిరిగానే నిద్రలేచి వంటింట్లోకి వెళ్ళాను. మా అక్కయ్య అత్తగారు మా అమ్మగారితో అంటున్న మాటలు విన్నాను. ఎవరన్నా దాని స్థానంలో వస్తే పిల్లలని చూడరు. సీతను ఇస్తే బాగుంటుంది. మా వాడికి మటుకు ఎన్ని ఏళ్ళు వున్నాయి. మీకు తెలియనిది ఏముంది? 30 కూడా నిండలేదు. చిన్నతనంలో పెళ్ళి చేశాము కనుక పిల్లలు పుట్టారు. దానికి ఇష్టం అయితేనే, నాదేముంది, దాన్ని అడగాలి కదా అని అమ్మ మాటలు విని నేను విన్నది నిజమేనా, అని అనుకున్నాను.

అమ్మ అటుగా వచ్చి నన్ను చూసింది. అప్పుడే లేచావా అంది. మాధవి లేచిందమ్మా పాలు కాయడానికి అని అన్నాను. ఏమి తెలియని దానిలాగ. అమ్మతో పాటు నేను వంటింట్లోకి వెళ్ళాను. మా అక్కయ్య అత్తగారు సీత! బాగున్నావా అమ్మా అని అడిగినారు. ఊ! అన్నాను. అమ్మాయి నీవు నా కూతురు లాంటి దానివి. నిన్ను ఒకటి అడగాలి అనుకుంటున్నాను అన్నారు. ఒకటి కాకపోతే రెండు అడగండి అన్నాను. ఎవరినన్నా పెళ్ళి చేసుకుంటే పిల్లలని సరిగ్గా చూస్తారో లేదో అని నాకు భయం. నీవు అయితే బావుంటుంది అన్నారు శాంతమ్మ గారు. నేను చూస్తాను అని నమ్మకం ఏమిటి మీకు అన్నాను. అక్కయ్య పిల్లలు కదా ఒకప్పుడు కాకపోయినా ఒకప్పుడు అయినా చూస్తావని. చూడాలి అనుకున్నప్పుడు ఎప్పుడూ చూస్తారూ అన్నాను. నీ ఉద్దేశ్యం చెప్పమ్మా అన్నారు. సిగ్గు పడుతూ మీ ఇష్టం అని సీత గదిలోకి వెళ్ళిపోయింది. సీత తల్లి తెల్లపోయి చూస్తున్నది. చేసుకోను అని చెప్పుతుంది కదా తను చెప్పకుండా పోతుంది అనుకున్న సీత తల్లికి పెద్ద షాక్ అనిపించింది. ఏమండీ! వదినగారు అలా నిలబడిపోయారు. మంచి రోజు చూసి లగ్గాలు పెట్టించండి, పెళ్ళి ఘనంగా చెయ్యాలి, మా వాడికి రెండో పెళ్ళి అయినా సీతకు ముచ్చటలు తీరవద్దూ. దాని ఖర్మ అట్లా వున్నది. నిక్షేపంలాగ డాక్టర్ని చేసుకోవే అంటే , కట్నం యిచ్చేటట్లు అయితే నేను ఎవరినీ చేసుకోను, వర్ణాంతర వివాహము చేసుకుంటాను అని మొండి పట్టింది. విధిని ఎవరు ఆపిస్తారు. ఇది పోకుండా వున్నట్లు అయితే అది నిజంగానే ఎవర్నో చేసుకొనేది.

అమ్మ! కట్నాలు ఇవ్వకూడదని, పుచ్చుకోకూడదని రేడియోల్లో నీవు వినటం లేదా! కట్నాలు ఇచ్చే మధ్య తరగతి కుటుంబీకులు ఎంతమంది బాధ పడటం లేదు. ఆడపిల్లలు వున్న వాళ్ళు కట్నాలు ఇవ్వకుండ, కుల మతాల బేధం లేకుండ పిల్లలకు పెళ్ళిళ్ళు చేసిన నాడు మన దేశంలో ఆ కట్నాల బాధ తప్పుతుంది. ఆ మార్పులు రావాలి అంటే ముందు ఆడవాళ్ళలో రావాలి. ఆ మార్పులు వచ్చిననాడు కన్నె పిల్లలు రెండో పెళ్ళి చేసుకొని తల్లి తండ్రుల బాధ్యత తీరుతుంది గదా అని చదువుకున్న పిల్లలు సీత లాంటి వాళ్ళు కట్నాలు ఇవ్వడానికి ఒప్పుకోక ఎవరినయినా ఫరవాలేదు చేసుకోడానికి అన్న పరిస్థితికి దిగజారిపోతున్నారు. తల్లి తండ్రులకు బరువు లేకుండా వుండేందుకు తమ జీవితాలను బలి చేసుకుంటున్నారు.

సీత పెళ్ళికి సీత ఫ్రెండ్స్ లత, నీలిమ వచ్చారు. వాళ్ళు సీతను నీవు ఏమి చేశావో నీకు తెలుసా అని అడిగారు. తెలిసే చేసాను లత. మా నాన్నగారు నాకు 10 వేలు కట్నం ఇవ్వడానికి సిద్ద పడ్డారు. అక్కయ్య పోకపోతే ఆ సంబంధం ఖాయం చేసేవారు. మా నాన్నగారికి ఇక మిగిలింది ఒక ఎకరం పొలం, అది కూడా పోతే, యిప్పుడు వుండడానికి వున్న యిల్లు అమ్మితే తినడానికి తిండి కూడా వుండదు. మేము మా సుఖం చూసుకొని పోతే వున్నవాళ్ళ గతి ఏమికాను? అందుకని నేను వర్ణాంతర వివాహము చేసుకుంటాను అని అమ్మకు చెప్పాను. మా అమ్మ ఏమన్నదో తెలుసా! నీవు పరువు, ప్రతిష్ఠ మంట కలుపుదామనుకున్నావా. ఈ కాలపు పిల్లలకు చెప్పలేకుండా వున్నాము. నీవు ఇంకా చెప్పావు, చెప్పకుండా ఇంట్లోంచి లేచిపోకుండా చెప్పినందుకు చాలా సంతోషము. నాకు వెంటనే ఆలస్యం చెయ్యకుండా పెళ్ళి చెయ్యాలి అని ప్రయత్నాలు మొదలు పెట్టినారు. యీ లోపల యిలా జరిగింది. మా అక్కయ్యకు 5గురు పిల్లలు వున్నారు. వాళ్ళు చాలు నాకు పిల్లలు అక్కరలేదు.

నీలిమ సంగతి చూడు. దాని సంపాదన ఏమయి పోయిందో అని దానికి ఎన్ని పెళ్ళి సంబంధాలు వచ్చినా పెళ్ళి చేయటం లేదు వాళ్ళ అన్నయ్య. ఈ రోజులలో ఆడపిల్లలకు పెళ్ళిళ్ళ కన్నా ఉద్యోగాలు ముఖ్యంగా చూస్తున్నారు. ఉద్యోగం చేస్తుంటే పెళ్ళి చెయ్యకపోయినా ఫర

వాలేదు అని అనుకుంటున్నారు. ఈ కట్నాలు లేకుండా ఎప్పుడు పోతాయో అప్పుడుగాని కన్నె పిల్లలకు జైలు నుంచి దొంగలు విడుదల చేసి నట్లు వుండదు. మన లాంటి కన్నె పిల్లలకు ఎంత చదువుకున్నా, ఏ ఉద్యోగం చేస్తున్నా రెండో పెళ్ళినుంచి కన్నె చెర విడుదల కాదు. అందాక మనలాంటి వాళ్ళకు అంటే మధ్య తరగతి కుటుంబీకులకు ఇది తప్పదు.

సీత కాపురానికి వెళ్ళింది. రోజులు బాగానే గడుస్తున్నాయి. అమ్మగారు! అన్న పిలుపుకు అప్పుడే కునుకు పట్టిన సీతకు మెళకువ వచ్చింది. ఆ వస్తున్నాను అని వీధి లోకి వెళ్ళింది. అమ్మగారు నేను రేపటినుంచి పనిలోకి రాను, ఎవరినయినా చూసుకోండి అంది లచ్చి. ఏం, ఎందుకని రావు అన్నది సీత. మా మావ పిల్లలు పుట్టకుండ అదేదో చేయించుకున్నాడండి, ప్రభుత్వం వారు 100రూ. ఇచ్చారు. మా మావ పని మాని ఆ డబ్బుతో టీ దుకాణం పెట్టాడండి. చిన్న బక్కెట్టు, పెద్ద బొగ్గుల కుంపటి కొన్నాడండి. నన్ను పని మానెయ్యమన్నాడు. అని అన్నది లచ్చి. ఎవరు తాగుతారే మీ దగ్గర అని అడిగింది సీత. క్రొత్తగా ఇల్లు కడుతున్నారు చూడండి, ఆ ఇళ్ళ దగ్గర పని చేసే కూలీలు తాగుతారండి. రోజుకు ఎంత వస్తుందే అంది సీత. రోజుకు 10 రూ. పెట్టి అన్నీ కొంటే కాని కరువు పోదు. 10 రూ. మిగులుతుంది. ప్రభుత్వం వారి దయవలన వాళ్ళు మంచి వుపకారం చేస్తున్నారు అని వెళ్ళిపోయింది లచ్చి. ఆ మాటలు విన్న సీత చదువుకున్న వాళ్ళ కన్నా వీరు నయం అని నిట్టూర్చింది.

సీత కాపురానికి వచ్చిన దగ్గర నుండి పెంద రాడే ఇంటికి వస్తున్నాడు. పిల్లలవిషయంలో కూడా శ్రద్ధ తీసుకుంటున్నాడు. సీత వాళ్ళ ఆయన లోని మార్పుకు కారణం ఆలోచిస్తున్నది. సీత ఏమిటి ఆలోచిస్తున్నావు అన్నాడు ప్రకాశం. ఏమి లేదండి అంది సీత. కళ్ళు తిరిగినట్లు అయి తూలి పడిపోయింది సీత. ఏమయింది సీత, అని కంగారు పడి డాక్టరును పిలుస్తాను వుండు అని డాక్టరుకు ఫోను చేసాడు ప్రకాశం.

డాక్టరు శాంత సీతను చూసి, మీరు తండ్రి కాబోతున్నారు అని ప్రకాశంకు చెప్పింది. నీరసం వలన కళ్ళు తిరిగినాయి అని చెప్పి వెళ్ళిపోయింది.

సీతకు మెళుకువ వచ్చి లేచింది. సీత నీవు చాలా నీరసంగా వున్నావు. మందులు వాడమని చెప్పింది డాక్టరు. నీవు తల్లివి కాబోతున్నావు అని చెప్పిన మాటలకు నేను ఓడిపోయాను, నేను ఓడిపోయానండీ. మనకన్న మన పని మనిషి నయం, చదువుకున్న వాళ్ళకన్నా వాళ్ళు ఎంతో నయం అన్నది సీత. ప్రకాశం నీవు కాదు సీత నేనే ఓడిపోయాను. మీ అక్కయ్య మాట విన్నందుకు నీకు అక్కయ్య లేకుండ చేసాను. పిల్లలకు తల్లి లేకుండా చేసాను. నేను ఆపరేషను చేసుకున్నాను అని చెప్పి ప్రకాశం అక్కడనుంచి వెళ్ళిపోయాడు.

●

# శపథం

కె.వి.ఎస్. వర్మ



"సోవుదూ, బట్టీ దగ్గిర పని జాగర్తగా అవుతోందా" అన్నాడు బుంగ రామయ్య.

"అవుతోందన్నా" అన్నాడు బుంగ సోమయ్య వినయంగా.

వాళ్ళిద్దర్నీ నచ్చినవాళ్లు "రామలచ్మణులు" అంటారు. కిట్టనివాళ్లు "దుర్యోదన దుచ్చాసునలు" అంటారు. బుంగ రామయ్యను కొందరలాగే అంటారు. మరికొందరు "దొంగరాముడు" అంటారు. ఇంకొందరు "దుంగ రామయ్య" అంటారు. దొంగ రాముడుగా పేరుతెచ్చుకున్నప్పుడు బక్కగా వున్న బుంగ రామయ్య, బాగా డబ్బు గడించాక, దుక్కలా బలిసి "దుంగ రామయ్య" అయ్యాడు.

"బట్టీ దగ్గరికి బేగెల్లు. నువ్వు లేకుంటే ఒక్క ఎదవా ఒళ్లొంచి పన్జేయడు" అన్నాడు రామయ్య గోల్డ్‌ఫ్లేక్‌సిగరెట్ నోట్లో పెట్టుకుంటూ.

"అట్టాగే అన్నా" అని సోమయ్య గబుక్కున కుర్చీలోంచి లేచి బయలుదేరాడు.

వెళ్తున్న సోమయ్యవంక అభిమానంగా చూశాడు రామయ్య.

తొమ్మిదేళ్ల వయసులోనే రామయ్య సింహాద్రిరాజు దగ్గర పనిలోకి కుదిరాడు. పశువుల్ని మేపుకొచ్చేవాడు. పదకొండేళ్లు వచ్చేటప్పటికి కొబ్బరిచెట్లెక్కి కాయలు దింపడం కూడా మొదలెట్టాడు. ఒకవాడు కొబ్బరికాయలు దించాక, చెట్టుదిగి వస్తూ, దగ్గు వస్తే కాండ్రించి ఉమ్మాడు. అది ఓ కొబ్బరికాయమీద పడింది.

"ఛీఛీ. అదేం పనిరా తొత్తుకొడక. ఆ కాయని దూరంగా పెట్టు" అన్నాడు సింహాద్రిరాజు కోపంగా.

రాముడు అలాగే చేశాడు. కాయలన్నీ కొట్టుగదిలోకి మోసుకెళ్లాడు.

"ఈ కాయ కడిగేసి, కొట్టుగదిలో ఏసేస్తానండి" అన్నాడు రాముడు నెమ్మదిగా.

"థూథూ. నువ్వు వుమ్మేసిన కాయని కొట్టుగదిలో పడేస్తావా? ఛీఛీ. దాన్ని ఇంటికి పట్టుకుపో" అన్నాడు సింహాద్రిరాజు అసహ్యంగా ముఖం పెట్టి.

రాముడు సంతోషంగా ఆ కొబ్బరికాయను ఇంటికి కాకుండా కిరాణా కొట్టుకు పట్టుకెళ్లి అణాకు అమ్మేసి, సీమచింతకాయబిళ్లలు కొనుక్కున్నాడు.

'ఈ రాజుగోరికి చేదస్తం ఎక్కువని వూరోళ్లంతా అంటుంటే ఏటో అనుకున్నాను. మా శానా వుంది' అనుకున్నాడు రాముడు బిళ్ల చప్పరిస్తూ.

ఓ నెల పోయాక మళ్లీ కొబ్బరికాయలు దించాక, కావాలనే రెండు కొబ్బరికాయలమీద వుమ్మేశాడు రాముడు. సింహాద్రిరాజు కోప్పడి, వాటిని పట్టుకుపొమ్మన్నాడు. ఆ రెండు కాయల్నీ కిరాణాకొట్టులో అమ్మేసి, సీమచింతకాయబిళ్లలతోపాటు కరింబీడీల్ని కూడా కొన్నాడు

రాముడు. మరికొన్నాళ్లకు మూడు కొబ్బరికాయలమీద ఉమ్మాడు. రాముడు కావాలనే చేస్తున్నాడని గ్రహించి, సింహాద్రిరాజు రెండు తగిలించాడు. ఆ తర్వాత సింహాద్రిరాజు కళ్లుకప్పి కొబ్బరికాయలు కిరాణాకొట్టుకు చేర్చడం మొదలెట్టాడు.ఒకనాడు దొరికిపోయాడు. దెబ్బలుతిన్నాడు. పాలికాపు పని పోయింది.

దొంగరాముడిని పనిలోకి తీసుకోడానికి రైతులంతా వెనుకాడారు. కూలిపనులకెళ్లాడు. ధాన్యం సంచుల్ని ఎత్తుకుపోయాడు. రాముడిని చెట్టుకుకట్టేసి చితకబాదారు. అదిచూసి సోముడు ఏడ్చేశాడు. ఇంటికొచ్చాక, "అలాంటి పన్లు సెయ్యొద్దన్నా" అన్నాడు.

కొన్నాళ్లు అల్లరిచిల్లరగా తిరిగి, ఓ రాత్రి షావుకారింట్లో బంగారం గొలుసు ఎత్తుకుపోయాడు. అలా పోయి మళ్లీ సొంత వూరికి తిరిగిరాలేదు. కొన్నాళ్లు బ్రాకెట్ బుక్కర్‌గా పనిచేశాడు. అందులోని మెళకువలన్నీ తెలుసుకుని, బ్రాకెట్ కంపెనీ పెట్టాడు. ప్రైవేట్ బస్సుల్ని జాతీయం చేసినప్పుడు, చవగ్గా వస్తుంటే ఓ బస్సుకొని టూరిస్టు బస్సుగా నడిపాడు. తర్వాత సారా పాటలు పాడి, ఆ వ్యాపారం కొనసాగిస్తున్నాడు.

రామయ్య రొయ్యలకూరతో సుష్టుగా భోంచేసి, బెడ్‌రూమ్‌లోకొచ్చాడు. సిగరెట్ వెలిగించి గట్టిగా దమ్ములాగాడు. మంచమెక్కి, సుఖంగా నడుంవాల్చాడు.

బెడ్‌రూమ్ మొజాయిక్ ఫ్లోర్ మిలమిలా మెరుస్తోంది పులికన్నులా. తెల్లగా తళతళలాడుతున్న ఓ గోడమీద కళకళలాడుతోంది ఓ ఆంగ్ల నగ్నసుందరి. ఆ తెల్లసుందరి ప్రత్యేకత ఏమిటంటే, గదిలోంచి ఎటువేపునుంచి చూసినా, చూసినవాళ్లవంక ఆమె దొంగచూపులు చూస్తుంది. ఆ నగ్నసుందరి దొంగ చూపులంటే దొంగరామయ కెంతో ఇష్టం. "నాకు సరిజోడీ. మా పక్కాటి దొంగవంజ" అని మెచ్చుకుంటాడు.

రామయ్య హాయిగా నిద్రపోయి లేచాడు. టీ తాగాడు. లాల్చీ వేసుకుని ఇంటి (మేడ) ముందు లాన్‌లో కుర్చీలో కూర్చుని సిగరెట్ ముట్టించాడు. లాన్ పచ్చ పచ్చగా వుంది. సిగరెట్ దమ్ము వెచ్చవెచ్చగా వుంది. గతరాత్రి వుంచుకున్నదాని సరసం తలచుకుంటే అతనికి ముచ్చట ముచ్చటగా వుంది. టైము చూశాడు. 'అయిదు గంటలయ్యింది.

'ఏడింటికల్లా కాంతారావు వచ్చేస్తాడు. ఆడికూడా ఇద్దరాఫీసర్లొస్తారు. ఇదేశీ యిస్కీ అల్రడీగా వుందింట్లో. తొమ్మి దింటికల్లా పార్టీ అయిపోవాల. కాంతారావుకంతా డిసిప్లీను. ఎళ్లేటప్పుడు ఆడికివ్వడానికి పదేవేలు కవర్లోయెట్టి వుంచేసుగందా. డబ్బు దగ్గిర కరాకండీగా వుంటాడుగానీ, కాంతారావు మంచోడు. వాకేకట్టమొచ్చినా ఆదుకుంటాడు. రాజకీయంగా ఆడి పలుకుబడి అంతా ఇంతావా. ఆడింకా పైకెళ్తాడు' అనుకున్నాడు రామయ్య కళ్లు మూసుకుని సిగరెట్ కాలుస్తూ.

రామయ్య మేడకు అల్లంత దూరంలో సూర్యకిరణాలుపడి, పచ్చకొండ పసిడిముద్దలా మెరుస్తోంది. పచ్చకొండ మీద మేత మేస్తున్న గొర్రెలు ఆకాశం నుంచి షికారుకొచ్చిన తెల్ల మబ్బుల్లా వున్నాయి. ఈ పచ్చదనం అంతా తమదే అనుకుంటున్న తెల్ల గొర్రెలకు తమ ప్రాణాలు తమవి కావని తెలీదు. షికారుకొచ్చిన తెల్ల మబ్బులకూ తాము నీరయి కరిగిపోతామని తెలీదు. తెల్ల గొర్రెలూ తమకోసం తిండితినడంలేదు. తెల్లమబ్బులూ తమకోసం షికారుకు రాలేదు.

సిగరెట్ పారేసి, ఒళ్లు విరుచుకుని కుర్చీలోంచి లేచాడు రామయ్య. పచ్చని లాన్‌లో తెల్లలుంగీ, తెల్లలాల్చీలో పచార్లు చేస్తున్న రామయ్య పైరు చేనుపై చక్కర్లు కొట్టే తెల్ల రాక్షసి కొంగలా వున్నాడు.

గేటు తీసుకుని వస్తున్న నౌకర్ని చూశాడు. అతని భుజంపై వున్న తోలు తీసేసిన గొర్రెపిల్లను చూశాడు.

"పులావు బాగా సేయించు" అన్నాడు రామయ్య అతనితో.

చీకటి పడింది. రామయ్య ఇంట్లోకి వెళ్లాడు. వేణ్నీళ్ల స్నానం చేశాడు. బట్టలేసుకుని విదేశీ సెంటు రాసుకున్నాడు. టీ తాగాడు. పలావ్ వంటకం ఎంతవరకూ అయ్యిందో వాకబు చేశాడు. హాల్లో టీ.వీ. చూస్తూ కూర్చున్నాడు.

"ఇంకోసారి టీ పంపమన్నావేటి" అంది రామయ్య భార్య పక్కనే కుర్చీలో కూర్చుంటూ.

"ఇప్పుడే తాగేముకదా, వద్దులే. అయినా ఇది టీయేళేటే" అన్నాడు నవ్వుతూ.

"సాల్లే సంబడం" అని ఆమె కూడా నవ్వి, "మన బేబీ ఈ ఏడు డాక్టరయిపోతందిగందా. మనూళ్లో ప్రేక్టీసు యెట్టుకోడానికి ఏర్పాట్లు మొదలెట్టావా" అంది.

"ఓసోస్. బేబీ నీకేనేటే కూతురు. అన్నేర్పాట్లూ సేయిస్తున్నా. నువ్వేటీ ఇదయిపోకు"

"నా తల్లిమనసు నాదిలే. సేస్తన్నావుగందా, ఇంకేటి బెంగ" అంది తృప్తిగా చూస్తూ.

రామయ్య గోడగడియారం వంక చూశాడు. పది నిమిషాలు తక్కువ ఏడయింది.

"పులావు రుసి సూసేవా"

"సూసేను. పక్కాగా కుదిరింది"

'గుడ్' అన్నట్టు ఆమె వంక చూసి "అన్నీ టేబుల్ మీద రెడీగా పెట్టించు. పని కుర్రోళ్లిద్దర్నీ పార్టీ అయ్యేదాకా వుండమను" అని భార్యతో చెప్పి, లాన్‌లోకెళ్లాడు.

అంతలో కాంతారావు కారు గేటు ముందాగింది. రామయ్య గబగబా అటు వెళ్లాడు.

చర్చించుకున్నారు. రామయ్య తెచ్చిన బేగ్ తీసుకుని ఆఫీసర్లకు కొంత ఇచ్చి, మిగతాది తన దగ్గర వుంచాడు కాంతారావు. ఆఫీసర్లు వెళ్ళిపోయారు.

"రామన్నా, ఏది సేసినా జాగర్తగా సెయ్యాల. సారాలో ఏయేవో రసాయనాలు కలిపేయించినట్టున్నావు. ఇప్పుడు సూడు, సలభై మంది సచ్చేరు. ఆస్పిటల్లో సేరినోళ్ళలో ఇంకెంతమంది సస్తారో సెప్పలేం" అన్నాడు కాంతారావు చిరాగ్గా ముఖం పెట్టి.

"ఇలాటియేయీ సేయకపోతే యాపారాల్లో నాబాలెట్టా వస్తాయి సెప్ప కాంతన్నా. నేనేవన్నా ఒరేబాబూ నా సారా తాగొరే అని బతిమాలేనా? ఆళ్ళకి సవగ్గా సారా గావాల గనక నేను సేయించేను. అయితే ఈసారి ఆ కెమికల్సు పాలు ఎక్కువైనట్టుంది. అంతెందుకు, ఈ యిస్కీని మన్లాంటోళ్ళు ఎంతయినా యెట్టి కొని తాగ్గలం కాబట్టే గందా ఆళ్ళు తయారు సేస్తన్నారు. 'ఏటంటావు" అన్నాడు రామయ్య ఖాళీ గ్లాసు టేబుల్ మీద పెడుతూ.

"నేనేటంటాను. నువ్వు రైటేనంటాను. ఇంకెంత మంది ఆఫీసర్లకు ఎంత తడపాలో"

"నువ్వేటి సేస్తావో నాకు తెల్దు. ఇంకొక్క సైస ఇవ్వను."

"సర్లే, ఇంకిదయిపోకు" అన్నాడు కాంతారావు గ్లాసు నింపుతూ.

ఆ రాత్రి వాళ్ళకలా గడిచింది. కల్తీ సారా తాగినోళ్ళలో మరో పది మంది మరణించారు. ఇంకొందరి పరిస్థితి ప్రమాదకరంగా వుంది.

# భావ

కాల వికల్పానన చి
త్రాలంకృతి సృష్టి నాట్యరంగముపై న
ల్మోలల క్రమ్మెడు నుత్సవ
లీలలలో కన్రమ భావరేఖవు, రమ్మా.

  శ్రీముఖ మట్టేయ చప్పుడు
  లే మూలనొ విశ్వకుహర లీనములయ్యెన్
  నీ మస్రృణాగమన శుభ
  క్షేమ నిరీక్షణము చేయు క్షితి యూగడియన్.

ఎఱుపులు తఱిగెడి మంచుల
చిరుకణముల వరుస మెఱయు చివురుల యొడిలో
విరిసరులు పఱచి మురిపెపు
చిరునగవులు కురియు సంజ చెల్వము గనుమా.

  చేతకు మాటకు బీజము
  లోతగు భావమ్ము గద, స్వరూపమె భావ
  ద్యోతకమగు నూతన చై
  త్రాతిథి నీ సూక్తి నాటదగు నీ ధాత్రిన్.

అర్థరహితమౌ మ్రుక్కిడి
స్పర్థల బడబానల ప్రభంజన ధాటిన్
వ్యర్థమ్మౌ దౌర్జన్య
స్వార్థము చల్లార్చు సరళభావము నిమ్మా.

  పేరే భావ గదా, నీ
  పేరు చిరస్థాయిగా నభిన్నమ్ముగ నీ
  ధారుణి నిల్పుము, నీ వీ
  మారిటురా నీకె విభ్రమమ్మగు నటులన్.

— వేమూరి వేంకట రామనాథము
*Piscataway, NJ*

భావవీచిక *23*

# స్వాగతగీతి

'శ్రీముఖం' మిగిల్చిన గతస్మృతులు
మిగులులు మిగుల్చుకుని, తలచుకొని
ఉన్నోళ్ళు పాయినోళ్ళ తీపిగురుతులు
అనుకొని
పైశాచిక వైషమ్యాలకు తిలోదకాలిచ్చి
  రాబోయే రేపటిరోజులు
  కనబోయే బంగారుకలలు
  ఆశల ఆశయాల గమ్యం వైపు
  ఆర్తిగా ఎదురుచూసే జనావళికి
  చిరుదివ్వెవై దారిచూపు
'భావనామ' వత్సర కాంతిరేఖవై
చీకటి కమ్మిన జీవితాల జీవనరేఖవై
ప్రజ్వలించు
'శ్రీ భావనామ'సంవత్సరమా!
ఇదే నా స్వాగతగీతి

—ధనికొండ వెంకటేశ్వరి
*Hyderabad, AP*

ఇది జరిగిన మూడోరోజు రాత్రి మూడో పెగ్గులో వుండగా రామయ్యకు సోమయ్య చావు కబురందింది. రామయ్యకు గుండాగిపోయి నంత పనయింది. సోమయ్యను ఎవరో గొడ్డలితో నరికి చంపేశారని నౌకరు చెప్పగానే రామయ్య పరిగెట్టాడు.

నెత్తుటి మడుగులో వున్న సోమయ్యను చూడగానే రామయ్య గుండె నెరువయ్యింది.

"సోవుడూ, నా బంగారు తమ్ముడూ నన్నిడిసి ఎళ్ళిపోనావా. నేనంటే పేణం యెట్టేవోడివి. సివరికి నా కోసరం పేణం పోగొట్టుకున్నావు కదరా. నీ బదులు నేను పోయినా ఎంత బావుండుమరా. నన్నింక 'అన్నా' అని పేమగా పిల్చే వోళ్ళేర్రా. ఒరే తమ్ముడూ సోవుడూ నాయనా నువ్వు నేకుండా నేనెట్టా బతికేదిరా" అంటూ రామయ్య భోరున ఏడుస్తుంటే, అప్పడే అక్కడికొచ్చిన కాంతారావు కదుపు తరుక్కుపోయింది.

"ఊరుకో రామన్నా, సోమయ్యకూ మనకూ రుణం తీరిపోనాది. జరగాల్సింది సూడు" అని కాంతారావు రామయ్యను ఓదార్చబోయాడు.

ముక్కు చీది, కళ్ళు తుడుచుకుని, "కాంతన్నా, సూత్తాను. ఇది ఆడిపనే. మా సోవుడి మీద బదులు తీర్చుకున్నాడు. ఆ తాతిగాడి అన్ననే కనక నేను లేపెయ్యకపోతే నాపేరు రామయ్యే కాదు" అని శపథం చేశాడు రామయ్య పళ్ళు పటపట కొరుకుతూ.

మరి, కల్తీ సారా బాధితుల్లో కూడా ఎవరైనా అలాంటి శపథం చేసి వుంటారా?

(శ్రీ రాచకొండ విశ్వనాథశాస్త్రి 'కుక్కపిల్ల' కథలోని ఒక సూక్తి ఆధారంగా ఈ కథ)

## గీత స్వగతం

– శాంతి శారదాపూర్ణ

అదె అల్లదె అల్లన మెల్లన
మొదలై తాసిరి చిటి పొటి నడకల
పలురంగులుగా గానము చిమ్ముచు
కదలి సాగినది నా ఎద భావము

ధర్మము గూడిన కరుణ విధమ్మున
వాక్కున గల భవ్యార్థము లాగున
ఆత్మను గల పరతత్త్వము బట్టుచు
దివ్యజ్ఞానస్మిత రాగముగా
దిగంతములకై ప్రాకెను భావము

నా ఎద సాక్షిగ నారొద సాక్షిగ
పంచేంద్రియములు పరమసాక్షిగ
గగనమ్మున వేలుపు లచ్చెరువడ
గట్లు తెగిపారె నాలోని భావము

నాలోని భావమే సంగీతజ్ఞానమై
శ్రుతులుగా కృతులుగా నవనవాకృతులుగా
త్యాగయ్య గొంతులో ఆడెగా మ్రోగెగా

నాలోని రాగమే పలుకుతేనెలుగురియ
మహతి విపంచిలో రాగాను రక్తితో
స్పందించి నినదించి అన్నమయ ఎడదలో
కుప్పలై నిండి పడి యుండెగా

నాలోని గానమే గోపికల చరణాల
యోగిని హృదిలోన రాధికా కింకిణుల
జయదేవ భారతిగ వెలెసెనోయాశక్తి!

తీవరిపడి నాఆశ క్షేత్రయ్య గీతాల
క్షేత్రాన మంజరుల ఐక్యమై దివ్యమై
నింపెగా విమలమై భక్తి ప్రసక్తి।

ఎద బుట్టి నామాట అలనాటి ఆదాసు
ఆటగా పాటగా పూతమై తీర్థమై
చిందెనదిగో అల్ల అనురాగ విస్ఫూర్తి!

ఊపిరే వేణువై నాడులే వీణలై
ఎడద మద్దళ దడల ఆడగా తోడుగా
నాలోని భావమ్ము ఘనరాగ రక్తితో
సంగీతలహరిగా సరిగమలశక్తితో
పల్లవించు చుమించి అనుపల్లవినిగూడి
ఘనరాగతాన సంధానమై తేలెగా।

సన్న నల్లని మబ్బు విరుగవే వేయిగా
నామనసు తనకుతావిరజిమ్ముచును పోయి
ఎన్నినాళ్ళకుదిగ్ దిగంతాల నటనించె।

శతాబ్దాల పరుగులతో
నిశ్శబ్దం జగత్తంత
కాలము తాపాపం
కదలాడక క్షణకాలం
నివ్వెఱపడి నిలచెనుపో
కరుణదీప్తి నెరపెనుపో
ఎదపొంగిన పాటపొంగు
పరవశించి ప్రజ్వలించి
శ్రీదమ్మై శాంతమ్మై
కవిగాయక గళములలో
భావకవుల చిత్తవీధి
పూర్ణమైన గీతమై
అవ్యయాన మోసులెత్తె ॥

## అహంభవుడు

అహంభవుణ్ణో నేను
నన్ను మించిని వాడిలలో లేదని
అహం అహర్నిశలు గందరగోళం చేస్తున్నది.
నరంలేని నాలుక వంతలు పాడుతున్నది.
మనోపథంలో ఆశల హర్మ్యాలు కడుతున్నది.
ఆకాశపుటంచులు చూపుచున్నది.
ఆవలున్న దేవలోకంలోని ఇంద్రుని
ప్రక్కకునెట్టి ఇంద్రవైభవం చేబట్టమంటున్నది.
రంభ ఊర్వశి మేనక తిలోత్తమలే
నాలో పొత్తుకు తగినవారంటున్నది.
ద్వాపరయుగమున ధర్మ సం
స్థాపనార్థమై వెలసిన
నరనారాయణులలో నరుడైన
అర్జునుడే నేనంటున్నది.
పాపభూయిష్టమైన
యీ కలియుగంలో
నాలాంటికారణజన్ములకు
కర్తవ్యమేమియూ కానరాదంటున్నది.
ఆముష్మిక దిశలను జూపి
తిరుగుపయనం కట్టమంటున్నది.

— డి. రామకృష్ణయ్య
*Hyderabad, India*

## సాధన

ప్రణవాకాశంలో పరమావధి
పవిత్ర హృదయమే గూఢనిధి
కోరికలను అణచి ధ్యేయము యెంచి
అహంకారము తొలగించి అంతరాత్మను గెలచి
ప్రేమమయమైన ఈ అనంతవిశ్వముగని
మానవసేవయే మాధవస్వరూపములని
దేహాభిమానము త్యజించి
సుఖదుఃఖముల బారి తొలగించి
మాయామోహముల నశించ
పరమాత్ముని పరిశోధన యత్నించ
ధీరత దృఢనిశ్చయము విశ్వాసము శక్తికాగ
నిర్భయముగా సాగును నీ తీర్థయాత్ర
శుభమవుగాక
మధురానందమయమైన ఆ జ్యోతి
అమృతపానము అర్థించు ఆత్మజ్యోతి
నీ నిజజీవితంలో సాధించ ఆ దివ్యజ్యోతి

— టి.ఎస్. లక్ష్మీ మోహన్
*Stillwater, OK*

1989 లోని ముద్రిత రచన—

*Reddy Marriage Bureau*

**For all Telugu Community**

***Make your search of life partner easy by registering with us.***

***For better and wider selection register with us***

***We have USA & India listing for Reddy Community.***

***You will save Time, Money & Energy***

**Call For Free Registration**

*Shashi (908) 755-5123*



**JYOTHI SILKS & JEWELS**
19 RUTGERS LANE
PARSIPPANY, NJ 07054
201-882-2829 FAX 201-575-4482

*IMPORTERS AND DIRECT MARKETEERS OF PURE KANCHIPURAM SILK SAREES, FINE CREPE SILK SAREES & JADES & RICE PEARLS 22K GOLD JEWELRY.*

**EVERY SAREE IS ONE OF ITS KIND.**

**ALSO**

WE TAKE ORDERS FOR CUSTOM MADE
**22K GOLD JEWELRY**
PURE SILVER ARTICLES, SILVER IDOLS & COINS AS PER THE MODELS AVAILABLE WITH US OR AS PER YOUR MODELS.

**SPECIAL PRICES FOR**
RELIGIOUS ORGANIZATIONS AND MARRIAGE PURCHASE.









Full Color • High Quality • Budget Based

**Arangetram**

Invitations & Programs

*Each Uniquely Designed in consultations with the Guru, Parents and Disciple.*





**ACCU-PRINTS, Inc.**
**(609) 627-2228**

# నాటకం

– మరువాడ రాజేశ్వరరావు, Sumerdale, NJ

(కవి చేతిలో నాటకం కాగితాలతో ప్రవేశిస్తాడు. ప్రేక్షకుల వేపు తిరిగి)

కవి: సభా సదులకు నమస్కారం. ఈ రోజు ప్రదర్శించ బోయే నాటకం చాలా గొప్ప నాటకం. ఇది, స్వయంగా నేను రచించిన నాటకం. ఇందులో ఉదాత్తమైన పాత్రలు, మనస్సు నాకట్టుకొనే సన్నివేశాలు, బరువైన సంభాషణలు, రసవత్తరమైన నాటకీయత మూర్తీభవించి ఉంటాయి. నాటకం పేరు 'అమెరికాలో ఆదర్శ కుటుంబం'

తెర లేవగానే.....

(తెర లేవదు)

తెర లేవగానే.....

(తెర లేవదు)

(కొంచెం విసుగ్గా) తెర లేవగానే....

(తెర లేస్తుంది)

(సంతోషంగా) తెర లేవగానే, ఒక సోఫా, టేబిలు, టేబిల్ మీద అలారం టైం పీసు, గదిలో ఒక కలర్ టివి, ఖరీదైన కర్టెన్లూ, ఒక సంపన్నుల యింటిలో డ్రాయింగు రూము చూస్తారు. అంటే అవన్నీ ఇప్పుడు మీకు స్టేజి మీద కనిపించక పోవచ్చు. ఉన్నట్టు ఊహించుకోవాలని మనవి.

(ఇంతలో స్టేజి మీదకి ఒక పన్నెండేళ్ళ కుర్రాడు ప్రవేశిస్తాడు. కవి అనాలోచితంగా కుర్రాడి వైపు చూసి, సాదరంగా నవ్వుతాడు)

ఈ నాటకం ప్రారంభంలో...

(కుర్రాడు అలారం పీసు పట్టుకుని వెళ్ళిపోతూ వుంటే కవి చూసి, ఉలిక్కి పడి గాభరాగా)

ఏయ్, ఎవరు నువ్వు?

కుర్రాడు: నేను దొంగని

క: ఏవిటీ? నేను గవర్నర్ని, pleased to meet you, అన్నట్టు, 'నేను దొంగని' అని ధీమాగా చెప్తున్నావు?

కు: ఇంతకీ నువ్వెవరు?

క: నేను కవిని. ఈ నాటకంలో నీ పాత్ర గురించి రాయలేదే, ఎలాగొచ్చేవు?

కు: నువ్వు రాయక పోతే నేను ఉండకుండా పోతానా?

క: (ప్రేక్షకుల వేపు తిరిగి) అయ్యో, ఈ పాత్రని నేనసలు సృష్టించ లేదండీ, పేదవాళ్ళ పాత్రల్ని, దొంగల పాత్రల్ని నేనసలు సృష్టించను. బాబూ, దొంగా, నువ్వెళ్ళిపో. నీ పాత్రకి నా నాటకంలో చోటు లేదు.

(కుర్రాడు అలారం పీసు పట్టుకుని వెళ్ళిపోతూ వుంటాడు)

క: ఏయ్, ఆగాగు, ఆ వాచీ అక్కడ పెట్టు!

కు: పెట్టను. ఇది నేను దొంగిలించేను. ఇది నాది.

క: ఏవిటీ, దొంగిలించేవు కనక నీదా? పోలీసుల్ని పిలుస్తా జాగ్రత్త.

కు: పిలు. వాళ్ళొచ్చేలోగా నేను పారిపోతాను.

క: ఏయ్, ఆగాగు ఆ టైం పీసు, ఈ నాటకానికి చాలా అవసరం.

కు: నాకూ అవసరమే. అమ్మితే రెండు డాలర్లొస్తాయి.

క: (ప్రేక్షకుల వేపు తిరిగి) ఇదెక్కడ గొడవొచ్చి పడిందండీ. పోలీసులొచ్చేలోగా వీడు పారిపోతాడు. మన నాటకానికి ఈ టైం పీసు చాలా అవసరం...(కుర్రాడి వేపు తిరిగి) సరే, ఆ రెండు డాలర్లూ నేనిస్తా కాని, అదక్కడ పెట్టు.

కు: రెండు కాదు, మూడు డాలర్లియ్యి.

క: అమ్మితే నీకొచ్చేవి రెండు డాలర్లే కద?

కు: అమ్మకపోతే నువ్వు మూడిస్తావు కద?

క: ఆ? అలాగ నేనన్నానా?

కు: కాదు, నేనంటున్నాను.

క: అయ్యయ్యో, ఇదెక్కడి గొడవరా బాబూ. ఇదిగో మూడు డాలర్లు. పట్టుకు పో. (ఇస్తాడు)

కు: వస్తాను

క: ఏవిటీ! మళ్ళీ వస్తావా?

కు: ఆ!

క: రాకు, మళ్ళీ రాకు.

కు: అయితే మరో మూడు డాలర్లియ్యి.

క: ఆయ్!

(కుర్రాడు నవ్వుతూ పారి పోతాడు)

క: (ప్రేక్షకుల వేపు తిరిగి) క్షమించాలి, నిజంగా నేనా పాత్రని సృష్టించ లేదు. ఈ నాటకం లోకి ఎలాగొచ్చిందో, I mean, ఎలాగొచ్చేడో నాకు అంతు పట్టకుండా ఉంది.

సరే నాటకం మొదలౌతూనే, మన కథా నాయకుడు ప్రవేశిస్తాడు.

(రామారావు స్టేజి మీదకి ప్రవేశించి freeze అవుతాడు.) ఈ నాటకంలో కథా నాయకుడిది చాలా ఉదాత్తమైన పాత్ర. సౌమ్యంగా మాట్లాడుతాడు. ఇంట్లోకి వస్తూనే, ప్రేమగా...

(రామారావు కదిలి)

రా: సీతా, సీతా (అని చికాకుగా గట్టిగా అరుస్తాడు)

క: అహహా, అలాక్కాదు. ప్రేమగా, 'సీతా, సీతా' అనాలి.

రా: సీతా, సీతా (కోపంగా అరుస్తాడు)

క: (ప్రేక్షకుల వేపు తిరిగి) అయ్యయ్యో, నేనిలా రాయలేదండీ (రామారావు వేపు తిరిగి) బాబూ, ప్రేమగా పిలవాలి...'సీతా, సీతా'

రా: మధ్య నువ్వెవరయ్యా, నా పెళ్ళాన్ని నేనెలా పిలుచుకుంటే నీకేం?

క: అమ్మమ్మమ్మ! అలాగనకూడదు, నేను ఈ నాటకం రచయితని. మా పాత్రని నేనే సృష్టించేను.

రా: గొప్ప పని చేసేవు. ఎందుకు సృష్టించేవు? నా బాధలు నువ్వు పడతావా?

క: (ప్రేక్షకుల వేపు తిరిగి) రామా, రామా! ఈ డైలాగులు నేను రాయనే లేదండి. ఈ పాత్రని చాలా సౌమ్యంగానూ, ఉదాత్తంగానూ సృష్టించేనండీ...పాపం ఆఫీసులో బాగా అలసి పోయేడేమో సరే...మన హీరో గారు 'సీతా, సీతా'అని పిలవగానే, background లోంచి ఆయన సతీమణి, ఎంతో తియ్యని గొంతుకతో...

(background లోంచి)

సీ: అలాగ గావు కేకలు పెడతారేం?

రా: మరి ఇంత సేపట్నించి అరుస్తుంటే పలకవేం?

సీ: నాకు తీరికైనప్పుడు పలుకుతాను, ఏం ఇంతకీ ఏం కావాలి?

రా: కాఫీ

సీ: (స్టేజి మీదకి ప్రవేశించి) మీకు కాఫీ యివ్వనా?

రా: What?

సీ: కాఫీ ఇవ్వనంతే.

రా: I don't believe this.

సీ: You better believe it. మీ orders obey చేసే వాళ్ళెవరూ లేరిక్కడ.

క: అమ్మా, సీతమ్మా, అలాగ భర్తని ఎదిరించ కూడదమ్మా. భర్తమి ఒక ప్రాణ స్నేహితుని లాగ ప్రేమమించే పాత్రగా మిమ్మల్ని సృష్టించేను...

సీ: (కవి వేపు తిరిగి) నువ్వెలా సృష్టిస్తే అలాగ పడి వుంటాననుకున్నావా? ఆ దేవుడుకే లెక్క లేదు.

రా: I am not ordering, I am asking.

సీ: Sure, you can ask. I am saying no.

(రామారావు కోపంగా ఏదో అనబోతూ ఉండగా, స్టేజీ మీదకి అప్పారావు ప్రవేశం వెంటనే రామారావు, సీత మొహాల మీదికి నవ్వు తెచ్చుకుంటారు.)

క: ఏయ్, ఎవరు నువ్వు?

(రామారావు, సీత freeze)

అ: నేను, అప్పారావుని

క: సారీ, నీ పాత్రని నేను సృష్టించ లేదు.

అ: నువ్వు నన్ను సృష్టించకపోయినా, ఆయన్ని సృష్టించేవు కదయ్యా? మరి ఆయనకి ఇరుగూ పొరుగూ, స్నేహితులూ శత్రువులూ ఉంటారు కద! నీకు తట్టక పోతే నేను పుట్టక పోతానా? వెర్రి బాగులోడా!

(రామారావు వేపు చూసి)

హలో ఇప్పుడే వచ్చేరా?

(రామారావు, సీత కదుల్తారు)

రా: ఆ, ఫైవ్ మినిట్సైంది.

సీ: రండి. రమ రాలేదేం? కాఫీ తాగుతారా?

అ: అబ్బే, ఒద్దండీ.

రా: పరవాలేదు తాగండి.

అ: సరే

సీ: (రామారావు వేపు తిరిగి) మీరెలాగూ తాగరు కదా? (అని వంటింటి వేపు వెళ్తుంది)

క: అయ్యయ్యో, మొగుడికి కాఫీ యివ్వనంటావేంటమ్మా.

సీ: నీ 'రాత' అలాగుంది (అని నవ్వుకుంటూ వెళ్ళి పోతుంది)

క: (నుదుటిమీద రాసుకుంటూ) రాతా? లేక ( కాగితం వేపు చూపించి) రాతా? ( అనుకుంటాడు స్వగతంగా)

రా: ఊఁ, ఏవిటి విశేషాలు? నిన్న గేమ్ చూసేరా?

అ: నిన్నేవిటి? శనివారం నాడు కదూ?

రా: అదేంటి? సెల్టిక్స్ గేమ్ నిన్ననే కద?

అ: ఓ అదా, నేను హాకీ చూడనండీ.

రా: హాకీ కాదండీ...

అ: అబ్బే నేను హాకీ చూడనండీ. రెస్లింగు చూస్తాను. ప్రతి శనివారం ఆడ వస్తాదుల రెస్లింగు. చాలా ఎక్సైటింగ్గా ఉంటుంది.

రా: Oh, my god!

(సీత కాఫీ తీసుకొచ్చి అప్పారావుకొక్కడికే యిస్తుంది. కాఫీ పుచ్చుకుని చప్పరిస్తూ)

అ: నా కారు పాడై పోయింది సార్

రా: అయ్యో, ఏవైంది?

అ: చెప్పేను కదండీ, పాడైపోయిందని?

రా: అదే, ఏవిటి పాడయిందా అని!

అ: దాని గుండె కాయ ఆగిపోయిందనుకుంటాను.

రా: (నవ్వుతూ) ఏం దాని గుండె కొట్టుకోడం లేదా?

అ: అసలు కొట్టుకోడం లేదు.

రా: ఎలా తెలిసిందండీ, మీకు?

అ: కీ తిప్పితే ఉలుకూ లేదు, పలుకూ లేదు.

రా: బేటరీ చచ్చిపోయిందేమో. ట్రిపులే వాళ్ళని పిలవక పోయేరా?

అ: పిలిచేను. మెంబరైతేనే వాళ్ళు వస్తారుట.

సీ: మీకు ఏ ఆటో క్లబ్బులోనూ మెంబర్ షిప్ లేదా?

అ: లేదు. ఏం క్లబ్బులండీ, ఒక ఆటా లేదు, పాటా లేదు. నేను చేరననేసేను.

రా: అవి క్లబ్బులు కావండీ ఎసోసియేషన్లు.

అ: అమ్మో, అసలు చేరను.

రా: అదేం?

అ: రాజకీయాల జోలికి పోనండి

రా: ఆటోమొబీల్ అసోసియేషన్లో రాజకీయాలేంటండీ.

అ: అమ్మమ్మో, మీకు తెలీదండీ. ట్రిపులే కదండీ. ఇండియాలో నేను ట్రిపులేలు చాలా చూసేనండి! అంటే, 'అనామకులూ అర్భకుల అసోసియేషన్లు'. మాకు రాజకీయాల్లేవంటూనే, ఏవో రాజకీయ వాదాలు లేవదీస్తారండీ అలాగే మా ఫ్రెండొకడు ఒక ఎసోసియేషన్లో చేరి, ఎమర్జన్సీ రోజుల్లో ఒక రోజు రోడ్డు మీద నించొని ఉన్నట్టుండి చెయ్యెత్తి 'జిందాబాద్' అన్నాడండి, అంతే. ఆ చేతికి బేడీలు వేసి వాడ్ని తీసుకుపోయేరండి. ఇప్పటిదాకా మళ్ళీ కనపళ్ళేదండీ అతను! అందుకే నాకు ఈ అసోసియేషన్లంటే వొణుకు. ఇంతకీ నేనొచ్చిందెందుకంటే, మీ కారు కొంచెం అప్పిస్తారేమో అని...

క: ఇవ్వకండి బాబూ, పిలవని పేరంటం లాగ నాటకంలో కొచ్చిడవే కాక, కారు కూడా కావాల్ట.

రా: ఎందుకూ, మీ కారుకి జంప్ యిస్తాను పదండి.

సీ: కారు అమ్మాయి తీసుకెళ్ళింది.

రా: ఎక్కడికెళ్ళింది?

సీ: ఏదో పోటీ వుందిట

రా: పోటీయా?

సీ: ఎవరు ఎన్ని రెడ్ లైట్స్ బీట్ చెయ్యగలరో, పోటీ వేసుకున్నారుట వాళ్ళ ఫ్రెండ్సంతా.

రా: (గట్టిగా అరుస్తాడు) What? నువ్వు వెళ్ళనిచ్చావా?

సీ: ఏదో పిల్లలు, ఆడుకుంటారు పోనీండి.

రా: (కవి వేపు తిరిగి కోపంగా) ఇదంతా నీ వల్లనే.

క: మీకిద్దరికీ రత్నాల్లాంటి పిల్లలున్నట్టు రాసేనండీ, కావాలంటే ఇదిగో...

రా: ఊఁ, ఏడిచేవ్

క: అయ్యో, రామచంద్రా, నా పాత్రలే నన్నిలాగ తీసి పారేస్తూ ఉంటే...

రా: (సీత వేపు తిరిగి) ఇంతకీ రఘు ఏడి?

సీ: పోకిరీ పనులు చెయ్యడానికి వెళ్ళాడు.

రా: ఎక్కడికి? (విస్తుపోతూ)

సీ: పోకిరీ పనులు చెయ్యడానికి అని చెప్పేను కదండీ. ఊసు పోవటం లేదుట. వాడి ఫ్రెండు మైకెల్ దగ్గర, పోకిరీ పనులేవేనా నేర్చుకుందామని వెళ్ళాడు.

రా: ఓ గాడ్, ఇదంతా కలా, నిజవా?

(గిల్లుకుంటాడు. కళ్ళు ఒక సారి రుద్దుకుంటాడు. ఒక మొట్టికాయ మొట్టుకుంటాడు.) (కవి అప్పారావు వేపు తిరిగి 'ఇలారా' అంటాడు. రామారావు, సీత freeze)

అ: ఏంటయ్యా, ఎందుకు పిలిచేవు?

క: నువ్వొచ్చిన పని అయిపోయింది కద? ఇంక వెళ్ళు. నా నాటకానికి అడ్డు తగలకు.

అ: నేను వెళ్ళనయ్యా! ఏవిటి నీ గొప్ప? నేను వెళ్ళనంతే.

క: నా నాటకం, నా యిష్టం, వెళ్తావా లేదా?

అ: వెళ్ళకపోతే, ఏం చేస్తావేం (కవిని తంతానన్నట్టు ముందుకొస్తాడు)

క: (కొంచెం వెనక్కు తగ్గి) ఏం చేస్తానా, నా ఉద్యోగం పీకేస్తానుండు.
(గబగబ కాగితం మీద రాసేస్తూ వుంటాడు)
(రామారావు, సీత కదుల్తారు)

అ: నా వుద్యోగం ఊడిపోయింది సార్.

రా: అయ్యో, ఉద్యోగం ఊడిపోయిందని అంత చల్లగా చెప్తారేంటండీ.

అ: ఆ పరవాలేదు. అనెంప్లాయ్‌మెంటొస్తుంది కద! నాలుగు నెల్లు పోయేక మరో ఉద్యోగం చూసుకోవచ్చు.

సీ: అసలు మీ ఉద్యోగం ఎందుకు పోయిందండీ?

అ: అదంతా ఒక పెద్ద కథ లెండి. అసలే నా పేరు అప్పా-రావు కదండి. అప్పులు చెయ్యడం అంటే నాకు చాలా సరదా. గొప్పా పేదా తేడాల్లేకుండా అందరి దగ్గరా అప్పులు చేసే వాడ్ని. అంతెందుకండీ, ఓ సారి మా ఇంటికి ముష్టి-వాడొచ్చేడండీ. వాడికి ముష్టి వెయ్యలేదు సరికదా, పది నిముషాలు వాడిలో మాట్లాడి, వాడు దగ్గర్నించి రూపాయి పావలా అప్పు తీసుకున్నానండి. అంతటి అప్రతిష్ట వెంట పెట్టుకుని అమెరికా వొచ్చేనాండి! ఇక్కడ కూడా అప్పుల్చె-య్యడం మొదలు పెట్టేనండి. మా సెక్రటరీ దగ్గర, కొలీగ్స్ దగ్గర, కస్టమర్స్ దగ్గర, మా బాస్ దగ్గర... అందరి దగ్గరా అప్పుల్చేసేనండి. ఆ అప్పు తీర్చలేదన్న కుళ్ళు మనసులో పెట్టుకుని, ఏదో మిష పెట్టి నన్ను ఉద్యోగంలోంచి తీసేసేడండీ!

క: అయ్యా, అప్పారావుగారూ, అప్పారావుగారూ, ఒక్క మాట

అ: ఏవిటయ్యా?

క: తవరు సాక్షాత్తూ ఆ ముళ్ళపూడి వెంకట్రవణ గారి సృష్టే అనిపిస్తోంది, నా అదృష్టంకొద్దీ నా నాటకంలో కొచ్చేసేరు. నా దగ్గర అయిదు డాలర్లు అప్పు తీసుకుని నన్ను తరింప చెయ్యండి.

అ: ఛ ఛ! మరీ అంత దిగజారి పోయేననుకున్నావుటయ్యా? మరీ నీ దగ్గరా అప్పు?

క: అదేంటి సార్, ముష్టివాడి దగ్గర అప్ప తీసుకున్నా నన్నారు?

అ: వాడైతే రోజుకి పదో పాతికో సంపాయిస్తాడు. మీ రచయితలు, రచనల్తో ఏవిటి సంపాయిస్తారయ్యా! నో, నో!

క: హారి దేవుడా! ముష్టివాడికన్నా కింది మెట్టా నాది?
(చేతిలో అట్లకాడ విదిలిస్తూ రమ స్టేజి మీదకి ప్రవేశించే సరికి, స్టేజి మీద characters అందరూ freeze అయిపోతారు. రమ అట్లకాడని కవి వేపు point చేస్తూ విసవిసా అతని దగ్గరకి నడుస్తుంది.)

ర: ఏవయ్యా, చేతిలో కలం, కాగితం ఉన్నాయికదా అని మా ఆయన ఉద్యోగం ఊడకొడతావా? ఆయన మీద కోపం వచ్చి ఆయన ఉద్యోగం ఊడకొడితే, ఆయన పెళ్ళాం పిల్లలూ ఏం కావాలి? ఆ సంగతి ఆలోచించేవా?

క: శాంతించండి తల్లీ, తమరెవరో...

ర: నేను అప్పారావుగారి భార్యని. ఉన్నపాటుని ఆయన ఉద్యోగం ఊడకొడితే నా గతేం కాను, చెప్పు? చెప్పవయ్యా నేను నీకేం అపకారం చేసేను?

క: శాంతించండమ్మా. పొరపాటై పోయింది. మీ ఆయన ఉద్యోగం ఊడిపోలేదని రాస్తాను కద! నన్ను నమ్మండి. మీరు వెళ్ళండి. నేను చెప్తున్నానుగా. హామీ ఇస్తున్నాను. ఇంక మీరు...

ర: (కోపంగా అట్లకాడ మరోసారి ఝళిపించి, వెనక్కి తిరుగుతుంది. )

క: మీరేం కంగారు పడకండి. మీ ఆయనకి ..న ఉద్యోగం మళ్ళీ దొరికినట్టు,...ఇదిగో, రాసేస్తున్నాను... ..ట్టు వీళ్ళందరికీ ఏవైంది? కదల్రేంటి

ర: (వెనక్కి తిరిగి) అది నా పాతివ్రత్య మహిమ అనుకుంటాను
(అంటూ అట్లకాడ వేపు ఓ సారి చూసుకుంటుంది)

క: అయ్యయ్యొ, మీకు చేతులెత్తి దండం పెడతాను వాళ్ళని మళ్ళీ ,జీవం చెయ్యి తల్లీ. అటు వంటి అప్పుల అప్పారావుకి నీ వంటి మహా పతివ్రత భార్య కావచ్చునని, ఇంతటి మహా రచయితవి నేను కూడా ఊహించలేకపోయేను. ఇదిగో, లెంపలు వేసుకుంటున్నాను...

ర: ఉ... (అంటూ అట్లకాడ మరోసారి విదిలించే సరికి, స్టేజి మీద మిగత characters అన్నీ కదుల్తాయి)
(రమ స్టేజి నించి exit అయి, కొడుకుతో కలిసి వెంటనే enter అవుతుంది)

ర: నమస్కారమండీ, బాగున్నారా?

సీ: బాగానే ఉన్నాం. How about you?

ర: బాగానే వున్నాం (అప్పారావు వేపు తిరిగి) మీకో శుభవార్త.

అ: ఏవిటీ అప్పిస్తావా?

ర: నా దగ్గర కూడా అప్పు తీసుకుంటూరా!
(అందరూ నవ్వుతారు)

కొ: అది కాదు నాన్నా, వాళ్ళ స్మెలీ లేదూ...వాడొక మంచి టాయ్ కొన్నాడు నాన్నా. సేల్‌లో ఉందిట. హండ్రెడ్ డాలర్స్‌న్లీ.

ర: నువ్వుండరా...

కొ: నువ్వుండమ్మా...

అ: నువ్వు నోరు మూసుకోరా...

ర: మీరుండండీ...

కొ: నువ్వుండమ్మా...

సీ: అందరూ ఉన్నారు. ఎవ్వరూ ఎక్కడికూ పోలేదు.
(అందరూ నవ్వుతారు)

అ: ఆ, ఏదో గుడ్ న్యూసన్నావు?

ర: నీ బాస్ ఫోన్ చేసి, మీ ఉద్యోగం తీసీ లేదని చెప్పమన్నాడు.

అ: ఆశ్చర్యంగా వుందే!

ర: ఆఫీసులో మీకు అప్పులిచ్చిన వాళ్ళంతా చేరి, 'అతని ఉద్యోగం తీసేస్తే మా అప్పులెవరు తీరుస్తారు, అతన్ని తిరిగి ఉద్యోగం లోకి తీసుకోక పోతే నిన్ను ఇంటికి వెళ్ళనివ్వం' అని మీ బాస్ చుట్టూ చేరి మొండి పట్టు పట్టు కూర్చున్నారుట. మీరిప్పుడు ఆఫీసుకి ఫోన్ చేసి రేపు యథాప్రకారంగా ఆఫీసుకొస్తారని హామీ ఇస్తేగాని మీ బాస్ కి విముక్తి లేదుట.
(అందరూ అప్పారావుకి కంగ్రాచ్యులేషన్స్ చెప్తారు.)

కొ: ఆంటీ తినడానికేమేనా ఉందా?

సీ: ఉండు , cookies తీసుకొస్తాను.

ర: వొద్దండీ, అరగంటలో భోంచేస్తాడు. పదండీ, మీ బాస్‌కి ఫోన్ చెయ్యాలి.
(అప్పారావు family bye చెప్తూ exit)

కొ: (background లోంచి) బాగా ఆకలి వేస్తోందమ్మా! cookies తిని వెళ్దాం. పోనీ ice cream కొంటావా...

సీ: భలేవాళ్ళే మొత్తానికి!

క: (తల పట్టుకుని) ఇదేం ఖర్మరా బాబూ, ఏముహూర్తంలో ఈ నాటకం ప్రారంభించేనో కాని, నేను సృష్టించిన పాత్రలు నేను

అడించినట్టు ఆడవు, నా డైలాగులు పలుకవు. నేను సృష్టించిన పాత్రలు నాటకంలో కొచ్చేస్తున్నాయి. చిన్న నాటకాన్ని సృష్టించిన నాకే ఇన్ని చిక్కులైతే, ఈ ప్రపంచాన్ని సృష్టించి ఈ జగన్నాటకం ఆడిస్తున్న ఆ పరమాత్ముడికి ఎన్ని ఇబ్బందులో కదా!

శ్రీ గణపతయే నమః అని రాసుకుని ఆ తరవాతనే ఈ నాటకం మొదలు పెట్టేను. మరి ఇన్ని విఘ్నాలెందుకు వస్తున్నాయో తెలియడం లేదు (పేజీలు తిప్పి మొదటి పేజీ మీద వేలు చూపిస్తూ) ఇదిగో స్పష్టంగా రాసేను. శ్రీ...ఆ? సి గణాచారి వెధవ అని రాసేనా, శ్రీ గణపతయే నమః అనడానికి బదులు గగణాచారి వెధవ అని రాసేను. గణాచారిగాడెందుకు జ్ఞాపకం వచ్చేడు చెప్మా. చిన్నప్పుడు మా వూళ్ళో అడిగిన వాడికి అడగని వాడికీ అప్పులిచ్చి వడ్డీలతో పీడిస్తూ వుండేవాడు.

సరే మొదలు పెట్టిన నాటకం ముగించాలి కద! ఏదీ, కానీండి బాబూ...

(గీత ప్రవేశం)

గీ: హాయ్ నాన్నా, హాయ్ అమ్మా, నాకు టిక్కెట్టొచ్చిది

రా: టిక్కెట్టా? ఏం టిక్కెట్టూ?

గీ: ట్రాఫిక్ టిక్కెట్టు

రా: వాట్, ఏం చేసేవ్?

గీ: ఎర్ర దీపం లోంచి దూసుకు పోయేను.

రా: ఎర్ర దీపం లోంచి దూసుకు పోవడం ఏంటమ్మా?

గీ: I jumped the red light. Okay?

రా: రెడ్ లైట్ జంప్ చేస్తే ఓకేయా? వై డిడ్ యూ డూ దాట్?

గీ: Eighty miles speedలో డ్రైవ్ చేస్తున్నప్పుడు రెడ్ లైట్ దగ్గరెలా ఆగుతారు?

రా: స్పీడింగు టిక్కెట్టు కూడా యిచ్చేడా?

గీ: అది కూడా యిచ్చేడు, ఇంకా సీట్ బెల్ట్ (నవ్వుతుంది)

(రామారావు ఏదో అనబోతూ ఉండగా గీత exit)

(రామారావు కొడుకు రఘు గాభరాగా ప్రవేశిస్తాడు. అతను నాటకం మొదట్లో వాచీ దొంగలించబోయిన కుర్రాడే. అతన్ని రచయిత విస్తుపోయి చూస్తాడు.)

ప్ర: స్మిత్తుగారు వస్తున్నారు.

రా: ఎందుకు? నువ్వలాగ రొప్పుతున్నావెందుకు?

ప్ర: నన్ను తన్నుతారు.

రా: ఎందుకు తంతారు?

ప్ర: ఆయన మీదకి రాయి విసిరేను.

రా: వాట్? ఆర్ యూ ఔట్ ఆఫ్ యువర్ మైండ్? రాయి విసిరేవా?

ప్ర: అవును

రా: ఎందుకు విసిరేవు?

(రచయిత గబగబా పేజీలు తిరగేస్తూ ఉంటాడు)

ప్ర: ఆయన నన్ను తిట్టేడు

రా: ఎందుకు తిట్టేడు?

ప్ర: నేను వాళ్ళ కారు టైరులో మేకు గుచ్చేను కనక

క: (విప్పారిన మొహంతో ప్రేక్షకుల వేపు తిరిగి) నిజమే నండోయ్, నాడు నేను సృష్టించిన పాత్రే. మొదట్లో గుర్తు పట్ట లేదు. నా దగ్గర ఎంత నాటకం ఆడేడో! కీ యివ్వడం కోసం ఆ వాచీ తీసుకుంటాడు. అది నేను రాసిందే...ఎటొచ్చీ వాడు చెప్పిన డైలాగులే నేను రాయనివి.

రా: నీకేం మతి పోయిందా? వాళ్ళ కారులో మేకు గుచ్చేవా?

ప్ర: లేదు, అవును.

రా: అదేంటి?

ప్ర: మతి పోలేదు, మేకు గుచ్చేను...బాబోయ్, నేను పారి పోవాలి. స్మిత్తు గారు తన్నుతారు.

(లోపలికి పారి పోతాడు)

రా: (కోపంగా సీత వేపు తిరిగి) వాటీజ్ హేపెనింగ్? మీరంతా ఇవాళ ఎందుకిలాగ బిహేవ్ చేస్తున్నారు?

సీ: (పకపకా నవ్వుతూ) మీరు బాగా ముసిలై పోయేరు. ఇంక మిమ్మల్నెవరూ లక్ష్య పెట్టరు.

(ఇంతలో అలారం పీసు అలారం కొడుతుంది)

అదిగో, మీకు bed time అయిపోయింది, Mr. old man!

రా: Old man?

సీ: Yes, you are fifty today!

(కొడుకూ, కూతురూ Birthday cakeతో ప్రవేశం)

ర: Happy Birthday Daddy!

గీ: Happy Birthday Daddy!

సీ: Happy Birthday to You!

రా: అయితే, మీరంతా నాటకం ఆడేరా! గీతా, నీకు నిజంగా ట్రాఫిక్ టిక్కెట్టు రాలేదు!

గీ: నో (నవ్వుతుంది)

రా: రఘు, నువ్వు స్మిత్తు గారి టైరులో మేకు గుచ్చలేదు!

ర: నో (నవ్వుతాడు)

రా: సీతా, నువ్వు నాకు కాఫీ యివ్వలేదు

సీ: Yes, I mean no... కేకు కట్ చెయ్యండి. కాఫీ తెస్తాను.

రా: శుభం!

క: అదిగో. అదొక్కటే నాను రాసిన డైలాగు. నేను ఇన్ని డైలాగులు రాస్తే అందులోంచి ఆ ఒక్క డైలాగూ చెప్పేరు వాళ్ళు...

(తెర జారుతుంది)

## నేనూ కవినే?

ఏమి వ్రాయాలా, ఏమి చదవాలా అని
పరిష్కరించవలసి వచ్చింది ఒక సమస్యని
పదికోట్లకు ఆంధ్రులకు కవిత్వం కాదిది
పదిమంది అమెరికా ఆంధ్రులు చదివే కవిత్వం నాది
ఆశుకవిత్వం చెప్పే కవులున్నారు ఆంధ్రాలో
ఆరుగంటలలో ఆరు వాక్యాలు వ్రాయగలను నా రచనలలో
పద్యాలు వ్రాయాలంటే ఛందస్సు గుర్తులేదు
పాటలు రచియిద్దామంటే రాగాలు రాలేదు
తెలియని తెలుగు పదాలెన్నో ఉన్నాయి
తెల్లవాళ్ళ అనువాదాలే వాటికి మిగిలాయి
కొండలు లేవు, కోనలు లేవు
దరిలో కోయిలలు, కొవెలలు లేవు
కారులు, బజారులు
ఇళ్ళు, ఇబ్బందులు నా రచనలకు విషయాలు
అయినా ఇంతో, అంతో వ్రాయగలిగిన నేను
అమెరికాలో మరి గొప్పకవిని కానూ!

—భావరాజు పరబ్రహ్మమూర్తి
*Parsippany, NJ*

**F94025903:** Seeking a Telugu Christian well settled groom for university professor's daughter, 24 yrs./155cm, fair, slim, convent educated, M.Sc. (Zoology) 1st class and presently in India. Interested parties may contact Prof. P.D. Prasada Rao, 9 Deotale Layout, Nagpur-440 010, India. Also Dr. T.C. Job, (203) 349-8401.

**F94026003** A compatible, well settled or about to settle in US/Canada bridegroom for a fair, 31 yrs, 5'2" Andhra Brahmin girl (brought up in Bombay) doing Ph.D in Pharmaceutical Chemistry in Canada. Canadian Immigrant. Write to the foll. Address.

**F94036102** Brother invites matrimonial correspondence for 34 yr. old (widow with a 6 yr. old daughter) sister. Please call (718)792-6210.

**M94036202** Father invites correspondence from brahmin boys, Dr or Engr, subsect no bar, for a 5'4 1/2", 28 yr,s software engr in US. Pl.call (801) 484-7876.

**M94024003:** Looking for a suitable matrimonial match for Telugu/MBBS/27/5'7"/Padmashali boy from Telugu/Greencard bride (Caste no bar). Pl.Cl.(405)-372-5386 or E Mail to Sjaya @ Master.Ceat Okstate.Edn.

**M94024103:** Parents seeking alliance for 27 yrs. well settled Pharmacist, from Arya Vysya Girls (Professionals/Dr.) Pl.Cl. (201) 886-7375

**M94034202:** Father invites alliance from brahmin girls, doctors from US or India, for a 6', 32 yrs., doctor. Pl.Cl.(801) 484-7876.

******************************

Address for Correspondence: 1 Woodlake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent to be sent to the advertiser. **Please note that TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.**

******************************

For members of TFAS of good standing (for their immediate family like brothers, sisters daughters and sons) the matrimonial ad appears three consecutive times free of charge. If they would like to continue the ad for three times in a batch a written request has to be made. This is only to avoid repetition for a longer period. For non-members, the ad donation is $5 per insert. **We request the members not to insert on behalf of not-immediate family. Please request them to become members.**

******************************

**Coding: 1st ltr. M or F. Next two digits: Month in which the ad appeared first. Next two digits: Serial Number, Next digit: No. of times appeared.**

******************************

భావవీచిక 22

## మానవతా మూర్తులు

నూటికీ కోటికీ కొందరు మనవతా
మూర్తులు 'మదర్ థెరిసాలు'
మానవశ్రేయస్సు కోరి యజ్ఞయాగాలు
జరిపే మఠాధిపతులు
మంచికి మానవత్వానికి
మనుగడ ఎప్పుడూ
వున్నదే ఓ మనసా....

—ధనికొండ వెంకటేశ్వరి
*Hyderabad, AP*




## వసంత గీతి

ఏ ఆమని పిలుపులకోసం
తోట చిగురు తొడిగిందో!
ఏ కోయిల వలపుల కోసం
పాట బదులు పలికిందో!

ఈ రేయి వెన్నెలకోసం ఎన్నెన్ని కలువకన్నులో!
ఏ తుమ్మెద కరుణించాలని సిరిమల్లెల ఎదురుతెన్నులో!
ఏ తారక ఊరేగాలని మొయిలుతేరు బయలుదేరెనో!
ఏ కోరిక లీడేరాలని కోరకాలు పలవరించెనో!

ఏ గలగల వినిపించాలని ఏటితరగ ఉరకవేసెనో!
ఏ గానం పలికించాలని అలల కలలు పరుగుతీసెనో!
ఈ వసంతగీతికి వరమై ఏ రాగం కుదురుకున్నదో!
వనము చైత్రరథమై నిలిచి ఏ కాముని ఎదురుచూసెనో!

— దూసి ధర్మారావు
*Sringavarapukota, AP*


# TRAVELLERS CHOICE

CUSTOMER COMMITMENT 1993 BETTER BUSINESS BUREAU NEW YORK CITY

1170 Broadway, Suite 1202
New York, NY 10001
Phone: (212) 532-4006
Fax: (212) 532-4120

LOW DISCOUNTED FARES ON
ALL AIRLINES - ALL YEAR AROUND
(DOMESTIC AND INTERNATIONAL)

SPECIAL CORPORATE RATES
FOR BUSINESS TRAVELLERS

DISCOUNTED GROUP RATES
AND
TOUR PACKAGES

ASSOCIATED OFFICES AT
MADRAS, HYDERABAD, BANGALORE, & TRICHY

# *The Fastest Way For Your Savings To Grow...*

# STATE BANK OF INDIA

## Earn highest interest

We pay the highest interest rates allowed by law on money deposited in India. No bank can pay higher rates on Foreign Currency Non-Resident (FCNR) or Non-Resident External (NRE Rupee) accounts.

## Multi-Currency option

FCNR deposits are available in a choice of 4 currencies - US Dollars, British Pounds, Deutsche Marks and Japanese Yen.

## Foreign Currency (Ordinary Non-Repatriable) Deposit Scheme

5-year dollar denominated FCNR deposits repayable in non-repatriable rupees are available with attractive features such as high interest rate and the facility of gifting.

## Fast, efficient service

You are a valued customer at SBI, not an account number on a computer screen. Our employees give you fast, efficient service with up-to-date account information. Deposit your money in India and get personal banking service with all the benefits of modern banking technology. Our computerized services are spreading in India to continually improve our services for you.

## It's easy to bank with SBI

Open and operate your accounts by mail. Or call us toll free to get current interest and exchange rates, account application forms or for information about your personal banking needs.

## Branches where you need them

When you bank with India, it is not good enough to have branches only in Calcutta, Bombay, Delhi and Madras. Your choice is not restricted to these 4 centers. You can choose from a wide choice of branches where you can open accounts.

## You can benefit by banking with SBI

* No income, wealth or gift tax in India
* Low minimum balances; Low service charges for various services
* FCNR and NRE deposits are fully repatriable in dollars

CALL TOLL-FREE 1-800-227-4309
(for deposit schemes)

**STATE BANK OF INDIA** where your money grows fast

**NEW YORK:** 460 PARK AVE. (57th St.) New York, NY 10022
1-800-227-4309/1-212-735-9600
42-08 Main Street, Flushing, NY 11355 - 1-718-445-3900
**CHICAGO:** 19 South LaSalle Street, Suite 200, Chicago, IL 60603 • 1-800-621-1299/1-312-621-1200
**WASHINGTON:** 2001 Pennsylvania Avenue, Suite 625, Washington DC 20006 • 1-202-223-5579
**(CALIFORNIA SUBSIDIARY)**
**LOS ANGELES:** 707 Wilshire Blvd., 19th Floor, Suite 1995, Los Angeles, CA 90017 • 1-213-623-7250
**ARTESIA:** 17127 Pioneer Boulevard, Suite A, Artesia, CA 90701 • 1-213-865-5009

# Sarada

**Rachakonda Viswanatha Sastry.**

Sarada was five years old. Her skin was wrapped around her bony frame, dry and lusterless. Her eyes, however, were bright, but like the smoldering tip of a candle that had just been blown out. Sarada sat with her eyes closed, and her palms folded in prayer in front of a small idol of Lord Vinayaka. It was the festival day of Lord Vinayaka and devotees of the deity worshipped a gaily decorated version of His idol made from fresh earth. Sarada, like many other children, celebrated with a new earthen doll of the deity.

A pair of shorts, too small and too old, covered Sarada as she sat in obeisance in front of the idol, after a bath. Beads of water from her hair dripped down to the floor. It was in the morning. Outside, clouds joined hands and threatened to rain into the growing darkness. Inside, the room was dark and gloomy with illness and despair. Sarada mother and 8- nine year-old brother lay in sick slumber on a mat in one corner of the room. Not far from them was a cold stove with ash-covered charcoal. The black top of an upturned vessel nearby gleamed its somber emptiness. Cobwebs and stains that would be visible on an otherwise bright day hung in dark corners and cracked walls. The door frame was covered with tar resembling the entrances to the devil's den in old horror movies.

Sarada started to mumble a verse in a language that she could not understand and with a fervor that she could not continue. Sarada stopped and turned to her ailing mother for help in completing the Sanskrit verse, but got no response. She closed her eyes and continued to mumble before she stopped again. Finally, the tears and laments flowed freely with a child's honesty. "...amma asked me to buy you with the quarter that I had in my box. That is all I had in my box. I thought about collecting a lot more money to buy you, but amma said that it was okay to buy an idol for a quarter and do the pooja. "There are so many Gods in the market, all arranged in neat rows from top to bottom. On one side are the big Gods -- all the same Vinayaka. But one is more beautiful than the other. I do not know the price of all of them, only that they must be very expensive. When I asked Buchhi, the boy who was selling the idols, he turned around and asked me if I had any money. I nodded my head, and showed him all the five paisa coins that I had. I then gave them to him. He counted them carefully and put them in a box behind the first row. He then pulled a plain God the color of red mud and without any of the shining colors and gave you to me. He said that you were the only God I could get for a quarter of a rupee. I accepted you quietly. I liked the colored God, the big one with the bright shining ornaments painted on it. Mahalakshmi told me that she bought that for two rupees. Of course, Sankarrao bought

a much better God for five rupees. Amma told me that she can buy a better God next year. I really liked the God on the chariot, but I do not think amma can ever buy that God. Perhaps when I am older and save a lot of money! Mahalakshmi told everyone that 'Sarada God is quarter-God.' When she said that it made me angry and when I get angry, I cry. Amma wiped my tears and said that all Gods are the same. Amma is nice. But why is Mahalakshmi's God so expensive? Tell me, God? Why don't you talk to me? Mahalakshmi does not like you because you are a quarter-God, but I like you. I like you very much. I like you as much as I like a movie. I like you as much as I like a sweet pickle. I talk so much, but you just ignore me. Is it fair? Why don't you say something? Are you angry? Are you angry that I could not complete the verse? I could not complete the verse because Mother is sick and sleeping. She has fever. My brother is also sick. My father knew the verse, but he died the other day. I don't want my anna and amma to die too, God. Please, amma told me that Sarada father is with God, but Mahalakshmi told me that father simply died but did not go to God. She walked away quietly and I cried. Tell me, God, isn't he with you? Just the other day, he was sleeping in that corner. It was raining outside. My brother and I were outside watching the bubbles floating on the flowing rain water. It was nice to see the small bubbles grow to big ones, pick up speed, and then pop. Father called us as we were watching the bubbles burst. We ran inside to his bedside. He called amma too. When amma came, he clasped all our hands with his and started to cry. We also started to cry. Father stopped crying and started to cough. Amma rubbed his chest slowly, turned her head to the other side and started to cry again. Father's cough stopped, but amma continued to rub his chest. I told amma that father's cough had stopped and that maybe his fever was gone too. Amma turned her head slowly, closed father's eyes, and wept loudly with her head on his chest. I thought father would open his eyes and ask amma not to cry, but he did not. I was afraid and started to cry. My brother joined me. We all cried. The neighbors came and took father to the God outside. Father was drenched in the rain. I am sure he was feeling cold. Somebody covered him with a cloth. Father still may have felt cold. Later, they took him away. He did not say a word. Amma said that Sarada father has gone to God's house. God, please send him back once. I want to see him just once. Talk to me God, please talk to me. You refuse to talk to me. I am not your friend then... No, no. I am your friend. But please don't take amma and anna too. I will be alone if you take them to your house. Mahalakshmi may beat me if I am alone. I will cry. If I cry for long, I feel hungry, and if I get hungry, I have to eat rice. God, I am hungry now. I want to eat hot rice. Please give me some good rice, God. Give some for my amma and anna too. Oh, amma and anna need some medicine too. Amma told me the doctor will give me some medicine if I take a bottle. Amma asked me to go for the medicine. I can go to the doctor, but I am afraid of the big bulls, buses, and dogs on the street. DonUt you give medicine God? Can't you get rid of amma's and anna's fever? I have to go, but I am afraid. Amma and anna need medicine. I would go, but I am hungry God. Give me some food. Toffees, biscuits, ladoos, chegodis, idlis, dosas, curds ... you take all of them. Or give them to Mahalakshmi or Sankarao. Give some hot rice for me. I am hungry and I have to eat some hot rice God. Amma told me that rice is God. I told her that I do not want to eat God. Amma then told me that it is okay as there is God in my stomach too. I then ate some

rice. Is it true that you are in me? I want to see you, God. The other day, Anna was hurting ant and Amma told him that God was in the ant too, and that he should not hurt the ant. Anna then asked her if God was in bedbugs too, if yes, what about the scorpion? Amma said that yes, you are in snakes and scorpions too. That's not right, God. I hope you are not in scorpions and snakes, because they could bite you and you will die. If you die, I will cry. The other day, when I was crying, amma told me not to cry as you protect all of us. If you die, who will protect us? Don't die, God. Don't let amma and Anna die too. Let them not be hungry. Let me not be hungry God. I am hungry..God. I am hungry..."

Sarada's mumbling stopped as slowly as it had begun. She then took a small bottle and went into the street, taking care to stick to the sidewalk as her mother had asked her to. It hadn't started to rain yet. A sudden wind swept up the dirt on the street with a powerful gush and spread it in the air like thick smoke. For five-year-old Sarada, the street was a path in hell with all the people, cars, buses, lorries, bullock carts, bulls, and dogs.

After an hour, Sarada's mother opened her eyes that were heavy with fever. She placed a hand on her son's forehead and it was very hot . It frightened her to be able to feel the heat on his body in spite of her own hot hand. "Lord, I am afraid. I do not know how you can save us, but you have to. I do not have anyone else to turn to, except you. Where is Sarada? The child is not even six years. I cannot even feed her on a festive day. You heard her pray to you earlier. What kind of a mother am I? I cannot afford a little rice for her. Not only have I starved her, but I have sent her out in the streets to get medicine for us. She isn't back yet. The buses and bulls and dogs are terrifying for her. Please bring her back safe God. Save her." Sarada's mother's eyes were empty tear less holes.

A lorry was parked about a furlong from the municipal hospital and a ring of people blocked the door to the front. Police formed a barricade to prevent people from coming too close to the lorry. Sarada lay under the lorry with her head out at the side, as if asleep. Strangers came to peer at the little girl in spite of the rain. A few curious heads stuck out from under umbrellas, but many just gaped in the rain. Groups of people gathered under the patios of nearby shops and lamented the accident.

"One never knows when you have a date with the Satan. Why did the girl run from the sidewalk towards the lorry, as if she was called?" "That was the call of death and she heard it." " What a bizarre accident. You know how it happened?" "You know the guy from the oil company? "Yeah, the fellow who loafs on his scooter with the American girl" "I know him too" "Well, he hit a bull on the street with his scooter. The frightened bull raced on to the sidewalk and that terrified the little girl. What happened to the fellow?" "Well, nothing! He doesn't have a scratch on him. The girl panicked and ran right under the lorry." "The town magistrate has an incredible reputation for taking action against lorry drivers. But under these circumstances, what can he do? The front wheels ran the girl over even before he applied the brakes" "The guy on the scooter is safe. Not even a scratch" "That is what I call fate.

Death called and the girl answered" "Yes, sir. What you said is 100 percent correct. Not even Lord Bhramma can change the fate that he himself wrote" " I lost a cousin in Ongole recently in a similar accident. "What happened to the scooter guy and the American girl?" "The lorry driver is in the soup now" "Since the magistrate's son broke his arm in a bus accident, the magistrate does not spare a driver, no matter what the case is" "It is all the fault of the parents. Why do they allow their children to wander about in the streets? Our country can never see prosperity. How can it, with reckless and irresponsible parents?"

"Sarada rested under the lorry. She had no need for prayers now. She didn't need rice. She was not hungry. It doesn't matter to her if her mother was alive or if her brother got the medicine. She had found her peace and submitted to her death. However, the shadow of sorrow still haunted her face. The rain washed the blood from her eyes into the drainage and into the bay where it seeped into the depths of the beach -- the beach where Sarada longed to play all day and night. The crowd swayed as people jostled one another to come up front to get a good look with their own eyes. They stood still for a while and walked away quietly.

Back in Sarada home, her mother reminded herself that her little girl was not home yet. She tried to stay awake. Her past rolled before her eyes in spurts like a badly edited film. Will these nightmares end? Where are the steps to the living world? Where are the clear skies and cool breeze that make a sweet life?Sarada mother could not keep her eyes open any longer. She heard whispers. "That is enough. Close your eyes and go to sleep. Go home. Go home to your mother."

A little later, the room was calm and the bodies on the mat were still. The stove was cold. The charcoal pieces were covered with cold ash. The cooking vessel was empty; the black bottom faced the ceiling. The cobwebs hung in a calm security while the termites ate at the door frame. The dirty rags in the room hung on the wire across the room. The stench in the room spread like that of a wild creeper in a garden.

The omnipotent, omnipresent Lord Almighty, the protector of the downtrodden, the King of all Kings stood witness in the form of Lord Vinayaka. The earthen idol, dug out of the earth, stood amidst the flowers that Sarada had offered in prayer that morning. The makeshift lamp that Sarada had made with an earthen dish stood next to the God, cracked and lifeless.

{ This is a translation of 'HARATI PALLEM' by Kalasapudi Srinivasa Rao & Ms. Mukta Jost }

# A Message From The Bank Non-Resident Indians Like To Call Their Own....

## 'Non-Resident (Non-Repartriable)' (NRNR) Deposit Scheme.

Our interest rates on NRNR Fixed deposits (w.e.f 4th February, 1993)

| | |
|---|---|
| **6 Months to less than 1 year** | **17% p.a.** |
| **1 Year and above but upto maximum of 3 years** | **18% p.a.** |

* Deposits maintained in Indian Rupees.
* Deposits accepted at any of our branches in India.
* Interest paid monthly (discounted), quarterly or reinvested for better yield on quarterly basis.
* Contracted rate of interest continues even after depositor becomes resident, till maturity of the deposit.
* Exemption from Gift Tax for one time gifting to NRIs.
* Can also be gifted to close relatives or any charitable trust in India.
* Free from Indian Income Tax.

बैंक ऑफ़ इंडिया
(भारत सरकार का उपक्रम)

**Bank of India**
(Government of India Undertaking)

**HEAD OFFICE:** Express Towers, Nariman Point, Bombay 400021, India
**NEW YORK BRANCH:** 277 Park Avenue, New York, NY 10172 • (212) 753-6100
**SAN FRANCISCO AGENCY:** 555 California Street, Suite #4444, San Francisco, CA 94104 • (415) 956-6326
**WEST INDIES BRANCH:** P.O. Box 694, Grand Cayman, Cayman Islands, West Indies

FOR FDIC INSURED LOCAL DEPOSITS & NON-RESIDENT INDIAN DEPOSITS
PLEASE CALL OUR TOLL-FREE NO: **1-800-232-2828**

---

INVESTMENT SERVICES

## DISCOUNT COMMISSIONS ON STOCKS AND BONDS



**VAIKUNTA MURTY GULIVINDALA**
**VICE PRESIDENT**
**WESTMINSTER SECURITIES CORPORATION**
**MEMBER**
**NEW YORK STOCK EXCHANGE, INC. & SIPC**
**19 Rector Street 11th floor**
**New York, NY 10006**
**1(800) 553-6428**
**1(212) 480-2503**
**Fax: (212) 480-2549**

**SERVICES INCLUDE:**

* **Stocks and Bonds**
* **Bonds for Children**
* **Mutual Funds**
* **Treasuries and Tax Exempt Bonds**
* **IRA and Pension Plans**
* **Portfolio Management**

* **Accounts insured up to 10 million dollars.**
* **Commissions less than Schwab and Fidelity.**
* **The growth of your money is our primary interest.**

* **Clearing agent: Pershing/DLJ Securities**

# ఇంటాయన ముచ్చట్లు

— **బేతనపల్లి బోస్, Fairlawn, NJ**

ఇల్లాలి ముచ్చట్లు అని విన్నాంగాని ఇంటాయన ముచ్చట్లు వినలేదని ఆశ్చర్యపోకండి. ఇల్లాలికైనా ఇంటాయనకైనా ముచ్చట ముచ్చటే.

*ఉదయం 5.30 గం||* ఇంక లేవయ్యా అంటూ శ్రీమతి గొంతు విన్పించింది, మేలుకొలుపులా. ఉదయం లేవడం అంటే, నాకు ఎప్పుడూ విసుగ్గానే వుంటుంది. కంఫర్టర్ ముసుగులోనుండి తల బయటకు పెట్టి, ఊ అంటూ తిరిగి పడుకునేదానికి ఉపక్రమించాను. (గుడ్ మార్నింగ్ అనిగాని, నిద్రలేపినందుకు, థాంక్స్ అనిచెప్పే సాంప్రదాయం నాకు లేదు లెండి.) అయినా ప్రతిమనిషిలో, బయొలాజికల్ క్లాక్ అంటూ వుండి ఏడుస్తుంది గదా. బాధ్యత నెత్తిమీద తంతూంటే మెలకువ రాకుండా చస్తుందా? ప్రక్కకు తిరిగి మూడు అంకె వేశాను. అప్పటికే ప్రక్కలో వున్న మా బుజ్జిగాణ్ణి కొంచెం షేక్ చేసి, దగ్గరగా లాక్కొని కోజీగా సెటిల్ అయ్యే ప్రయత్నంలో పడ్డాను. బుజ్జిగాడు అంటే మా అబ్బాయి హరీష్. మధ్యరాత్రిలో వాడు నాదగ్గరకు వచ్చి చేరిపోతాడు. ఏరా అంటే భయం అని చెప్పే బదులు నీదగ్గర పడుకుంటే బాగుంటుంది డాడీ అంటాడు. ముద్దు ఎక్కువైనప్పుడు నాన్నా అని అంటాడు. శ్రీమతి రోజూ ఉదయం 6 గంటలకు ఇల్లు వదలివెళ్ళే ముందు చెప్పే అప్పగింతలకు ఊ కొడుతూనే ఆలోచనల్లోకి జారుకొన్నాను.

'పుత్రుణ్ణి కౌగలించుకోవడంలో వున్న ఆనందం, వేయి అశ్వమేధయాగాలు చేసి సంపాదించిన ఫలంతో సమానం' అని కవిగారు ఎప్పుడో చెప్పారు. యజ్ఞాలు, యాగాలు మాట అలా వుంచండి, కనీసం నెలలో ఒక్కసారి అయినా గుడికి వెళ్ళలేని స్థితిలో నేనున్నాను. కవిగారికి థాంక్స్ చెబుతూ రోజూ మావాణ్ణి హగ్‌చేసి అశ్వమేధయాగ ఫలం కొట్టేస్తూ వుంటాను. సూక్ష్మంలో మోక్షం.

లాజికల్‌గా కవిగారి మాటల్లో నిజంవుంది. పుత్రుణ్ణి కౌగలించుకున్నా, పుత్రికను కౌగలించుకున్నా (వాళ్ళు చిన్నగా ఉన్నప్పుడు సుమండీ!) ఆనందం ఉంది. సైన్స్‌పరంగా, మన బాడీ సెల్స్ ఒత్తిడికి లోనైనప్పుడు సెల్స్‌లో ఇంట్రా కావిటరీ ప్రెషర్ ప్రొడ్యూస్ అవుతుంది. ఒత్తిడివల్ల బ్లడ్ స్క్వీజ్ అయి బయటకు వెళ్ళడం, మళ్ళీ ఫ్రెష్ బ్లడ్ సెల్స్‌లో రావడం, క్షణాల్లో జరిగిపోతుంది. ఈ విధంగా బ్లడ్, సెల్స్‌లోనికి వెళ్ళడం, బయటకు రావడం వల్ల అలల్లాంటి ప్రకంపనాలు వ్యుత్పత్తి అయి శరీరానికి ఒక విధమైన హాయినిస్తుంది. సున్నితంగా చేయినొక్కడం (అంటే షేక్‌హాండ్ అనుకోండి.) సున్నితంగా ముద్దుపెట్టడం, సున్నితసరసం — అబ్బ వద్దులెండి మరీ డీప్‌గా వెళ్తే మోటుసరసంలా అయిపోతుంఉంది. జెంటిల్ ప్రెషర్‌లో జాయ్ ఉంది. దీనికితోడు నులివెచ్చదనం, ఎమోషన్స్ కలిస్తే చెప్పాలా, కౌగిలింతలో హాయి! డీప్ ప్రెషర్‌లో పైన్ ఉంది. అది మనకు అనవసరం యిక్కడ.

ఆ, ఏమిచెబుతున్నాను? ఆ, ఆ, మా అబ్బాయ్‌ని పట్టుకుని నులివెచ్చగా పడుకొనివున్నాను కదూ! ఆ కొసరు నిద్ర నాకు ఎంతో బాగుంటుంది. ఇలాంటి టైమ్‌లో మెలుకువ వచ్చినా లేచేదానికి శరీరం ఒప్పుకోదు. ఆరోజు కార్యక్రమం ఇతర ఆలోచనలతో 6 గంటలవరకూ బెడ్లో గడిపేస్తాను. నే వెళ్తున్నాను అంటూ శ్రీమతి బయటపడడంతో (గుమ్మం వరకూ సాగనంపే అలవాటులేదు లెండి!) నేను పూర్తిగా నిద్రలేచినట్లే.

*ఉదయం 6.00 గం||* 1010 విన్స్ న్యూస్ ట్యూన్ చేసి వింటూ, 6.30 కి నేను రెడీ అవుతాను. అసలు స్టోరీ ఇక్కడ నుండే ప్రారంభం సుమండీ. రీడ్ ఆన్...

ఉదయం 6.30 గం|| మా అబ్బాయి హరీష్ మార్చి ఎండ్‌కి 7 సం. వయస్సువాడు అవుతాడు. ఫస్ట్‌గ్రేడ్‌లో ఉన్నాడు. పాపం, బెడ్‌లో ప్రశాంతంగా నిద్రపోతున్నాడు.

'ఒరేయ్, బుజ్జీ, టైమ్ టు గెట్ అప్ లే అమ్మా!'

'హేయ్, డాడ్!(వాడికి కూడా బయలాజికల్ క్లాక్ వుందనుకుంటే కాస్త మెలకువతోనే వుంటాడు.) అప్పుడే లేవను' అంటూ ముసుగుపెట్టేస్తాడు.

'స్కూల్ టైమ్ అవుతుంది, లే' అన్నా గట్టిగా.

'అబ్బా! డాడ్! స్కూల్ 8.30 గదా. అప్పుడే ఎందుకు లేవాలి?' అంటూ ఆర్గ్యుమెంట్ మొదలెడుతాడు. తెలుగు బాగా మాట్లాడుతాడులెండి.

'మరి నువ్వు రెడీ అవ్వాలి. బ్రేక్‌ఫాస్ట్ చెయ్యాలి. 5 నిముషాలు టైమ్ యిస్తున్నాను. లేచిరా. (నేను అరగంటక్రితమే పక్కలో గడిపాను. వాడికి 5 నిముషాలు ఇవ్వకపోతే బాగోదు అన్న ఫీలింగ్‌తో గదిలోనుండి బయటకు నడిచాను) విసుక్కోవడం, కసురుకోవడం, వాదన అయిన తరువాత 6.40కి గాని ఉదయం కాదు వాడికి.

బాత్‌రూమ్‌లో వున్నప్పుడు, మావాడు నన్ను తలుపుప్రక్కనే వెయిట్ చేయమంటాడు. టాయిలెట్ సీట్‌మీద కూర్చొని ఏదో బుక్ చదవందే వాడికి డే స్టార్ట్ కాదు. డౌట్స్ క్లారిఫికేషన్‌కు నన్ను అక్కడే ఉండమంటాడు లెండి. ఫిబ్రవరి 94లో రేడియోలో చెప్పిన న్యూస్ జ్ఞాపకం వచ్చింది. ఒకాయన సర్వే చేశాడట — ఎంతమంది బాత్‌రూమ్‌లో చదువుతుంటారు అంటూ. పనిలేని మంగలి పిల్లి తల...... అన్న సామెతగా. అయితే ఆ సర్వేయర్‌కి మా అబ్బాయిలాంటివాడు ఉన్నాడా? లేక ఆయనకే అలా బాత్‌రూమ్‌లో చదివే అలవాటు వుండడంవల్ల సర్వే చేసి ఫిగర్స్‌తో సహా న్యూస్‌లో పెట్టాడు అని నవ్వుకున్నాను.

బాత్‌రూమ్‌లో వాడు. బయట నేను. అప్పుడు ఠక్కున జ్ఞాపకం వచ్చింది, శ్రీమతి ఉదయం పనికి వెళ్లేముందు చెప్పినమాటలు, 'ఏవండీ, మా అక్క, బావ వాళ్ళకు మీరు ఉత్తరం వ్రాసి చాలాకాలం అయింది. నాలుగు ముక్కలు వ్రాసి మైల్ చేసేయండి. లెటర్ కౌంటర్ మీదే ఉంది.' సరే, ఎలాగూ ఖాళీగా వున్నానుగదా, అని లెటర్ అందుకొని ఈ విధంగా వ్రాశాను.

'ప్రవాసాంధ్రుల్లో నేనండి,
జాబు వ్రాయడమంటే, ప్రసవబాధేనండి.
టైమ్ మేనేజ్‌మెంట్‌లో పామరుణ్ణండి.
మీ ప్రేమాభిమానాల బంధితుణ్ణండి!'
నమస్కారం.

శ్రీమతి అడిగింది నాలుగు ముక్కలు వ్రాయమని. నాలుగు వాక్యాలు వ్రాశానన్న తృప్తితో లెటర్ క్లోజ్ చేశాను. డన్. యింకో పని అయిపోయింది.

సడెన్‌గా గుర్తొచ్చింది. మా వాడు బాత్‌రూమ్‌లో ఉన్నట్లు. అయ్యిందా అంటూ ఆల్మోస్ట్ గావుకేక పెట్టాను. చిన్న హెల్ప్‌తో వాడు రెడీ అయిపోయినట్లే. తీసినబట్టలు హేంపర్‌లో వెయ్యి అంటూ కిచెన్ వైపు దారి తీశాను.

*ఉదయం 7.15 గం||* సిరియల్స్, బ్రెడ్, స్క్రాంబుల్డ్ ఎగ్, ఏం కావాలి అంటూ వాడికే చాయిస్ యిస్తుంటాను. దోశలు వాడికిష్టం. వీకెండ్స్, హాలిడేస్‌లలో వాళ్ళ మమ్మీ చేస్తుంది వాడికోసం. వెల్. నేను వాడి డాడీనికదా. చాయిస్ ఆఫ్ బ్రేక్‌ఫాస్ట్ సర్వ్ చేసి 'మమ్మీ

లాగ నీకు కథలు చెప్పలేను, తినిపించలేను, 15 నిముషాల్లో తినడం ముగించు' అంటూ హుకుం చేస్తాను.

'మమ్మీస్' ఉండే ఓపిక డాడీస్‌లో ఉండదేమో. వాడు తినకపోతే నేను పట్టించుకోవడం లేదంటూ వాడి తిండివిషయంలో మా శ్రీమతికి, నాకు వాదన జరుగుతూనేవుంటుంది. ఒక్కటిమాత్రం పట్టించుకుంటూవుంటాను. ప్రతిసారీ మావాడి పీడియాట్రిష్ట్ దగ్గరకు తీసుకుని వెళ్ళినప్పుడు, 'ఏవండీ, డాక్టరుగారూ, (మాకు తెలుగు డాక్టరేలెండి) మావాడి వయస్సుకి, బరువు, పొడుగు ఏ నిష్పత్తిలో వున్నాయో కాస్త చెప్పండి' అని అడక్కుండా మాత్రం ఇంటికిరాను. ఫైన్ అన్నపదం చాలు నాకు. మనం చూస్తూనే ఉంటాంగదా! తల్లులు బిడ్డలవెంటపడి ఎలా తినిపిస్తుంటారో! తల్లులకు ఎక్సర్‌సైజ్. ఎంతయినా తల్లిప్రేమ ముందు డాక్టర్ మాట తీసికట్టే.

బ్రేక్‌ఫాస్ట్ చేస్తూ, వాడి స్కూల్‌బాగ్ చెక్ చేస్తూవుంటాను. 'ఏదీ, హోమ్‌వర్క్ ఏంచేశావో చూపించు' అన్నాను. అవు మూడు బన్నీస్ కలర్ దెమ్ అన్నది, హోమ్‌వర్క్. కలర్ చేసిలేవు. క్రింద సైన్ చేసివుంది. ఎందుకు కలర్ చెయ్యలేదు? అన్నాను కోపంగా. అందుకు, ఓ డాడ్, అవి వైట్ బన్నీస్ అని చెప్పేస్తాలే టీచర్‌కి అన్నాడు.

అలాగే వాడి ఫ్రెండ్స్, టామ్, జాన్, సుజాన్, వాళ్ళ గురించి వాడు అలా అన్నాడా. అప్పుడు టీచర్ అలా అందా. నువ్వేమిటి అన్నావు? శుభ్రంగా తెలుగులో రా ప్రయోగం, డా ప్రయోగం వుపయోగిస్తూ మాట్లాడుకొంటున్నప్పు, బాంబుల్లా కొన్ని ప్రశ్నలు వేశాడు. డాడీ, నన్ను పిలిచినప్పుడు హరీషూ ఇలా రారా అంటావు, మామతో మాట్లాడినప్పుడు కూడా నువ్వు అంటావు (వాడికి మేనమామ ఉన్నాడు లెండి) మరి ఎవరితోనైనా మాట్లాడినప్పుడు మీరు అంటావు. ఎప్పుడు రా అనాలి, ఎప్పుడు నువ్వు అనాలి, ఎప్పుడు మీరు అనాలి అనడిగాడు. ఒక్కనిముషం మౌనంగా ఉండి, కొంచెం పెద్దయినతరువాత నీకే తెలుస్తుందిలే. నువ్వు మాత్రం తొందరగా తిని లే అన్నాను. అంటే వాడు, నేను పెద్దయిన తరువాత కార్ డ్రైవ్ చేస్తానుకదా, అప్పుడా నాకు తెలుస్తుంది? అని ఎదురుప్రశ్న వేసి తిండిలో పడిపోతాడు.

వాడి ప్రశ్నలకు, నా బుర్ర మాత్రం గిర్రుమంటూనే ఉంటుంది. భాష మన ఆలోచనలను యితరులకు తెలియజేసే సాధనం. నాకు తెలిసిన భాషలు మూడు. తెలుగు, హిందీ, ఇంగ్లీషు. తెలుగులోనూ హిందీలోనూ సంబోధనలో ఉచ్చనీచాలు వున్నాయి. మన కులల్లో అగ్రకులాలు, అధమకులాలు ఉన్నట్లుగా. బహూశా మన భారతీయభాషలన్నింటిలోనూ ఈ హెచ్చు తగ్గులు వున్నాయనే తెలుస్తాను. నా మటుకు, గౌరవించే దానికైనా, తిట్టేదానికైనా ఇంగ్లీషులో స్టార్ట్ అయ్యే యూ బాగుంటుంది. దేశకాలపరిస్థితుల బట్టి మార్పు సహజం. గతంలో ఏం జరిగింది అనేదానికి మనం బాధ్యులం కాము. గతం యొక్క ప్రభావం మనమీద ఎలావుందీ మనకు తెలుస్తూనే వుంది. ప్రస్తుతం మనది. ఏం జరిగినా బాధ్యులము మనమే. భవిష్యత్తులో జరుగబోయేదానికి కొంతవరకు మనం బాధ్యులం కాకతప్పదు.

చాలామంది తెలుగూస్‌కు పిల్లలకు ఇంగ్లీషు నేర్పించాలన్న తపనే తప్ప తెలుగు నేర్పించే ప్రయత్నం తక్కువే అని వింటూంటాం. అయితే చాలామంది మనభాషలోనూ, కులాల్లోనూ వున్న ఈ హెచ్చుతగ్గులతో విసిగిపోయారా? పనుల వత్తిడివల్ల ఇతర బాధ్యతలతో మానసికంగా శారీరకంగా అలసిపోయి మాతృభాష చదవడం, వ్రాయడం రాకపోయినా పరవాలేదు, కనీసం మాట్లాడితే చాలు అన్న నిర్ణయానికి వచ్చారా? ఏమిటో మన పిల్లలకు తెలుగు రాకపోయినా పరవాలేదు అన్న ఆలోచన మాత్రం, కన్నతల్లిని మర్చిపోతున్నట్లుగానే అనిపిస్తుంది. ఆషెష్ టూ ఆషెష్, డస్ట్ టు డస్ట్ అన్నట్లుగా అయిపోతుంది.

ఆలోచన విత్తనంలాంటిది. విత్తుని బట్టి చెట్టు. చెట్టు పెరిగేదానికి కొన్ని సంవత్సరాలు పడితే, నరికేదానికి ఒక గొడ్డలిపెట్టు చాలు. వెళ్ళేది ప్రగతి వైపా? అభ్యుదయంవైపా, అధోగతివైపా అనే విషయంపై ప్రతిమనిషి ఆత్మపరిశీలన చేసుకోకతప్పదు. చదువులు సంపాదనకే కాదు. సమాజవికాసానికి కూడా వుపయోగపడినప్పుడే చదువుకు రాణింపు. ఇంచుమించు మనవాళ్ళంతా బాగా చదువుకున్నవారే. ఆలోచనాపరులే. జీవితాల్లో ఎంతో సాధిస్తున్నారు. మనిషి తలుచుకుంటే విజయం తప్పక వరిస్తుంది.

అందరినీ గౌరవించడం, అందరి సలహాలను మన్నించడం మన మతంలో వున్న గొప్పదనం. ఆలోచనల హెచ్చుతగ్గులు, కులాల హెచ్చుతగ్గులు, ధనికపేదల్లో హెచ్చుతగ్గులు సమాజంలో భిన్నత్వం, దేవునిముందు ఏకత్వం, ఇంకా ఎన్నిటిగురించో. నా చిన్నారి హరీష్‌కి ఎలా విడమరచి చెప్పడం? మన మాటలు, చేతలు, సంస్కారం మనపిల్లలకు మార్గదర్శికలు. మన పిల్లలు ఎలా వుండాలి అన్నది ప్రతి పేరెంట్ నిర్ణయించుకోవలసిన విషయం. తెలుగంటే నాకు ఎంతో స్వీట్. మావాడిమీద కొంతవరకు రుద్దేదానికి ప్రయత్నిస్తున్నాను. పెద్దయినతరువాత తనకు ఏమిటి కా[illegible] అన్నది తానే చూసుకుంటాడు.

టైమ్ 8.15 కావస్తున్నది. బ్రేక్‌ఫాస్ట్ అయిపోయినట్లే. మౌత్ గార్గల్ చేసి, కోట్ వేసుకో, నేను కార్ స్టార్ట్ చేస్తాను అంటు బయటకు నడిచాను.

మా అత్తయ్య నారాయణమ్మగారు ఈ మధ్య ఇండియా వెళ్ళారు. శ్రీమతి వుద్యోగం. మేము చేసుకున్న సర్దుబాటులు, మావాడిని నేను మార్నింగ్ టేక్‌కేర్ చేసి స్కూల్ దగ్గర డ్రాప్ చెయ్యడం, నా డ్యూటీ. ఈ ప్రాసెస్‌లో ఎంతో నేర్చుకున్నాను. ముఖ్యంగా పేరెంట్‌హుడ్ బాగా ఎంజాయ్ చేస్తున్నాను. థాంక్స్ టు మై మదర్ ఇన్ లా అండ్ మై బిలవెడ్ వైఫ్.

జనవరి 94, తెలుగు వెలుగు, ఫిబ్రవరి 94 తెలుగు జ్యోతి ఎడిటోరియల్స్ చదివిన తరువాత కలిగిన రియాక్షన్ వల్ల ఈ ముచ్చట్లొచ్చాయి. మరిన్ని ముచ్చట్లు చెబుదామనే వుంది. మీరు ఈ ముచ్చట్లను స్వీకరిస్తారో తెలియజేస్తారు కదూ!

## ఈ నవ చైత్రమాసంలో

ఈ నవ చైత్రమాసంలో
చిన్నారి కోయిలమ్మా
తీయకే రాగాలు
తేనియలు చిలికేను ...।ఈ।

వసంతమే వచ్చిందని
కుహూకుహూ అంటావు
చిగురుకొమ్మల్లోన
దాగి దాగి యుంటావు ...।వ।

కోరికతో కొసరికొసరి
చిరుమొగ్గలు తినబోకు
తీయనైన నీ పలుకులు
వగరెక్కి పోయేను ...।కో।

ఏ ఫలమాశించి
పరుగులు తీస్తున్నావు
ఊహల ఊయలలో
ఊగిపోతున్నావు ...।ఏ।

పండు వెన్నెల్లోన
పాడే ఓ కోయిలమ్మ
ఆపవే నా రాణీ
శృతిమించు రాగాలు ...।ప।

— నాగలక్ష్మి కొంకపాక
*Schiller Park, IL*




- **22 kt. GOLD SETS**

EXCLUSIVELY DESIGNED
With.
- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

**24 kt. GOLD BANGLES,**
- **CHAINS, COINS etc.**
- **PEARLS • CORAL**
- **JADE • GARNET**
- **CRYSTALS etc.**

- **FASHION JEWELRY SETS**

(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

## CORAL & JADE NOVELTY INC.

80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154



## Viswam Financial Services

*Thoga Viswam*

826 Inman Avenue
Edison, NJ 08820

(908) 396-4860
(908) 530-9312

25 Mechanic Street
Red Bank, NJ 07701

*Our Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer ) quality **Professional, Financial, Investment and Insurance** Services.

We are associated with the **Northwestern Mutual Life** and a large number of other *Quality* Insurance Carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

*Life Insurance
*Insured Savings Plan
*Disability Income Plan
*Children's Education Plan
*Health Insurance Plan
*Visitors' Medical Insurance

**INVESTMENT PRODUCTS**

*Money Market Funds
*Stocks & Bonds
*Mutual Funds
*Zero Coupon Bonds
*C.Ds

**RETIREMENT PLANS**

*IRA and Keogh Plans
*Pension Plan
*Profit Sharing Plan
*401(k) Plan
**Annuities**
*Funding Options*
- Securities and CDs

- **You can call us with complete confidence that you are getting the best.**
- **Our mission is to enhance the overall financial well-being of our clients.**

## సమగ్రస్వామ్యము

ప్రసాద్ వి.తూములూరి.
కొలంబస్, ఒహాయో
శ్రీముఖ, మకరసంక్రాంతి.

స్వామియనవేమి ?
మనకు తెలియని గామిడి !
గహనుడు, గహ్వరనివాసుడు,
గుండెగుండెలోనవుండేటివాడు.

అండదండకొరకుఆరాధనీయుడు,
చీకట్లచెండాడుచిన్నదీపమువాడు!
మానవతమనలోనమేల్కొల్పువాడు,
మారించువాడు. మరిమన్నించువాడు!

ఉన్నాడనుకున్నఉండేటివాడు,
లేడనినమ్మనలేకుండువాడు;
చిక్కకదొరకకచిందులాడువాడు,
కదలకమెదలకకికురించువాడు!

వదలకఅంటకవమిగూర్చువాడు,
ఎక్కడేలేదెపుడుయేమైనవాడు!
తిన్ననిత్రోవలతెఱవైనవాడు,
తప్పుచేసినయెడలదండనమ్మగువాడు!

అడగకనేయిచ్చుఅదాహ్యుడతడు,
అడిగిఆశించినఅతకరించువాడు!
అతలకుతలముచేసిఆడించువాడు,
అయాచితమ్ముగాఆవాప్తమౌవాడు!

రాచిఅంవెనపెట్టురంతుకాడతడు,
అంతుపట్టకయుండుఅవ్యక్తుడతడు!
ప్రేమపూజనలందుప్రణిహితమువాడు,
తోచినరీతిలోబ్రోచుకానువాడు!

సుఖములప్రోవులమండనమువాడు,
దీనతదుఃఖములదుండగమువాడు!
మోహపాశములందుమఱగించువాడు,
కాతాశకామములకారణమువాడు!

కరుణార్ద్రకామ్యములకాయకమువాడు,
కార్ముడుకర్మిష్ఠకర్మరత్వమువాడు!
లాభనష్టములందులగ్నమువాడు,
స్వార్థపరార్థములందుసాంగత్యమేవాడు!

పంచభూతములందుప్రసరించువాడు,
జీవనసంధ్యలరేబవలుతానతడు!
జగములన్నినిండుజంగమమువాడు,
అచ్యుతుడు, అజుడు, అంచితుడువాడు!

గుడిలోలింగము, గుండెలోఅనంగము:
పట్టుచిక్కనివాడు, ప్రత్యక్షమూకాడు!
ఆత్మానుబోధనలఅవగతమౌవాడు,
నీలోననాలోననిసర్గమౌవాడు!

స్పందనాక్రందనలబంధనమువాడు,
భీతిఅనుభూతులసంభూతివాడు!
సలపరముఊపిరిసన్నిపాతమువాడు,
కనికరముకరుణలకృతలక్షణమువాడు!

కార్పణ్యకావేషకాతర్యములువాడు,
కలతనలతలందుకాపురించెడువాడు!
సుఖదుఃఖములలోనసంవేదియగువాడు,
భీభత్సభయములభండనమువాడు!

చేతలునడకలు, చేయికాలతడు,
మాటలుమనసులు, సర్వేంద్రియుండు!
ఆకలిదాహములు, అనుగుప్రేమలువాడు,
రుచిఏవగింపులు, రుధిరమువాడు!

**Individual Asset Planning Corporation**
Registered Investment Advisors
103 Carnegie Center, Suite 100
Princeton, NJ 08540

మీ భవిష్యత్తుకు పునాదికోసం
మీ పొదుపు పథక రూపకల్పనకోసం
మీ పెట్టుబడులపై పెంపుదలకోసం
మీ రాబడుల అభివృద్ధికోసం
ఉచిత సలహాలు

రామ్ కొల్లూరి, సి.ఎఫ్.పి

"మీ ఆర్థిక క్షేమమే మా ఆకాంక్ష"

**1-800 637-9955**

## Independent Travel Services

Prabha Maruvada

1111 Independence Court
West Lawn, PA 19609
(215) 670-2668
Fax No: (215) 670-9115

## BURGdORFF
REALTORS

**TRIVENI GURIKAR, CRS, GRI**
SALES ASSOCIATE
NJAR MILLION DOLLAR SALES CLUB 1990
EVENINGS: (201) 335-0118

176 ROUTE 46 ■ DENVILLE, NJ 07834
(201) 625-9300 Fax: (201) 625-8255

Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

## *NEETHA CORALS*
IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

**(718) 779-2947**

తెలుగు వారికి ప్రత్యేకంగా
తెలుగులోనే సంప్రదింపులు

# TASNEEM, M.D.,

PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**

## Livingston Pediatrics
(Limited to infants children & adolescents)

RAMALAKSHMI YERRAMILLI M.D.

By Appointment

345 Livingston Ave.
New Brunswick
NJ 08901
(908) 246-7171

85 Brunswick Wood Dr.
East Brunswick
NJ 08816
(908) 238-6644

**Weekend and Evening Hours Available**

## సమగ్ర స్వామ్యము - (బుసింప్ర)

పుట్టిగిట్టుటలేనిజగజెట్టితానతడు,
చట్టములుపట్టములుచెందనివాడు!
మతములుగతములులేనిమహదాత్ముడు,
ఊళ్ళువేళ్ళులేనిఉద్గతిగలవాడు!

ప్రళయప్రణయములందుప్రతిపదముతానతడు,
పరిమాణపరిణామప్రాగల్భ్యుడతడు!
ప్రమాణప్రణామపరిపూర్ణుడతడు,
అఘములంతరించుపరమాత్ముడతడు!

భోగత్యాగములందుభువనైకుడతడు.
మచ్చరమదవ్యథలముప్పోకలాడతడు!
అటునిటూగానిఅసురసంధ్యలువాడు,
కలిమిలేములలోనకొఅసందితానతడు!

ఆశనిరాశలు ఆసక్తులునువాడు,
ఆశయదీక్షలుఅన్వేషణలువాడు!
ఆగ్రహానుగ్రహనిగ్రహమ్ములువాడు,
అజరుడు, అమరుడు, అతిలోకుడతడు!

జ్ఞానవిజ్ఞానములగరిమమ్మువాడు,
అజ్ఞానమందలిఅవకుంఠమతడు!
ఆశ్రయింపదగినఅవలంబమాతడు
భవములన్నిటతానుద్భవించినవాడు!

రంగుకులములులేకరాణించువాడు,
భాషకందకతానుభాసించువాడు!
కొల్లకొల్లపేర్లకొలువైనవాడు,
కీలకముతానైనక్రీడి, కరువలి, వాడు!

నిమ్నోన్నతములందు నిగుడుకొన్నవాడు;
నిమ్మకునీరెత్తినటులుండువాడు!
ఎత్తుపల్లములన్నిఎఱుగున్నవాడు,
సత్తువుతానెయైసంప్రాప్తమౌవాడు!

కుతస్సుమహస్సుతపస్సుతానతడు.
రహస్సుహవిస్సులవహావేల్పువాడు!
స్రోతస్సుతమస్సురేతస్సులతడు,
మేధస్సుచేతస్సుసుమనస్సులగువాడు!

అంటిముట్టకతానధిగమించెడివాడు,
వచ్చినాపోయినాఒంటరివాడు!
మంచిచెడులమధ్యమసలేటివాడు,
ఎంచిచూడనెదలోపొంచియున్నవాడు!

### అర్థసూచిక:

సమగ్రము:పరిపూర్ణము; స్వామ్యము:స్వత్వము.ఉన్నదున్నట్లుగాఉ
గామిడి:శ్రేష్ఠుడు:గహనుడు:ఎఱుగశక్యముకానివాడు:
గహ్వరనివాసుడు:చొరశక్యముకానిచోటదాగియుండెడివాడు:
కికురించు:వంచించు,మోసగించు; వమి:పీడన,అగ్ని:
అదాహ్యము:కాల్పబడనిది,పరమాత్మ: అతకరించు:క్రిందుపరచు,నిరాశపరచు:
అతలకుతలము:నలుగుట,శ్రమము.చెదరిపోవుట: అయాచితము:అడుగనిది;
ఆవాప్తము:ప్రాప్తి. కలుగుట: రంతుకాడు:క్రీడాపరుడు; పూజన:పూజ;
ప్రణిహితము:ఉంచబడినది.పొందబడినది.ఒప్పుకొనబడినది;
మండనము:అలంకారము.ఆభరణము; కాతాళము:కోపము:
కామ్యము:కోరదగినది,మనోహరమైనది; కాయకము:జీవనము;
కార్ముడు: కర్మశీలుడు; కర్మిష్ఠుడు: పనిలోతెలివిగలవాడు:
కర్మరత్వము:వదలకపనిసాధించుట; లగ్నము:తగులుకొన్నది.ముహూర్తము;
సాంగత్యము:చేరిక; జంగమము:తిరుగునది; అచ్యుతుడు:స్థిరమైనవాడు:
అజుడు:పరమాత్మ; అంచితుడు:పూజనీయుడు; అనంగము:ఆకాశము,హృదయము;
నిసర్గము:స్వభావము,కలిగించుట; సంభూతి:పుట్టుక,అర్హత,శక్తి:
కార్పణ్యత:దుస్థితి; కావేషము:విరోధము,అసూయ; కాతర్యము:భయము.పిఱికితనము:
కాపురించు:నివసించు; సంవేది:సర్వముతెలిసినవాడు; రుధిరము:నెత్తురు;
ఉద్గతి:పుట్టుక,ఉడ్డీనత; లెస్సవాడు:యోగ్యుడు; ఉదిలపఱచు:పరితాపంకలిగించు;
లేవడి:దారిద్ర్యము,బాధ; సారణికుడు:బాటసారి; నీటికుప్ప:సముద్రము;
నిరవధికము:మేరలేనిది; నీరంధ్రము:ఆకాశము; నిరవద్యము:ఆక్షేపణలేనిది;
ముప్పోకలాడు: త్రిగుణాత్మకుడు,భగవంతుడు; కొఅసంది:ఆయము,జీవస్థానము;
అతిలోకుడు:లోకాతీతుడు,మిగులదొడ్డవాడు; గరిమము:గొప్పతనము,శ్రేష్ఠత;
అవకుంఠము:ముసుగు; అవలంబము:శరణు,ఆశ్రయము;
నిగుడుకొను:వ్యాపించు, విజృంభించు; అవ్యక్తుడు:దేవుడు,మూర్ఖుడు;
ప్రాగల్భ్యుడు: దిట్ట; సత్తువు: శక్తి, సత్తా; కరువలి:ప్రభంజనుడు;
సంప్రాప్తము: పొందబడినది; మహస్సు: వెలుగు,జ్యోతి:
కుతస్సు:ఎక్కడ, ఎక్కడనుండి, ఏల, ఎందు, ఎందువలన, ఏమి?;
చేతస్సు:మనస్సు. రహస్సు:ఏకాంతము,సంభోగము;
హవిస్సు:యజ్ఞకుండమున వ్రేల్చునెయ్యి,అన్నములు:
వహా:వహాయించువాడు; స్రోతస్సు:ప్రవాహము; తమస్సు:చీకటి;
రేతస్సు:ఇంద్రియము,పాదరసము;

లక్ష్యలక్షణకర్తశిక్షణాపరుడు.
లాఘవుడు, లఘుడు. బహులెస్సవాడు!
రంగస్థలమువాడు, రంగమువాడు,
స్థావరజంగముడు, సకలసంగముడు!

జ్వాలయైతిరుగాడుకాలచక్రమువాడు,
ఆదిఅనాదియుతానైనవాడు!
దృష్టిసృష్టిపుష్టివృష్టిగలశిష్టుడు,
ఓంకారప్రణవుడు, శ్రీకారరమణుడు!

ఉన్ననూలేనట్లుఉదిలపరచేవాడు,
లేనపుడెలేవడిలోటులిచ్చేవాడు!
దైనందినములందుదాపురించెడివాడు,
మొట్టినాపెట్టినామాన్యతగలవాడు!

ఎచటచూచినతానెయెదురగువాడు,
స్త్రీబాలవృద్ధులసామీప్యుడతడు!
అమ్మవంటివాడు, నమ్మదగినవాడు,
సంసారమార్గాలసారణికుడువాడు!

నిండుకున్నజగములెల్లనిండినవాడు.
మట్టికుండలువాడు, మాణిక్యములువాడు!
చెట్టుచేమలువాడు, పుట్టపాములువాడు,
కట్టుబాటులువాడు, పెట్టుపోతలువాడు!

కొండబండలువాడు, కోనేళ్ళువాడు,
నగములునదులునునీటికుప్పలువాడు!
బడబానలమువాడు, చలిమలలువాడు,
నిరవద్యనీరంధ్రనిరవధికుడౌవాడు!

# షోడశగుణసంపన్నుడు శ్రీరామచంద్రుడు

—జ్ఞానవిజ్ఞానవికాసకవి ఆచార్య టి.వి.ఎస్.క్షీరసాగర్, Visakhapatnam, AP

శ్రీ మద్రామాయణ మహా కావ్య ప్రారంభంలో వాల్మీకి మహర్షి నారదుణ్ణి ప్రశ్నిస్తాడు -- ఏమని? "కోన్వస్మిన్ సాంప్రతంలోకే గుణవాన్ కశ్చ వీర్యవాన్

ధర్మజ్ఞశ్చ కృతజ్ఞశ్చ సత్య వాక్యో ధృఢ వ్రతః"
"చారిత్రేణ చకోయుక్తః సర్వ భూతేషు కోహితః
విద్యాన్ కః కస్సమర్థశ్చ కశ్చైక ప్రియదర్శనః"
"ఆత్మవాన్ కోజిత క్రోధా ద్యుతిమాన్ కోన సూయకః
కస్య బిభ్యతి దేవాశ్చ జాత రోగస్య సంయుగే"

అంటే ఈ కాలంలో ఈ దేశంలో గుణవంతుడు, వీర్యవంతుడు, ధర్మజ్ఞుడు, కృతజ్ఞుడు, సత్యవాక్కుడు, దృఢవ్రతుడు. చారిత్రవంతుడు, సర్వ భూతహితుడు, విద్వాంసుడు, సమర్థుడు, ఏక ప్రియ దర్శనుడు, ఆత్మవంతుడు, జితక్రోధుడు, ద్యుతిమంతుడు, అనసూయుడు, దేవతలకు కూడ భయం కలిగే కోపం కలవాడు (ఇవి 16 లక్షణాలు) అయిన మానవుడు ఎవరని ప్రశ్నిస్తాడు. ఈ 16 గుణాలు కలవాడు రాముడేనని, ఈ షోడశ కళల మూలంగానే రాముడు రామచంద్రుడుగా కీర్తింప బడుతున్నాడని నారదుని సమాధానం. కృష్ణ పరమాత్మ గీతలో దైవాసుర సంపద్విభాగ యోగంలో దైవీ గుణాలను వర్ణిస్తాడు. అందులోనూ మనకు రామచంద్రుడే దర్శనం ఇస్తాడు. ఈ షోడశ గుణాలను సంగ్రహంగా పరిశీలిద్దాం.

1. రాముడు గుణవంతుడు. మానవత్వానికి ప్రధానంగా ఉండవలసిన గుణం సౌశీల్యం. 'మహతః మందైః స్సహనీరంధ్రేణ సంశ్లేషః సౌశీల్యం.' జాతి చేత , ఐశ్వర్యం చేత, విద్య చేత గొప్పవాడు వాటిలో తక్కువవాడితో అరమరిక లేక కలిసి ఉండటం సౌశీల్యం. ఇది రాముడిలో పుష్కలంగా కనిపిస్తుంది. రాముడు జాతిచే సూర్యవంశ క్షత్రియుడు, ఐశ్వర్యం చేత చక్రవర్తి కుమారుడు, వీద్యచే వశిష్ఠ, విశ్వామిత్రుల శిష్యుడు. ఇటువంటి రాముడికి ఆంతరంగిక మిత్రులు ఎవరో ఒకసారి చూడండి. ఒకరు పల్లెవాడు (గుహుడు), ఇంకోకరు వానరుడు ( సుగ్రీవుడు), మరోకరు రాక్షసుడు (విభీషణుడు). వీళ్ళు ముగ్గురు కూడా తనకి సమానులు కారు, అయినా రాముడు వాళ్ళను సమానంగా భావించి ప్రేమించాడు.

(అ) గుహుణ్ణి 'ఆత్మ సమః సఖా' అంటాడు. తనకు దీటైన స్నేహితుడు గుహుడట. అయోధ్యా కాండలో అతడు ఎదురుగా వచ్చినప్పుడు 'పత్భ్యామభిగమాచ్చైవ స్నేహ సందర్శనైసచ' అంటాడు. నడచి వచ్చి ఇంత ప్రేమ చూపించావు. ఆతిధ్య మిచ్చినట్లే! ఇంకేం చెయ్యాలి అని ఎంతో సంతోషిస్తాడు. ఈ మైత్రికి గుహుడి యోగ్యత కన్న శ్రీరాముడు సౌశీల్యమే కారణం.

(ఆ) సుగ్రీవుడి విషయం చూద్దాం. అగ్ని సాక్షిగా మైత్రి చేసుకున్నాడు. అన్న ప్రకారం వాలిని చంపాడు. ఆ సమయంలో సుగ్రీవుడు ఏడుస్తూ రాజ్యం వద్దని అన్నప్పుడు 'సంజాత భాష్పః పర వీర హంతా' సుగ్రీవుణ్ణి చూసి రాముడికి కన్నుల నీరు నిండి పోతుంది. సుగ్రీవుడితో అట్టి తాదాత్మ్యం చెందుతాడు. మరో సన్నివేశం చూద్దాం. యుద్ధకాండలో లంకలో వానర సైన్యం ప్రవేశించాక మొదట రావణున్ని చూసి సుగ్రీవుడు ఆవేశం ఆపుకోలేక కొట్టి, గిరి తాను దెబ్బలు తిని మళ్ళీ రాముడు దగ్గరికు వస్తాడు. అప్పుడు రాముడన్న మాటలు చూడండి. 'త్వయి కించిత్ సమాపన్నే కిల కార్యం సీతయా మమ', సుగ్రీవా నీవేమైనా అయి ఉంటే నాకీ సీతతో ఏం ప్రయోజనం? అంటాడు. ఇల్లాలైన సీత కంటె కూడా సుగ్రీవుడు ఎక్కువని భావిస్తాడు. చనిపోతే అన్న కటువైన మాట కూడా పలకక, ఏమంఐనా అయితే అంటాడు. ఇది శ్రీరాముని సౌశీల్యానికి పరాకాష్ట.

(ఇ) విభీషణుడి సంగతి చూద్దాం. శత్రు పక్షంనుంచి వచ్చాడు, రాక్షసుడు. వీడికి శరణేమిటి అని ఎంతమంది వద్దని నారించినా 'మిత్ర భావనే సంప్రాప్తం నత్యజేయం కథంచనఊ అంటాడు యుద్ధకాండలో. మిత్ర భావంతో వచ్చిన వాణ్ణి వదల లేను అని విభీషణుడికి ఆశ్రయం ఇచ్చిన పరమోదారుడు శ్రీరాముడు. దీనికి అతని సౌశాల్యమే కారణం. ఇల్లాగే శబరిని, జటాయువును మరెందరో ప్రేమించిన సౌశాల్య మూర్తి, సుగుణాభిరాముడు శ్రీరాముడు.

2. రాముడు వీర్యవంతుడు. చిన్నారి చిరుత ప్రాయంలో తాటకి, మారీచ సుబాహుల నుండి విశ్వామిత్రుని యజ్ఞాన్ని పరి రక్షించిన ధీరుడు రాముడు. ఒక్క చేతితో ఖర దూషణాది రాక్షసులను అవలీలగా వధించిన మహా వీర్యవంతుడు రాముడు. 'నాదధానం శరాన్ ఘోరాన్ న ముంచంతం శిలీముఖాన్' రాముడొక్కడూ ఒక వైపు, 14000 రాక్షసులొకవైపు ఉంటే బాణాలు సంధించటం కాని, విడుచుట కాని గుర్తించటానికి వీలు కాకుండా అందరకూ అన్ని రూపాలుగా యుద్ధంచేసిన అద్వితీయ పరాక్రమం రామునిది.

3. ధర్మము నెరిగిన వాడు రాముడు. ధరింప బడునది లేదా ధరించునది ధర్మము. 'ధర్మో రక్షతి రక్షితః' మనము ధరింప బడినచో మనను ధరించునది ధర్మము. 'రామో విగ్రహాన్ ధర్మః' రాముడు ధర్మ స్వరూపుడు. ధర్మ బద్ధం కాని అర్థ కామాలు అనర్థమని, విసర్జించిన ధర్మజ్ఞుడు శ్రీ రాముడు. శిష్యుడుగా, పుత్రుడిగా, భర్తగా, ఆశ్రిత రక్షకుడుగా, మిత్రుడిగా, శత్రువుగా అన్ని విధాముల ధర్మములు తెలిసి ఆచరించిన మహా మనీషి శ్రీరాముడు.

'రక్షితా జీవలోకస్య ధర్మస్య పరి రక్షితో
రక్షితాస్వ స్యధర్మస్య స్వజనస్యచ రక్షితా'

తన ధర్మమును కాపాడినవాడు శ్రీరాముడు. మానవుడు తన ధర్మాన్ని ఎల్లా నిర్వర్తించాలో మనందరకూ చూపుటమే ధ్యేయంగా అవతరించిన ధర్మ సంస్థాపన చేసిన ధర్మస్వరూపుడు శ్రీరాముడు.

4. చేసిన మేలు మరువని కృతజ్ఞుడు రాముడు.

'కథంచి దుపకారేణ కృతినైకేన తుష్యతి
నస్మరత్యపకారాణా శత మప్యాత్మవత్తయా'

రాముని గుణ గణాలు వర్ణిస్తూ దశరథుడితో ప్రజలు చెప్పిన మాటలివి. రాముడు ఎవరికైనా ఎల్లాగో కష్టపడి ఒక్క ఉపకారం చేసినా సరే, దానితో సంతోషించి, ఆ ఉపకారాన్ని ఎల్లప్పుడూ గుర్తుంచుకుని ఆనందిస్తాడు. ఉపకారాన్ని తలుచుకోవడమే కాదు, వంద అపకారాలు ఎవరైనా చేసినా వాటిని తలంపని—అంతే కాదు మరచిపోయే వ్యక్తి.

5. శ్రీరాముని సత్య వాక్య పరిపాలన జగద్విదితం.

'రామోద్విర్నాభి భాషతే' రాముడు రెండు మాటలు మాటాడడు.

'విద్ధిమాం ఋషభిః తుల్యం కేవలం ధర్మ మాస్థితం' కేవల ధర్మాలే అనుసరించెడి ఋషులతో సమానునిగా తనను తెలుసికొనుమని ఆడిన మాటకు కట్టు బడ్డవాడు రాముడు. కైకకు తన తండ్రి ఇచ్చిన మాటకు కట్టు బడి, తల్లి కౌసల్య వారించినా, లక్ష్మణుడు ప్రార్థించినా, అడివికి వెళ్ళటం మాన లేదు. భరతుడు రమ్మని ప్రార్థించాడు. ప్రజలు, తల్లులు, మంత్రులు ఎంత కోరినా తిరిగి రాలేదు. గురువైన వశిష్ఠుడు ఆదేశింప చూశాడు. ఏమైనా ఆడిన మాటకు కట్టు బడ్డ శ్రీరాముని వనవాస నిశ్చయం ఆతని సత్య వాక్య పరిపాలనకు పరమోదాహరణమే.

6. రాముడు దృఢవ్రతుడు. తాను పట్టిన వ్రతమును దృఢంగా పాలించేవాడు. 'నీ వాడనని అనిన వానికి అభయమివ్వటం నా వ్రతం' అంటాడు. శరణాగతుడికిఅభయం ఇవ్వక పోతే పాపం అని రాముడి ఉద్దేశ్యం. అందుచేత తనవాళ్ళు తనను విడచి పోయినా, తన వాళ్ళంతా నశించినా, తనకనేక అనర్థాలు వచ్చినా, చివరకు ప్రాణాలు పోయినా శరణాగతులను వదల'ని దారుఢ్యం కలవాడు రాముడు. అందుకే సుగ్రీవ జాంబవదాదులు ఎంతమంది వద్దన్నా విభీషణుణ్ణే తన వాడిగా చేసికొన్నాడు. అల్లాగే దండకారుణ్యంలో ఋషులంతా యజ్ఞం పాడు చేస్తున్న రాక్షసులను

చంపి తమను కాపాడమని వేడితే వాళ్ళకు అభయం ఇస్తాడు. సీతమ్మ రాక్షసులతో మనకేమి విరోధం? విరోధం లేనిదే పగ బట్టి హింసించటం తగదని నివారింపబోతే ఆయన అంటాడు.

'అప్యహం జీవితం జహ్యాల త్వాం వాసితే! సలక్ష్మణాం
నతు ప్రతిజ్ఞాం సంశ్రుత్య బ్రాహ్మణేభ్యో విశేషతః'

అంటే ప్రాణమైనా వదులుతాను, లేదా అవసరమయితే లక్ష్మణునితో కూడా నిన్నైనా వదులుతాను. కాని మాట ఇచ్చి అందులో ముఖ్యంగా ఋషులకు, బ్రహ్మజ్ఞులకు చేస్తానని చెప్పి తిరుగలేను. 'అంటాడు. రాముని దృఢవర్త నిరూపణకు అరణ్య కాండంలో ఈ సన్నివేశం పరాకాష్ఠ.

7. చారిత్రవంతుడు శ్రీరాముడు. మంచి నడవడి స్వభావానికి చిహ్నం. మనిషి ఏవిధంగా జీవించాలో—ఎటువంటి నడువడి కలిగి ఉండాలో చూపటమే రామావతారం లోని అవతార సందేశం.

'కులీన మకులీనం నా శుచిం నాయది నాశుచిం
చారిత్రమేవ వ్యాఖ్యాతి వీరణ పరుషమానినం'

రాముణ్ణి వనవాసం చాలించి రాజ్యాన్ని స్వీకరించమని జాబాలి నాస్తిక వాదం ఉద్బోధించినప్పుడు మనిషికి నడవడి ఎంత ముఖ్యమో చాటిన శ్లోకం ఇది. ఉత్తమ లేదా హీనకులంలో జన్మించటం, పవిత్రుడు లేదా అపవిత్రుడు అవటం, వీరుడవటం లేదా డాంబికంగా వీరుడని పలకటం, వీటిలో ఎవరు ఏది అని నిర్దుష్టంగా తెలిసికోవటానికి ఆధారం ఒక్క చారిత్రమే అంటే కాని నడువడు మాత్రమే. తనకు తాను చాటుకోవటం వల్ల లేదా ఇతరుల యోగ్యతా పత్రాలవల్ల నడువడి తెలియదు.

8. సర్వ భూతముల మేలు కోరు వాడు, ఆచరించువాడు శ్రీరాముడు. అయోధ్య ప్రజలు రాముణ్ణి గూర్చి అన్న మాటలు చూడండి.

'వ్యసనేషు మనుష్యాణాం భృశం భవతి దుఃఖితః
ఉత్సవేషుచ సర్వేషు పితేవ పరితుష్యతి

పట్టణంలో ఎవరికైనా ఆపదలు కలిగితే, కలిగిన వారికంటే ఎక్కువగా రాముడు దుఃఖిస్తాడు. వారికి ఏవైనా సంతోషకరమైన సంపద లభిస్తే తండ్రి వలె సంతోషించేవాడు. వీరు వారు, చిన్న పెద్ద తారతమ్యం లేక అందరి మేలు కోరటం, దానికి తానాచరించటం సర్వ భూతహితత్వానికి ప్రతీక. అందుకే రావణునిచే దెబ్బ తిని, రెక్కలు విరిగి నేలపై కూలి ప్రాణం పోవటానికి సిద్ధంగా ఉన్న జటాయువును చూసి ఆయన అంటాడు.

'రాజ్యాద్భ్రంశః వనేవాసః సీతానష్టా హతో ద్విజః
ఈ దృశీయఒ మమ లక్ష్మీః నిర్దహేదపి పావకమ్.

రాజ్యం పోయింది, వనవాసం కలిగింది, సీత కనపడకుండా పోయింది, ఈ పక్షి చనిపోయింది. ఇదంతా నా దురదృష్టం. ఇది అగ్నిహోత్రాన్ని కూడా కాల్చి వేయగలదు అంటాడు. పక్షి చనిపోవటం కూడా తన దురదృష్టమని శోకిస్తాడు. ఆ పక్షికి స్వయంగా తనే దహన సంస్కారం చేస్తాడు. సర్వ భూతహితత్వానికి ఇంత కన్న దృష్టాంతం ఏముంటుంది?

9. శ్రీరాముడు విద్వాంసుడు. వేద వేదాంగములందు పరినిష్ఠితుడు. ధనుర్వేద పారంగతుడు. సర్వ శాస్త్ర ప్రవీణుడేకాక గజస్కంధమునందు, అశ్వపృష్ఠమునందు కూడ ఆరితేరినవాడు.

10. సర్వ సమర్థుడు శ్రీరాముడు. శాస్త్ర జ్ఞానమున పాండిత్యమే కాక, దానిని కార్యరూపమున ఆచరించుటలో ప్రజ్ఞ, సామర్థ్యం కలవాడు శ్రీరాముడు.

11. ఎల్లప్పుడు ప్రియమైన దర్శనము కలవాడు రాముడు ఒక్కడే! ఇతరులను చూచి నప్పుడు చూచినవారికి ఒకప్పుడు ప్రీతి కలుగుతుంది. కాని రాముడు అల్లాగాడు. చూచినవారికి సదా ప్రీతియే కలుగుతుంది. శత్రువులకైనా, మిత్రువులకైనా, స్త్రీలకైనా, పురుషులకైనా, జ్ఞానులకైనా, అజ్ఞానులకైనా రాముని దర్శనం ఎప్పుడూ ప్రీతినే కలిగిస్తుంది. క్రూర మృగాలుకూడా రాముణ్ణి చూసి ప్రీతి పొంది, దుష్టతను వీడి ఉన్నాయి. అంతే కాదు వృక్షాలు, నదులు సైతం రామ దర్శనం లేక అప్రీతి చెందినట్లు కనిపిస్తుంది. శూర్పణఖ రామునిచే తిరస్కరింపబడి, లక్షణునిచే ముక్కు, చెవులు కోయబడి ఖరుడి దగ్గరకు వెళ్ళి నిందించటానికి బదులు

'తరుణీ రూపసంపన్నే, సుకుమారౌ మహాబలే
పుండరీక విశాలాక్షీ చీర కృష్ణాజినంబరే'

అని వారు రూపాన్ని ప్రశంసిస్తుంది. అల్లాగే వాలిని చంపిన రాముని నిందించాలని వచ్చిన తార 'సాంతం సమాసాద్య విశుద్ధ సత్వా' రాముణ్ణి చూడగానే సత్వగుణం ఆవిర్భవించినదై రాముని దర్శనం చేత ప్రీతి పొంది

'త్వమ ప్రమేయశ్చ దురాసదశ్చ జితేంద్రియశ్చోత్తమ ధార్మికశ్చ
అక్షయ్య కీర్తిశ్చ విచక్షణశ్చ క్షితి క్షమావాన్ క్షతజోపమాక్షః

అని స్తోత్రం చేస్తుంది కాని దూషించ లేక పోయింది. రావణాసురుడు కూడ తన పరాక్రమం చేత శ్రీరాముణ్ణే రంజింప చెయ్యటమే గొప్ప అనుకుంటాను అన్యధా భావించ లేదు. అటువంటప్పుడు దశరాధులు రాముణ్ణే చూసి ప్రీతి పొందటంలో ఆశ్చర్యమేముంది? 'పుంసా మోహన రూపాయ' పురుషులకు కూడా మోహం కలిగించే వాడు రాముడు. మన్మధ మన్మధుడు. చంద్రునివలె ప్రియ దర్శనుడు. ఎల్లప్పుడు ఎల్లరకు ప్రియమైన దర్శనం కలవాడు.

12. శ్రీరాముడు ఆత్మవంతుడు. ప్రశస్తమైన మనస్సు కలవాడు. ఎంత అపకారం చేసినా క్షమింపగలిగినవాడు. అటు పట్టాభిషేకమన్నా అతని ముఖ వర్చస్సులో మార్పు లేదు. ద్వేషించి దూషించ వలసిన కైకను తాను దూషించ లేదు సరికదా లక్ష్మణుడు, భరతుడు మొదలైనవారు దూషించటాన్ని వారించిన పరమక్షమాశీలి శ్రీరాముడు.

13. శ్రీరాముడు జితక్రోధుడు. అంటే కోపాన్ని జయించినవాడు. అంతేకాని కోపం లేని వాడని అర్థం కాదు. అందుకే రామాయణంలో 'క్రోధమా హరయత్ ఆ క్రోధము తెచ్చుకొనెను అంటాడు వాల్మీకి, అంతేకాని క్రోధము వచ్చెను అనడు. క్రోధము తన వశమందుండ వలెను కాని తను క్రోధమునకు వశము కాకూడదు. సుగ్రీవుడు సీతాన్వేషణం విషయం మరచి భార్యలతో విహరిస్తున్నప్పుడు శ్రీరామునికి కోపం వస్తుంది. అయినా ఎంతో ఔచిత్యంతో కబురు చేస్తాడు. 'న చ సంకుచితః పంథా యేన వాలీ హతో గతః' వాలి వెళ్ళిన దారి ఇంకా మూత పడలేదని చెప్పమంటాడు. పట్టరాని కోపం తన వంశంలో ఉండటం వల్ల పలుకుల్లో మార్దవం తగ్గదు.

14. శ్రీరాముడు ద్యుతిమంతుడు. అంటే కాంతి కలవాడు. రామ చంద్రుని కాంతి చంద్రుని వెన్నెల వంటిదే.

'రూప సంహననం లక్ష్మీం సౌకుమార్యం సువేషతాం
దదృశుర్విస్మితకారాః రామస్య వనవాసినః'

ఋషులు దండకారణ్యంలో రామచంద్రుని దివ్య మంగళ విగ్రహాన్ని, కాంతిని, సౌకుమార్యాన్ని చూసి ఆశ్చర్యంతో నిలిచి పోయి దృష్టిదోషం తగులుతుందేమోనని మంగళం పాడారుట. రామచంద్రుని లావణ్యానికి ముగ్ధులై విశ్వామిత్ర, జనకాదులు మంగళం పలికారుట. తొడమీద పడుకుని నిద్రిస్తున్న రామచంద్రుని శోభ చూసి సీతమ్మతల్లి 'శ్రీమాన్ సుఖ సుప్తః' అని లేపటానికి ఎంతో బాధ పడిందిట. అటువంటి దేదీప్యమాన కాంతి విరాజితుడు శ్రీరాముడు.

15. అసూయ లేనివాడు శ్రీరాముడు. గుణములను దోషములుగా ఎత్తిచూపుట అసూయ. గుణములను దోషములుగా చూపుటయే కాదు. దోషములను కూడ గుణములుగ భావించు వాడు శ్రీరాముడు. అరణ్యానికి వెళ్ళమన్న తండ్రిని గాని, ప్రేరేపించిన కైక యందు కాని ఏవిధమైన దోషము తలపని వాడు శ్రీరాముడు.

16. యుద్ధంలో కోపం వస్తే దేవతలు కూడా భయపడే వాడు శ్రీరాముడు. ఇంతకు ముందు కోపాన్ని జయించిన వాడు శ్రీరాముడని తెలుసుకున్నాం. మానవుడు కోపం లేనివాడు కాకూడదు. తగని చోట కోపం రాకూడదు. వచ్చినపుడు కోపం వశంలో ఉండాలి. యుద్ధ భూమిలో శత్రువులు భయపడి పారిపోవటానికి కోపం తెచ్చుకోవటం అవసరం. పరమాత్మమ స్వరూపుడైన రాముడికి కోపానికి దేవతలు భయపడటంలో ఆశ్చర్యం లేదు.

ఈ విధంగా వాల్మీకి అడిగిన 16 గుణాలు కలిగిన మానవుడు కేవలం శ్రీరామచంద్రుడేనని, ఈ పదహారు గుణాలు షోడశ కళలుగా భాసిల్లటం చేతనే రాముడు రామచంద్రుడయ్యాడని నారద మహర్షి వివరించాడు.

**LAKSHMI VADAPALLI, M.D.**

Board Certified in Internal Medicine

*** SPECIALIZING IN DIABETES ***

New Patients Welcomed

Accept Co-Med, Medicare, Pru-Care, Aetna Metlife

**(908) 821-0873**

**3084 Highway 27**
**Kendall Park, NJ 08824**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available

**BHAVATH SAI ENTERPRISES**

**30 Marigold Lane • Marlboro • NJ 07746**
**Phone/Fax (908) 308-1709**

**For All Your Saree Needs**

Marriages/Occasions/Latest Designs
Kanjeevaram, Mysore, Kosa Silks,
Kalakshetra, Venkatagiri, Faturu, Etc.

**For Sumeet Asia Kitchen Machine**

110V, 3 Year Warranty
Grinder, Blender, Food Processor
A Must For Every Indian Kitchen
Idly, Dosa, Vada, Chutney & More

**For Tortilla Chef** 110V Chapathi Machine

Quick, Clean & Perfect Chapathis
Roti, Puri, Batura, Alu Paratha, Etc.
**Wholesale/Retail/Mail Orders Welcome**

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)

తెలుగు కళా సమితి

Telugu Fine Arts Society

## MEMBERSHIP APPLICATION FORM

19___(New/Renewal)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) ____________________
Last First

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) ____________________
Last First

____________________
Maiden Name

CHILDREN/: DATE OF BIRTH ____________________

____________________

ADDRESS: ____________________
No. Street

____________________
City State/Zip Code

PHONE: ____________________
Home Office

OCCUPATION: ____________________
Member's Spouse's

I do not have any objection to publish my name/spouse's name/children's names/chilrdren's ages/dates of birth/address/phone number/my occupation/spouse's occupation/ in TFAS annual directory. (PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE:____________________ DATE:__________

MEMBERSHIP: ( ) LIFE $150 ( ) FAMILY $25/YR
US RATES ONLY ( ) SINGLE $20/YR ( ) STUDENT $15/YR
CANADA: ADDITIONAL $50 FOR LIFE AND $10 FOR OTHER MEMBERSHIPS

**Please make checks to TELUGU FINE ARTS SOCIETY and mail along with duly completed application form to:**
**Dr. Murty P. Bhavaraju, 1061 Vail Road, Parsippany, NJ 07054**

Children of the members automatically becomes members of the TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by THIRD CLASS BULK MAIL. The US Postal Authorities told us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs $0.98 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to TFAS, it is charged $0.30 - $0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

********************************************

Change in Address:
Name:____________________
Address:____________________

City/State/Zip Code____________________

____________________

Youth Forum ANSWERS TO THIS MONTH'S TWENTY QUESTIONS K.V.Rao.

1. Butterflies are more colorful, have slim bodies, have long antennae and active by day, as compared to moths. Moths have feathery antennae.
2. They can come in all colors; violet is rarest.
3. Yes. a butterfly can survive a torn wing and can still fly, lobsided.
4. Both moths and butterflies have 'ugly duckling' stage before becoming colorful beauty queens. The butterfly pupa is called a chrysalis.
5. They are not as defenceless as they seem; some species like monarch butterflies are unpalatable; wings have false headmarkings in some; folded wings give a picture of dead leaves, etc. There are many more ways, by which they camouflage themselves. Similar techniques are seen in thier caterpillar stage also.
6. Queen Alexandria's birdwing, a butterfly from New Guinea is the biggest butterfly with a one foot wing span. Hercules moth of Australia and of New Guinea and Atlas moth of S.E.Asia as well as Brazilian owlet moths are the biggest - even bigger than butterflies. Some 20,000 moths have wingspan of less half an inch, while the smallest butterflies are the blues of temporate lands. (e.g : Afghanistan)
7. Most of them do not survive more than a season or at the most a year. Monarchs survive for several months. But in Greenland, some moth species' larvae survive minus 90 F for years, before completing the cycle.
8. You guessed it right- Man! Man cuts the trees, plants and deprives the caterpillars of their food, catches butterflies for fancy, kills the silkworm pupae to get the silk etc. Birds, lizards, rodents all can kill and eat butterflies and moths, while ants kill/eat caterpillars.
9. Butterflies and moths occur in every continent except in Antarctica. Some live north of Arctic Circle, even as high as 20,000 ft in the Himalayas, but in general they are more in warmer climates.
10. For both number of species and individuals, moths and butterflies are by far most abundant in tropics and where food is available in plenty. South America has some 6000 sp of butterflies, while N.America has 700
11. Butterflies taste with their feet, smell with their antennae and see through the eyes so sensitive to u.v.light that the flowers they feed on stand out like lighted targets. Both butterflies and moths sip fluids. mainly flower nectar but also tree sap, juices from overripe fruits, while caterpillars, as we know, eat only leaves of differnt kinds
12. For most moths and butterflies, 'life' is over by the time the winter comes and a new generation of eggs and pupae are on the way. Some like red admiral, hibernate in tree hallows, rocky crevices, as adults.
13. No, not all butterflies migrate. Most remarkable are the monarch butterflies of N.America which fly as much as 2000 miles down south in late summar to their hibernating grounds of hillsides of Michoacan of Central Mexico. It is estimated as many as 200 millions fly at an altitude of 1500 to 7000 ft at about 12 mph, practically gliding all the way with favourable winds. They wait for spring and then make a return journey all the way back toEastern USA and Canada. In Europe, 'painted ladies' cross the Mediterranean Sea and even Alps on their spring flights to Europe from Africa. Similar things happen in some moth species
14. They glide with the wind, like a glider, using minimal energy.
15. Moths rely mainly on odors and sounds, rather than eyesight, because they are mostly nocturnal. The sense of smell is located in antennae; their 'ears' located on its body membranes can detect high pitched sounds even from a long distance. They escape bats by dropping down !
16. Ordinarily, both moths and butterflies are not good speed fliers. They rarely go beyond a mile a day, flying less than ¼ mile an hour. However see Answer no 13 above.
17. Before man; about 120 million years ago along with flowering plants.
18. About 20,000 butterfly species and another 20,000 species of moths !
19. Scientists think butterflies have 'brains' 'memory' and 'learning'!
20. Ross's metalmark butterfly caterpillars lead "mutualism" with ants !!!

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07507

**Phone: (201) 423-4444**
**Fax: (201) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY & COURTEOUS SERVICE

FULLY COMPUTERIZED

WE SPEAK TELUGU, HINDI, KANNADA & URDU

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

Hours
Mon, Thurs, Fridays: 10 am - 7 pm
Tue, Wednesdays: 10 am - 6 pm
Saturday: 10 am - 2 pm

PLEASE CALL (201) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS **Travel Agency** Representative

Member
ASTA
American Society of Travel Agents